


## రావమ్మా.. మహాలక్ష్మి

- అష్ట ఐశ్వర్యాలు.. ఆయురారోగ్యాలు.. కుటుంబ వృద్ధి కలుగజేయాలని కాంక్షిస్తూ.. మహిళలు భక్తి శ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. పూజలు అనంతరం ముత్తయిదువులకు వాయినాలు సమర్పించారు. పలుచోట్ల సామూహిక వ్రతాలు జరిపారు. భీమవరం మావుళ్లమ్మ, నిడదవోలు కోట సత్తెమ్మ, ద్వారకా తిరుమల కుంకుళ్లమ్మ తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఏలూరులోని సౌభాగ్య లక్ష్మీ అమ్మ వారిని(చిత్రంలో) గజలక్ష్మీగా అలంకరించారు.

మరిన్ని దృశ్యాలు 16లో


# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


పశ్చిమగోదావరి

16

శనివారం 5 ఆగస్టు 2017


పాలకుల పాపం వల్లే

## సంక్షోభంలో వ్యవసాయం

లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ

■6లో..

## ఐదు రోజులే గడువు

- ఈలోగా గరగపర్రు దళితులకు ఇచ్చిన హామీలు నెరవర్చకుంటే మళ్లీ ఉద్యమిస్తాం
- ప్రభుత్వానికి సీపీఎం, సీపీఐ నేతలు మధు, రామకృష్ణ అల్టిమేటం ■16లో..




గరగపర్రు దళితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తా : సీఎం చంద్రబాబు హామీ

దళితులతో మాట్లాడిన సీఎం



### పరగడ చెరువు

## పరులపరం

- తొమ్మిదెకరాల నుంచి నాలుగెకరాలకే చిక్కిపోయింది
- శాఖల మధ్య సమన్వయలోపం

(పాలకొల్లు):

పాలకొల్లు పట్టణంలోని పరగడ చెరువుకు దశాబ్దాల చరిత్ర ఉంది. వేలాది మంది ప్రజలకు తాగునీటిని అందించిన ఘనత దీని సొంతం. ఇప్పుడు ఈ చెరువుకు కష్టకాలం దాపురించింది. ఇప్పటికే ఆక్రమణలతో కుంచించుకుపోయిన చెరువు సమీప గృహాలలోని మురుగునీరు, కొన్ని మురుగు డ్రెయిన్ల నుంచి వచ్చే నీరు చెరువులోకి రావడంతో దుర్గంధంగా మారింది. గతంలో చెరువుకు రెండు వైపులా ■మిగతా 15వ పేజీలో..



# ఈ భూముల్లో సాగు లేదు

కుక్కునూరులోని నల్లరేగడి భూముల్లో సాగు జరగని దృశ్యం

- బీడుగా మారిన పోలవరం ముంపు భూములు
- పరిహారం రాకతో ప్రభుత్వ పరమయ్యాయి
- నాడు పచ్చని పంటలు.. నేడు బీడు వారాయి
- 25 వేల ఎకరాల్లో పత్తి, మిర్చి, పొగాకు సాగు లేదు
- మొక్కజొన్న పండించేందుకు కొందరు రైతుల యత్నం

అప్పటి వరకూ పచ్చని పంటలతో కళకళలాడిన ఆ భూములు నేడు కళావిహీనంగా మారాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముంపునకు గురవుతున్న సుమారు 25 వేల ఎకరాల్లో ఎక్కువ శాతం బీడు వారాయి. ఒకప్పుడు పొగాకు, మిర్చి, పత్తి పంటలతో కళకళలాడగా.. ఇప్పుడు ఇక్కడ ఎటువంటి పంటలు పండటం లేదు. ఈ భూముల నిమిత్తం రైతులకు రూ.1400 కోట్లు జమ చేయడంతో ఇవన్నీ ప్రభుత్వ పరమయ్యాయి. దీనిపై ఆంధ్రజ్యోతి కథనం... మధ్యపేజీల్లో



## కొత్త రైతుకు రుణం

- సహకార సంఘాలు నిర్ణయం
- రూ.100 కోట్లకుపైగా రుణాలు పొందే అవకాశం
- పంటల బీమా ప్రీమియం గడువు 31 వరకు పొడిగింపు

(భీమవరం):

కొత్తగా వ్యవసాయం ప్రారంభించిన రైతులకు ఈసారి రుణాలు ఇచ్చేందుకు సహకార సంఘాలు ముందుకు వచ్చాయి. రెండేళ్లుగా వ్యవసాయ రుణాల విషయంలో పాత రైతులకే అప్పులు.. తిరిగి వసూళ్లకే పరిమితమైంది. ఈసారి కొత్తగా వ్యవసాయం ప్రారంభించి దరఖాస్తు చేసిన వారికీ రుణాలు ఇస్తున్నారు. ఈ ఏడాది కనీసం రూ.100 కోట్లకుపైగా అదనపు రుణాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. రుణమాఫీ నేపథ్యంలో నెలకొన్న అంశాలు ఈసారి తగ్గడంతో రైతులు సహకార సంఘాలను ■మిగతా 15వ పేజీలో..

## జగన్‌పై టీడీపీ ఫైర్

- సీఎంపై జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు
- టీడీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం
- పలుచోట్ల దిష్టి బొమ్మలు దహనం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధ్యక్షుడు జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని సృష్టించాయి. తెలుగుదేశం శ్రేణులకు ఆగ్రహం కలిగించాయి. రాజకీయాల్లో ఉన్నతంగా, సుదీర్ఘ అనుభవం కలిగిన నేతగా చంద్రబాబును గౌరవించాల్సింది పోయి నోటికొచ్చినట్టు మాట్లాడతారా అంటూ జగన్‌పై పలువురు నేతలు విరుచుకుపడ్డారు. తెలుగుదేశం ■మిగతా 15వ పేజీలో..



ఏలూరులో జగన్ దిష్టిబొమ్మ దహనం

ఆన్‌లైన్ సేవలకు

## సొసైటీలు దూరం

■9లో

# చదరంగంపై ఆసక్తిని పెంపొందించేందుకు కృషి

**తోట భోగయ్య, చదరంగం సంఘ జిల్లా అధ్యక్షుడు**



చదరంగమంటే ఒకప్పుడు మహానగరాలు, నగరాలకు మాత్రమే పరిమితమయ్యేది. తరువాత ఇది పట్టణాలలో కూడా కొంత ప్రచారం పొంది విద్యార్థుల్లో ఆ క్రీడ పట్ల ఆసక్తి పెంచింది.. ఇది గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించినప్పుడే నైపుణ్యం కలిగిన క్రీడాకారులు తమ ప్రతిభను చూపించుకోగలరని అంటున్నారు జిల్లా చదరంగం సంఘ అధ్యక్షుడు తోట భోగయ్య... జిల్లాలో ఈ ఏడాది సంఘం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని పెంచామని చెబుతున్న ఆయనతో ముఖాముఖి..

**ఇటీవల చదరంగం క్రీడపట్ల తీసుకొచ్చిన మార్పులేమిటి?**

చదరంగమంటే బాగా ఖరీదైన ఆటగా చెబుతారు. అందుకే ఇది కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. రెండేళ్ల క్రితం వరకు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లోనే ఈ చదరంగం ప్రోత్సాహం ఉండేది.. చెస్ సంఘం వారి లోపమని నేను చెప్పడం లేదు గాని.. ప్రోత్సాహం తక్కువగానే ఉందనేది నా అభిప్రాయం. కాని ఇప్పుడు మార్పు తీసుకువచ్చాం.

**ఏఏ ప్రాంతాల్లో చదరంగానికి ప్రోత్సాహం కల్పిస్తున్నారు?**

జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. నేను అధ్యక్షుడు అయిన తరువాత ముఖ్యంగా అన్ని మునిసిపాల్టీల్లో ఉన్న విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంగా ఆయా సంస్థల యజమానులు గాని, స్వచ్ఛంద సంస్థలను గాని ప్రోత్సహిస్తూ క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు పోటీలు నిర్వహిస్తూ వచ్చాం. ఇది రానురాను పెరుగుతోంది.

**క్రీడాకారుల గుర్తింపునకు కొత్తగా తీసుకున్న చర్యలేమిటి?**

జిల్లాలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఎంతమంది అనేది గుర్తించే ఉద్దేశంతో ఒక సైట్‌ను ప్రారంభించాం. ఇది ఎంతో ప్రయోజనం కలిగించింది. ఈ ఏడాదిలో సుమారు 500మంది క్రీడాకారులు ఈ సైట్‌లో తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. దీని వల్ల సంఘానికి ఒక స్పష్టత వచ్చింది. వారిని ప్రోత్సహించడానికి ప్రణాళిక వేసుకోవడానికి సంఘానికి ఒక ఆలోచన కలుగడానికి పునాదులు పడ్డాయి.

**పోటీల నిర్వహణ ఎలా ఉంటుంది?**

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈసారి ఎక్కువగా పోటీలు నిర్వహిస్తున్నాం. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మూడు, నాలుగు సార్లు నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, నరసాపురం, కొవ్వూరు వంటి ప్రాంతాల్లో పోటీలు నిర్వహిస్తున్నాం. దీని వల్ల కమిటీ మరింత ఉత్సాహంగా ముందుకెళ్తోంది.

**క్రీడాకారులకు కల్పిస్తున్న వసతుల పరిస్థితి ఏమిటి?**

జిల్లా చదరంగం సంఘం తరపున ఆయా ప్రాంతాల్లో నిర్వహించే పోటీలకు మంచి వసతులే కల్పిస్తున్నాం. సంఘం తరపున 100చదరంగం బోర్డులు, 100 గడియారాలను సమకూర్చుకున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తితే అక్కరకు వస్తున్నాయి.

**గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రోత్సాహం ఎలా ఉంది?**

ఇటీవల గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి ప్రోత్సహమే లభిస్తోంది. నియోజకవర్గాల్లోని రెండు, మూడు మండల కేంద్రాల్లో కూడా పోటీల నిర్వహణకు ఆయా విద్యాసంస్థల నుంచి గాని, క్రీడాభిరుచి కలిగిన వారి నుంచి ప్రోత్సాహం లభిస్తోంది. అందుకే గతంతో పోలిస్తే చదరంగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించి అక్కడున్న క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి మంచి అవకాశం లభించింది. తల్లి దండ్రుల నుంచి కూడా ప్రోత్సాహం లభిస్తోంది.. జిల్లా చదరంగం సంఘం బ్యానర్‌కు కూడా మంచి సానుకూల వాతావరణం నెలకొంది.

**- భీమవరం**

నివాళి



# మదిని కదిలించిన మద్దాల..



వింటే.. భారతం వినాలి.. తింటే గారెలే తినాలి. చూస్తే మద్దాల నాటకం చూడాలి.. అంటూ ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత నటుడు మద్దాల రామారావు.. పౌరాణిక రంగస్థల నాటక రంగంలో ఆయనదో శకం. అభినయం, ఆహార్యం, భావయుక్తమైన రాగాలతో పౌరాణిక నాటక రంగాన్ని ఉర్రూతలూగించారు.. అద్భుతమైన శరీర దారుఢ్యం, గంభీరమైన కంఠస్వరం, ప్రేక్షకులు ఆశ్చర్యచకితులయ్యే వేషధారణలతో ప్రతినాయకుడి (విలన్) పౌరాణిక పాత్రల్లోనూ ప్రజల విశేష ఆదరాభిమానాలు చూరగొన్నారు. చదివింది ఐదో తరగతే అయినా రంగస్థల నాటక రంగాన్ని వేలారు.. పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోనూ తన సత్తా చాటారు. ఉత్తరాంధ్రలో మద్దాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. చలనచిత్ర రంగంలో ఎస్వీఆర్, ఎన్టీఆర్ వంటి మేటి నటులకు ఉన్న ప్రజాధరణ ఉత్తరాంధ్ర వాసుల్లో మద్దాలకు ఉండేది.. మద్దాల నాటకమంటే గ్రామాలే కదిలిపోయేవి. జలంధర, మైరావణ, రావణ, సుయోధన పాత్రల్లో ఆయన జీవించేసేవారు. రాక్షస పాత్రల్లోను తన అభినయం, ఆహార్యంతో హీరోయిజాన్ని చాటిన గొప్పనటుడు మద్దాల రామారావు.. ఆయన మరణంతో పౌరాణిక నాటక రంగంలో ఒక శకం ముగిసినట్టయ్యింది..

**ఉత్తరాంధ్రలో విశేష ప్రజాధరణ పొందిన మద్దాల రామారావు - పౌరాణికంలో ఆయనకు ఆయనే సాటి**

**ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన కంఠస్వరం, ఆహార్యం, నటనా ప్రతిభ**

## అద్దాలమేడ మద్దాల రామారావు..

మద్దాల స్వస్థలం గణపవరం మండలం జల్లికొమ్మర.. సొంత గ్రామంలోనే ఐదో తరగతి వరకు చదువుకున్నారు. తండ్రితో పాటు భజనలకు హాజరై రామాయణ, మహాభారత, పురాణాల్లో పాండిత్యాన్ని సంపాదించుకున్నారు. అదే ఆయనను పౌరాణిక రంగస్థలంలో అగ్రగామిగా నిలిపింది. అత్తిలి టేకు సుబ్బారావు నేతృత్వంలో లవకుశ నాటకంలో మద్దాల తన 8వ ఏట లవకుశలో లవుని పాత్రతో రంగస్థల జీవితాన్ని ప్రారంభించారు. రేలంగి వాసి ప్రగడ భద్రం రూపొందించిన తులసీ జలంధర నాటకంలో జలంధరుడి పాత్రలో ప్రేక్షకులను మెప్పించారు. జలంధరుడి పాత్రను పండించారు. రంగస్థలంలో ఆయన జీవితాన్ని మలుపుతిప్పిన పాత్ర ఇదే.. ఉధయభాను కళానిలయాన్ని స్థాపించి 18మంది కళాకారులతో రంగస్థల ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతీ వేషానికి ఆభరణాలు, దుస్తులు, సెట్టింగ్‌లు, లైటింగ్ అంతా సొంతంగా తయారు చేయించేవారు. కళాపోషణ ఆయన జీవితాన్నే కాదు.. ఆస్తులను సైతం ధారబోశారు. తాడేపల్లిగూడెంలో అద్దాలమేడలో నివాసం ఉండటంతో అద్దాలమేడ మద్దాల రామారావుగా గుర్తింపు పొందారు.

**(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)**

## ఇతర రాష్ట్రాల్లో విశేష ఆదరణ

తులసీ జలంధర, మైరావణ, భూకైలాస్ వంటి నాటకాల ప్రదర్శనలతో మద్దాల రామారావు ఇతర రాష్ట్రాల్లో విశేష ఆదరణ పొందారు. విలాస్‌పూర్, ఖర్గ్‌పూర్, బరంపూర్, టాటానగర్ వంటి మహానగరాల్లో ఆయనకు ప్రత్యేక అభిమానులుండేవారు. దుర్యోధనుడు, కర్ణుడు, జలంధరుడు, మైరావణుడు, రావణాబ్రహ్మ వంటి ప్రతినాయకుల పాత్రల్లోనూ జీవించారు. తన నటనా కౌసల్యాన్ని ప్రదర్శించి జన నీరాజనాలు అందుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ దాదాపు 5వేల ప్రదర్శనలు ఇచ్చారు. పౌరాణిక నాటకానికి తిరోగమనం ప్రారంభమైన దిశలో ఆ కళను పోషించేందుకు ఆస్తులు పోయినా లెక్క చేయలేదు. తన నటనా పాటవాలతో ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌ల మన్ననలు అందుకున్నారు. మేఘసందేశం, అద్దాలమేడ వంటి చిత్రాల్లోను నటించారు.



ఏఎన్ఆర్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటూ..



ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ అభినందనలు అందుకుంటున్న మద్దాల

## కళకే ఆయన జీవితం అంకితమైంది..


పౌరాణిక నాటకంలో మద్దాలది ఓ ప్రత్యేకత.. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి తీర్థయాత్రలకు టూరిస్ట్ బస్సుల్లో వచ్చే ప్రయాణికులంతా తాడేపల్లిగూడెంలో మద్దాలను ఇంటిని చూసివెళ్లేవారు.. ఏ ఇతర పౌరాణిక రంగస్థల కళాకారులకు ఇటువంటి గౌరవం దక్కలేదు.. తనను చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజనాన్ని పెట్టి మద్దాల పంపేవారు. పౌరాణిక రంగస్థల హీరోగా ముద్రపడ్డ మద్దాలకు కేంద్ర స్థాయిలో మాత్రం గుర్తింపు లభించలేదనే చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ పొందలేకపోయారు. అయినా తన జీవితాన్ని కళకే అంకితం చేసేవారు. ఆస్తులకంటే కళామతల్లినే ఆయన ఆరాధించేవారు.. వయస్సు మీదపడిన తరువాత రంగస్థల నాటకాలను తిలకించేందుకు వెళ్లిన ఆయన జేబులో ఉన్న నగదును కళాకారులకు ఇచ్చి వెళ్లిపోయేవారు. మరుసటి రోజు జీవనం ఎలా సాగుతుందన్న ధ్యాస ఉండేదికాదు. కళ కోసం అంతగా ఆయన అంకితమయ్యారు. ఆయనకు నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు.. పెద్ద కుమారుడు ఉదయభాను ప్రస్తుతం కర్ణుడి పాత్రను పోషిస్తున్నారు. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. అశేష ఆంధ్రులను ఉర్రూతలూగించిన మద్దాల మరణంతో పౌరాణిక రంగస్థల నాటక రంగంలో ఓ శకం ముగిసింది. పౌరాణిక రంగస్థల నాటక రంగ చరిత్రలో ఆయనదొక ఒరవడి..

## వెక్కివెక్కి ఏడ్చేదాన్ని : శారద భాగవతార్, హరికథ విద్వాంసురాలు



మద్దాల నాటకాలకు మా తండ్రి దర్శకత్వం వహించేవారు. అప్పట్లో నేను చిన్నదాన్ని.. మా ఇంట్లోనే రిహార్సల్ చేసేవారు.. మా తండ్రి చెప్పేవిధంగా ఆయన నటించేవారు. తులసీ జలంధరలో మద్దాల రామారావుది జలంధరుడి పాత్ర. మా తండ్రి జలంధరుడి మామ కాలమేని పాత్రలో నటించేవారు. నిజంగా రాక్షసుడిగానే జలంధరుడి పాత్రలో మద్దాల వచ్చేవారు. జలంధరునికి, కాలమేనికి యుద్ధం జరుగుతుంటే మా తండ్రిని కొట్టేస్తున్నారంటూ వెక్కివెక్కి ఏడ్చేదానిని. జలంధరునిగా మద్దాల అంతగా జీవించేవారు. ఉత్తరాంధ్రలో హరికథలను ప్రదర్శించేందుకు నేను ఎక్కడకు వెళ్లినా మద్దాల రామారావు సొంత ఊరు తాడేపల్లిగూడెం నుంచి వచ్చారా అనేవారు. మద్దాలకు అంత పేరు. మద్దాల వంటి మహానటులు ఉన్న తాడేపల్లిగూడెంలో ఉన్నందుకు నేను హరికథ విద్వాంసురాలిగా గర్వించేదాన్ని. ఆయన లాంటి నటుడిని ఇక చూడలేం.

## జీవితాన్ని కళకే అంకితం చేశారు..



మద్దాల రామారావు మహానటుడు. కళకే ఆయన జీవితాన్ని అంకితం చేశారు.కుటుంబం కంటే కళకే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. రాక్షస పాత్రల్లోను నటించి శభాష్ అనిపించుకున్నారు. మద్దాలతో పాటు నేను నాటకాల్లో నటించేవాడిని. విడివిడిగా కళాకారులు నటించేటప్పుడు అటువంటి అవకాశం లభించేది. సామాజిక మార్పులకు అనుగుణంగా మేము మారుతూ వచ్చాం. మద్దాల అలా కాదు. అతను ఏది అనుకున్నారో దానినే కొనసాగించారు. రంగస్థల నాటకంలో ప్రతి నాయకుడి పాత్రకే ఆయన అంకితమయ్యారు. తాను నమ్మిన సిద్ధాంతంతోనే ముందుకుసాగే మనస్థత్వం ఆయనది..

**బి.అప్పారావు, రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు**

## నక్సలైట్లు నాటక ప్రదర్శన చేయించుకుని తిరిగి పంపారు



మద్దాల రామారావుకు మా కుటుంబానికి దగ్గర బంధుత్వం ఉండేది. మా రెండు కుటుంబాలవి గణపవరం మండలం జల్లికొమ్మర.. అక్కడి నుంచి తాడేపల్లిగూడెం ఒకే నివాస సముదాయంలో ఉండేవాళ్లం. అప్పటికి నాది చిన్నవయస్సు. జిల్లాలో ప్రదర్శనలు జరిగితే నన్ను తీసుకెళ్లేవారు. భూకైలాస్‌లో రావణుడిగా, తులసీ జలంధరుడిలో జలంధరుడిగా ఆయన నటిస్తే ఆయన పలికే ఓంకారానికి జనాలు హారతులు పట్టేవారు. కొబ్బరికాయలు కొట్టి జేజేలు పలికేవారు.. ఒకసారి విజయనగరం జిల్లాలో నాటకం ప్రదర్శిస్తే నక్సలైట్లు తుపాకులు చూపించి బెదిరించారు. బస్సుతో సహా తీసుకెళ్లి నాటక ప్రదర్శన చేయించుకుని డబ్బులు ఇచ్చి తిరిగి పంపారు. ఇదే విషయాన్ని తన జ్ఞాపకంగా మద్దాల పదేపదే చెబుతూ ఉండేవారు.

**బుద్దాల వెంకటరామారావు, జిల్లా సాంస్కృతిక మండలి సభ్యుడు**



వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

# ఇల్లు కావాలా..

## 15లోపు డీడీ ఇవ్వాల్సిందే
## పట్టణ పేదలకు కలెక్టర్ సూచన

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)
పట్టణ పేదల గృహ నిర్మాణం పథకంలో లబ్ధిదారులుగా ఎంపికయ్యారా.. ఈనెల 15లోపు డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసి అధికారులకు సమర్పించాలి. లేదంటే మీ స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఇదే విషయాన్ని శుక్రవారం జరిగిన సమీక్షలో కలెక్టర్ కాటంనేని భాస్కర్ హెచ్చరించారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం సాగాలంటే లబ్ధిదారులంతా కేటాయింపుల ప్రకారం డీడీలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. 300 అడుగుల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ఇళ్లకు రూ.500, 365 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ఇళ్లకు రూ.50 వేలు, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ఇళ్లకు రూ.లక్ష చొప్పున డీడీ సమర్పించాలన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అందరికీ ఒకేసారి ఇళ్ళను నిర్మించడం సాధ్యంకాదని, దశల వారీగా అర్హత గల వారందరికీ పక్కా గృహాల నిర్మాణానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ప్రకటించారు. ఈ ప్రక్రియలో భాగంగా లబ్దిదారులు కూడా అధికారులకు సమర్పించాలని కోరారు.

### 'సంచార' వైద్య సేవలందించాలి

**ఏలూరు అర్బన్:** గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే సుమారు 5 లక్షల మందికి చంద్రన్న సంచార వైద్యచికిత్స ద్వారా వైద్యసేవలు అందించాలని కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ భాస్కర్ శుక్రవారం సమీక్షించారు. శిశుమరణాలపై సమీక్షిస్తూ ఎన్‌సీపీ కార్డులో ఏమీ రాయకుండానే డాక్టరు సతకం చేయడం వంటి అంశాలను గుర్తించారు. పెదవేగి, భీమవరం ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లకు షోకాజ్ నోటీసులు, ఆయా ఆసుపత్రుల్లో పనిచేసే ఏఎన్‌ఎంలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని ఆసుపత్రులలో అవసరమైన గ్రూపు రక్తాన్ని అందుబాటులో ఉంచి రోగులకు అత్యవసర సమయాలలో అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమర్ధవంతంగా పనిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి కె.కోటేశ్వరిని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీసీహెచ్‌ఎస్ శంకర్‌రావు, వివిధ పీహెచ్‌సీల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వైద్యులు అందుబాటులో ఉండాలి

**ఏలూరు క్రైం:** జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ భాస్కర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కొంతమంది వైద్యులు బయోమెట్రిక్ హాజరువేసి వెళ్ళిపోతున్నట్లు తనకు సమాచారం అందుతోందన్నారు. చిత్తశుద్ధితో రోగులకు వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ రాము సూర్యారావు మాట్లాడుతూ ఆస్పత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నల్లా రాము, ఎస్.కోటివీరయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ఎల్ఈడీ బల్బులు ఏర్పాటుచేయాలి

**ఏలూరు రూరల్:** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్దేశించిన 2,20,994 ఎల్ఈడి బల్బులను అక్టోబర్ నెలాఖరులోగా ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం పంచాయతీ అధికారులతో ఆయన సమీక్షించారు. ఏలూరు డివిజన్‌లో 70,531, జంగారెడ్డిగూడెంలో 4,908, కొవ్వూరులో 67,707, నరసాపురంలో 77,778 ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. గ్రామాల్లో ఏ ప్రాంతాల్లో సీసీఎంఎస్ (జంక్షన్ బాక్సులు) ఏర్పాటు చేయాల్సి ఉన్నది సర్వే నిర్వహించాలని చెప్పారు. సర్వే 15 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఇంటింటా చెత్త సేకరించే వాహనాల ద్వారా చెత్త సేకరించి వాహనాల ద్వారా తరలించే చెత్త వేసేందుకు డంపింగ్ యార్డుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. డంపింగ్ యార్డుల నిర్మాణంపై శూన్య నివేదిక అందజేసిన ఈవోపీఆర్డీలకు షోకాజు నోటీసులు జారీ చేయాలని డీపీవో సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. డీఎల్‌పీవోలు అమ్మాజీ, అపర్ణ, శ్రీరాములు, సూర్యనారాయణ, ఈవోపీఆర్డీలు పాల్గొన్నారు.

## 7న సీఎం పోలవరం రాక

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 7న పోలవరం రానున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ రెండు నెలలకోసారి పోలవరం నిర్మాణ పనులను సమీక్షిస్తూ వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెలలో పోలవరం రావాల్సి ఉన్నప్పటికి వాయిదా పడింది. వచ్చే సోమవారం సీఎం విజయవాడ నుంచి బయలుదేరి పురుషోత్తంపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ స్థలికి చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు అక్కడ పనులను పర్యవేక్షిస్తారు. అక్కడి నుంచి నేరుగా పోలవరం చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల వరకు ప్రాజెక్టు నిర్మాణ స్థల పరిశీలన, కాంట్రాక్టు ఏజెన్సీలు, ఇంజనీర్లతో సమీక్ష అనంతరం విజయవాడ బయలుదేరి వెళ్తారు. ఇప్పటికే పోలవరం పనులు శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో మరికొన్ని సూచలనలను ఇంజనీర్లకు సీఎం ఇచ్చే అవకాశం ఉంది.

## జిల్లా ఆస్పత్రిలో ఆధునిక వైద్య సదుపాయం



బాలుడి నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఆర్ఎస్ఆర్

**ఏలూరు క్రైం:** జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడానికి కృషి చేస్తున్నామని అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు చెప్పారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి కె.శంకరరావు, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఏవీఆర్.మోహన్‌తో కలిసి రాము సూర్యారావు శుక్రవారం జిల్లా ఆస్పత్రిని పరిశీలించారు. వార్డులలో ఉన్న రోగుల నుంచి నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లీపిల్లల వైద్య విభాగం, ఎముకల విభాగం, సర్జికల్, మెడికల్, పలు విభాగాలను పరిశీలించారు. రెడ్‌క్రాస్ సంస్థ నుంచి 30 శాతం రక్తాన్ని ఆసుపత్రికి అందిస్తామని చెప్పారు. డీసీహెచ్‌ఎస్ శంకరరావు మాట్లాడుతూ చంద్రన్న బీమాకు సంబంధించిన సర్టిఫికెట్లను 48 గంటల్లో తాము జారీ చేస్తున్నామని చెప్పారు. ఎంఆర్ వ్యాక్సిన్లు కూడా వేస్తున్నామన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ ఏవీఆర్.మోహన్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణ, వార్డుల్లో సీసీ కెమెరాల పనులు పూర్తవుతాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఎస్ఎన్‌సీయూ విభాగాన్ని ఎంసీహెచ్‌లోకి వారం రోజుల్లోగా మార్చి అదనంగా మరో ఐసీయూను ఏర్పాటు చేస్తామని చెప్పారు. క్వాలిటీ మేనేజర్ మనోజ్‌కుమార్, హెడ్‌నర్సు శాంతికుమారి, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు అధికారుల సంఘం నేతలు

## ఎస్పీకి కృతజ్ఞతలు

**ఏలూరు క్రైం:** పోలీసు సిబ్బందికి వారాంతపు సెలవు అమలుకు ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ ఎం.రవిప్రకాష్‌కు జిల్లా పోలీసు అధికార సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. డీజిపి సాంబశివరావు ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు సిబ్బందికి వారాంతపు సెలవు శుక్రవారం నుంచే అమలు చేయాలని ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిల్లాలో అనేక పోలీస్‌స్టేషన్లలో శుక్రవారం నుంచే సిబ్బందికి వారాంతపు సెలవు అమలులోకి వచ్చింది. పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజు, ఉపాధ్యక్షుడు కె.వెంకట్రావు, నాయకులు కలిసి శుక్రవారం ఎస్పీని కలిసి పుష్ప గుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో డిసీజ్డ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్‌ను ఈనెల నుంచి ప్రారంభించడానికి ఎస్పీ అనుమతి ఇచ్చారని,దీనివలన ఎంతో ప్రయోజనం ఉందని అధ్యక్షుడు నాగరాజు తెలిపారు.

## 9 నుంచి ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

**ఏలూరు అర్బన్:** నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే-2017 ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పరీక్షిస్తామని ఎస్ఎస్ఏ పీవో బ్రహ్మానందరెడ్డి తెలిపారు. దీనిపై టీచర్లకు అవగాహన కలిగించేందుకు ఈ నెల 9, 10, 11 తేదీల్లో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సగం మంది ఈ నెల 9న, మిగతా సగం మంది 10న మండలస్థాయిలో ఎంఈవో నిర్ణయించిన ప్రదేశంలో టెలీకాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులపై అవగాహన ఉంటుందన్నారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తెలుగు, గణితం, సైన్సు, సోషల్ సబ్జెక్టుల టీచర్లకు ఈ నెల 11న అవగాహన కల్పిస్తామన్నారు. టెలీకాన్ఫరెన్సుకు ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని, ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని ఎంఈవోలందరూ ఆర్‌వోటి కేంద్రాలు పనిచేసేలా చూడడంతోపాటు టీచర్లకు సమాచారం అందించాలని పీవో బ్రహ్మానంద రెడ్డి సూచించారు. ఉపాధ్యాయుల హాజరు వివరాలను డీఈవో కార్యాలయానికి పంపాలన్నారు.

## 'ఉద్యాన' ప్రొఫెసర్ల ఇంటర్వ్యూ వాయిదా

**ఏలూరు రూరల్:** వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంటర్వ్యూ వాయిదా వేసినట్లు విశ్వ విద్యాలయం రిజిస్ట్రారు బి.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ నెల 5, 6, 7 తేదీల్లో జరగాల్సిన అసిస్టెంట్ ప్రొఫెసర్ (అగ్రికల్చరల్ ఎకానమి, స్టాటిస్టిక్స్, ఆగ్రానమీ) ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు తెలిపారు.

## 7న ప్రపంచ చేనేత దినోత్సవం

**ఏలూరు ఫైర్‌స్టేషన్:** ఈనెల 7న ప్రపంచ చేనేత దినోత్సవాన్ని పుస్కరించుకుని జిల్లాలోని అన్ని చేనేత కేంద్రాల్లో చేనేత మగ్గం పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రత్నకుమార్, టి.ఆదిశేషులు తెలిపారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పాలక మండలి సభ్యులు, చేనేత ఉద్యమ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేరోజు చేనేత రంగాన్ని జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలోని మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు.



పత్తేబాదలో ధనలక్ష్మి అలంకారం



పన్నెండు పంపుల సెంటర్‌లో



కాశీ అన్నపూర్ణ



నూకాలమ్మ



శనివారపుపేట కనకదుర్గమ్మ



# శ్రావణ శోభ

**◆ భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వత్రం ◆ ఆలయాల్లో సామూహిక పూజలు**



పూజలు చేస్తున్న మహిళలు

**ఏలూరు రూరల్:** వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం నగరంలోని పలు ఆలయాలు కిటకిటలాడాయి. మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు, పూజలు నిర్వహించారు. వేకువజామునే లక్ష్మీ అష్టోత్తరాలు, సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఇళ్లలో కూడా మహిళలు వరలక్ష్మి వ్రతాలు చేపట్టారు. వ్రతాలు ఆచరించి లక్ష్మీదేవికి కలశం, పిండి వంటలు, వాయనాలు, బంగారురూపు, చీరలు, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. సత్రంపాడు అంబికా దేవి ఆలయంలో అంబికా మాతకు విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకారాలను నిర్వహించి కుంకుమ పూజలు చేశారు. సౌభాగ్యలక్ష్మి ఆలయంలో ఉదయం విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గజలక్ష్మిదేవిగా అమ్మవారిని అలంకరించారు. మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు. పత్తేబాద కనకదుర్గమ్మ దేవి ఆలయంలో రూ.18 వేలతో ధనలక్ష్మిదేవిగా అలంకరించి పూజలు జరిపారు. కొత్తపేటలో రూ.68 వేలతో కనకదుర్గమ్మను ధనలక్ష్మిదేవిగా అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు. కొత్తపేటలో నూకాలమ్మవారికి ఉదయం అష్టోత్తర పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. పవరుపేట కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవిని సప్తవర్ణ పుష్పాలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మివ్రతాలు ఆచరించారు. తూర్పువీధిలోని పెద్దమ్మవారు గుడిలో అమ్మవారికి కుంకుమ పూజలు, విశేష అర్చనలు నిర్వహించారు. రామకృష్ణాపురం, బావిశెట్టివారిపేటలోని కనకదుర్గమ్మ ఆలయాల్లోను వరలక్ష్మివ్రత మహా పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.

### రూరల్ మండలంలో..

గ్రామాల్లో వేకువజామునే అమ్మవారికి వరలక్ష్మివ్రతం నిర్వహించారు. శనివారపుపేట కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని విశేషంగా అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు వరలక్ష్మివ్రత కధ విశిష్టతను భక్తులకు వివరించారు. తెల్లవారుజాము నుంచి భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ముత్తైదువులకు వాయనాలు సమర్పించి దీవెనలు అందుకున్నారు.



సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు

ప్రజా సేవ



## ఆర్థిక సంఘం నిధులతో రహదారుల నిర్మాణం

**మారం హనుమంతరావు, కార్పొరేటర్**

*"14వ ఆర్థిక సంఘం నిధులు రూ.18 లక్షలతో రహదారులు నిర్మించాం. కొత్తగా తాగునీటి కోసం ఏడు పైపులైన్లను భూగర్భంలో నిర్మాణం చేశాం. రూ.6 లక్షలతో ఆరు కల్వర్టులు, డ్రెయిన్లను అభివృద్ధి చేశాం. డివిజన్ అంతా పచ్చదనం పరిశుభ్రత కోసం చెట్లను నాటించాం. పార్కులను అభివృద్ధి చేశాం. కొత్తగా 110 గ్యాస్ సిలిండర్లు, 140 కొత్త పించన్లు, 120 రేషన్ కార్డులు పేద ప్రజలకు అందించాం. సొంత ఖర్చు రూ.80 వేలతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశాం. ఫీజులు కట్టాం. పేదల ఆరోగ్యం కోసం వైద్య శిబిరం నిర్వహిస్తున్నాం."*

● ఏలూరు టూ టౌన్

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**ఏలూరు రూరల్:** స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నగర పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఉదయం 8 గంటల నుంచి ఒంటి గంట వరకు రామకృష్ణాపురం 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి రామకృష్ణాపురం ఫీడర్‌లో ఫస్ట్‌బిట్ 11కెవి పవరుపేట ఫీడర్‌లో చిట్టివలసపాకలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని డీఈ కె.నాగేశ్వరరావు తెలిపారు. తంగెళ్ళమూడి కరెంటు ఆఫీసు నుంచి ఆర్‌ఎస్ ఫీడర్‌లో చెట్లు నరికివేత సందర్భంగా, ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెనెన్స్‌కు సంబంధించి ఆదివారపుపేట, లక్ష్మివారపుపేట, పెన్షన్‌లైన్, గన్‌బజార్, స్టేషన్‌రోడ్డు, పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

## ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

**సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణ**



సివిల్ టాపర్ రోణంకి గోపాలకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

**ఏలూరు రూరల్:** ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని, 2016 ఆలిండియా సివిల్ సర్వీస్ మూడవ ర్యాంకర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. సీఆర్ రెడ్డి అటానమస్ కళాశాలలో సివిల్ సర్వీస్, పోటీ పరీక్షలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కరస్పాండెంట్ యుఎస్.రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోపాలకృష్ణ తన అనుభవాలు వివరించారు. జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, పేదరికం నుంచి ఉపాధ్యాయుడిగా స్థిరపడి సివిల్ సర్వీస్‌ను లక్ష్యంగా ఎంచుకుని సాధించిన విజయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. తెలుగు మీడియంలో ప్రిపరేషన్, మెటీరియల్ లభ్యత, శిక్షణ సెంటర్‌లో తనకు సీటులేదని చెప్పిన విషయాలను విద్యార్థులకు వివరించారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన పేపర్ బోయ్ రాష్ట్రపతిగా, టీ అమ్మే స్థాయి నుంచి ప్రధానమంత్రిగా ఎదిగిన అబ్దుల్‌కలాం, నరేంద్రమోదీ వంటి మహానుభావుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందానని తెలిపారు. కాలం విలువ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవాలనే తపనే ధ్యేయంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ జీవితం చాలా విశాలమైనదని, విద్య ద్వారా జీవితంలో కష్టాలను ఎదుర్కొనే నైజం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు ఎం.డి.పాషా, ఫాదర్ బాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి సందేహాలకు గోపాలకృష్ణ సమాధానం చెప్పారు.

## 'దళితుల సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తా'

**ఏలూరు రూరల్:** దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన ప్రముఖ సంఘ సేవకురాలు పోలిమెట్ల జెస్సింత పేర్కొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పాము శామ్యూల్ శుక్రవారం మండలంలోని సత్రంపాడు గ్రీన్ సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందించారు. జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా వంద మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ దళితుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపుదాసు రవికుమార్, డాక్టర్ ఎం.ఎం.రాజా పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు జగన్‌తోనే సాధ్యం

**ఏలూరు రూరల్:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు వైసీపీ అధినేత జగన్‌తోనే సాధ్యమవుతుందని వాసవి సేవాదళ్ ఏలూరు అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైసీపీ వాణిజ్యసెల్ కన్వీనర్ మోటుమర్రి సదానందకుమార్ అన్నారు. ఆర్యవైశ్య కులస్తుల్లో చాలామంది నిరుపేదలు ఉన్నారని, వారిని అభివృద్ధిచేసేందుకు ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని, గత మూడేళ్ల నుంచి టీడీపీ ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆర్యవైశ్యుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. జగన్ తాజా ప్రకటనతో త్వరలో వాసవీ సేవాదళ్ రాష్ట్ర నాయకులు మద్దుల రవికుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జె.కాశీవిశ్వనాథంతోపాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు వైసీపీలో చేరనున్నట్లు సదానందకుమార్ తెలిపారు.

## రేపు లయన్స్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**ఏలూరు రూరల్:** లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ క్యాబినెట్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఈ నెల 6వ తేదీ ఆదివారం స్థానిక సిఆర్ రెడ్డి అటానమస్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు క్లబ్ సభ్యులు గుత్తా సుబ్బారావు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా గవర్నర్ కెవి కిషోర్‌కుమార్, ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ చిగురుపాటి వరప్రసాద్, ఫాస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వంకా రవీంద్రనాథ్, సెకండ్‌వైస్ జిల్లా గవర్నర్ సిహెచ్ కృష్ణంరాజు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్లు, తదితరులు హాజరవుతారని తెలిపారు. ఉదయం ఉచిత షుగర్వ్యాధి శిబిరం, తదుపరి రిజిస్ట్రేషన్, అనంతరం నూతనకార్యవర్గ ప్రమాణస్వీకారం జరుగుతుందన్నారు.







# కూరగాయాలు

**• అమాంతం పెరిగిన ధరలు • వినియోగదారుల గగ్గోలు**

**ఏలూరు టూటౌన్:** ఒక్కో సీజన్‌లో కొన్ని కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతాయి. ధరలు దిగి వస్తున్నాయనుకుంటున్న తరుణంలో మరికొన్ని కూరగాయల ధరలు అమాంతంగా పెరిగిపోతాయి. ధరలు తగ్గితే మెల్లమెల్లగా తగ్గుతుంటాయి. పెరిగేటప్పుడు అమాంతంగా వినియోగదారులు కొనలేని విధంగా పెరిగిపోతుంటాయి. నిన్నమొన్నటి వరకు టమోట, పచ్చిమిర్చి, ఇతర ధరలు మోతమోగించాయి. టమోటా ధర దాదాపు రూ.వందకు చేరింది. పచ్చిమిర్చి ధర కేజీ రూ.80 వరకు అమ్మింది. ఇవి దిగివస్తున్న తరుణంలో వంకాయలు, బెండకాయలు, దొండకాయలు, దోసకాయ, సొరకాయ ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఉల్లిపాయల ధరలు అమాంతంగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. నిన్నమొన్నటి వరకు 10, 12 రూపాయలు అమ్మిన ఉల్లిపాయలు అమాంతంగా బహిరంగ మార్కెట్‌లో 25 నుంచి 30 రూపాయలకు చేరింది. రైతుబజార్‌లో 20 రూపాయలు ధర పలుకుతుంది. వర్షాభావ పరిస్థితుల వలన కూరగాయలు సరిగా పండక ధరలు పెరుగుతున్నాయి. పది రూపాయలు అమ్మిన వంకాయలు 25 నుండి 30 రూపాయలకు చేరింది. రైతుబజారులో 20 రూపాయలకు అమ్ముతున్నారు. దొండ, బెండకాయల ధరలు కూడా పెరిగిపోయాయి. ఆనపకాయ, దోసకాయల ధర కూడా 20 నుంచి 25 రూపాయల వరకు పెరిగిపోయింది. ప్రతీ సీజన్‌లో ఏదో రకమైన కూరగాయల ధరలు పెరగడం వలన వినియోగదారులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పంట దిగుబడి తగ్గినా, పెరిగినా మధ్యవర్తులు(బ్రోకర్లు) విపరీతంగా ధరలు పెంచేస్తున్నారు. అటు రైతుకి మద్దతు ధర దొరకక, ఇటు విఇనియోగదారులు కొనలేని పరిస్థితులు తలెత్తుతున్నాయి.

## ● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
శుక్రవారం నాటి
కూరగాయల ధరలు

| కిలోల్లో.. | రూ. |
|---|---|
| టమాటా | 44-00 |
| వంగ | 26-00 |
| బెండ | 18-00 |
| మిర్చి | 32-00 |
| కాకర | 26-00 |
| బీర | 12-00 |
| క్యాబేజి | 16-00 |
| క్యారెట్ | 28-00 |
| దొండ | 20-00 |
| బంగాళదుంపలు | 14-00 |
| ఉల్లిపాయలు | 20-00 |
| దోస | 14-00 |
| ఆనప | 12-00 |
| పొట్లకాయ | 12-00 |
| అరటి | 4-00 |
| గోరుచిక్కుడు | 24-00 |
| చామదుంపలు | 30-00 |
| మునగ | 4-00 |
| ఆకుకూరలు (కట్ట) | 3-00 |
| కంద | 28-00 |
| బీట్‌రూట్ | 32-00 |
| కీరదోస | 32-00 |
| ఫ్రెంచ్‌బీన్స్ | 64-00 |
| రైస్ | 30-00 |
| కందిపప్పు | 63-00 |
| మినపప్పు | 72-00 |
| పెసరపప్పు | 71-00 |
| చింతపండు | 100-00 |
| ఆయిల్ | 59-00 |

- ఏలూరు టూటౌన్

# మునిసిపల్ కార్మికుల మౌన పోరాటం



మౌన ప్రదర్శన నిర్వహిస్తున్న మునిసిపల్ కార్మికులు

**ఏలూరు ఫైర్‌స్టేషన్:** మునిసిపల్ కార్మికులకు నష్టం కలిగించే జీవో 279 రద్దు చేయాలని, టెండర్లను ఉపసంహరించుకోవాలని మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులు నగరంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. మునిసిపల్ కార్మికులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్లకార్డులు చేతపట్టుకుని రామచంద్రరావుపేట నుంచి పవరుపేట రైల్వేస్టేషన్ వరకు భారీ మౌన ప్రదర్శన చేశారు. మునిసిపల్ కార్మికుల జేఏసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం వందలాది కాంట్రాక్టు కార్మికులు మౌన ప్రదర్శనలో పాల్గొన్నారు. కార్మికుల పొట్టలుకొట్టే జీవో నెంబర్ 279 రద్దు చేయాలని, నగరపాలక సంస్థ పిలిచిన టెండర్లను రద్దుచేయాలని నినాదాలు చేశారు. రామచంద్రరావుపేట పార్కు నుంచి మెయిన్ రోడ్డు, రమామహల్ సెంటర్, ప్రభావతి ఆసుపత్రి, వెంకట్రామా థియేటర్ మీదుగా పవరుపేట వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ జరిగిన సభలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ.ప్రసాద్, ఏఐటీ యూసీ నాయకులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ జీవో 279 రద్దు చేయాలని, కార్మికులు గత 19 నెలలుగా పోరాడుతున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. జీవో వలన కార్మికులు ఉద్యోగాలు కోల్పోవడమే కా కుండా ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు బి.సోమయ్య, ఎ.కృష్ణమాచార్యులు, పి.శంకర్, కె.నాగేంద్ర, కె.సత్యనారాయణ, బి. రమేష్, ఎం.వి.శివకుమార్, సోమేశ్వరరావు, సాంబశివరావు, రాజు, పి.పోతురాజు, టి.సత్యవతి, జె.వివేకవతి, ఎల్.భవాని నాయకత్వం వహించారు.



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

# జగన్ వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాల

**ఏలూరు రూరల్:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు శుక్రవారం ఆందోళన చేపట్టాయి. పాత బస్టాండ్ సెంటర్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన తెలియజేశారు. ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనే గౌరవం లేకుండా ఆ విధంగా మాట్లాడడం ఒక్క జగన్‌కే చెల్లిందన్నారు. రాయలసీమలో అనేక మందిని చంపిన నీచమైన చరిత్ర జగన్ కుటుంబానికి ఉందని, జగన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ ఓటమి భయంతో ఎన్నికలను ఆపించాలనే ఉద్దేశ్యంతో జగన్ ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. తక్షణం జగన్ బేషరతు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, నగరపాలక సంస్థ విప్ గూడవల్లి శ్రీనివాస్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మాగంటి రాంజీ, కార్పొరేటర్లు చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్రకిషోర్, ఇసుకపల్లి తాతారావు, మైనార్టీ నాయకులు ఎండి.ఇక్బాల్, ఉడా దుర్గారావు, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

| | |
|---|---|
| ఏలూరు సిటీ | : 99854 01668 |
| ఏలూరు అర్బన్ | : 9848220735 |
| ఏలూరు క్రైం | : 9848238482 |
| ఏలూరు రూరల్ | : 9441556656 |
| ఏలూరు టూటౌన్ | : 9247855290 |

## సినిమా గైడ్ :

**ఏలూరు:**

| | |
|---|---|
| విజయలక్ష్మి (వీ-మాక్స్-1) | దర్శకుడు |
| విజయలక్ష్మి (వీ-మాక్స్2) | గ్రీన్‌కార్డు |
| అంబికా స్క్రీన్ 1 | గౌతమ్ నంద |
| అంబికా స్క్రీన్ 2 | దండుపాళ్యం-2 |
| అంబికా స్క్రీన్ 3 | డిజె దువ్వాడ జగన్నాథం |
| మినీ సత్యనారాయణ | గౌతమ్ నంద |
| సత్యనారాయణ | శమంతకమణి |
| సాయి బాలాజీ | నక్షత్రం |
| బాలాజీ | గౌతమ్ నంద |
| క్రాంతి | నక్షత్రం |

# దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**రేపు సంఘీభావ సదస్సు**

**ఏలూరు టూటౌన్:** గరగపర్రు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆదివారం ఏలూరులో సంఘీభావ సదస్సు నిర్వహించనున్నట్టు గరగపర్రు సంఘీభావ కమిటీ నాయకులు పి.కిషోర్ తెలిపారు. పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహం ఏర్పాటు విషయంలో సామాజిక బహిష్కరణకు గురైన దళితులు మూడు నెలల నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నో ఆందోళనల తర్వాత రాష్ట్ర మంత్రులు గరగపర్రులో పర్యటించి హామీలు ఇచ్చారన్నారు. అయినప్పటికి ఏ ఒక్క హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికీ గ్రామంలో బహిష్కరణ కొనసాగుతూనే ఉందన్నారు. దళితులను గ్రామస్తులు కూలి పనులకు పిలవడంలేదన్నారు. కౌలు భూములన తిరిగి ఇవ్వలేదన్నారు. ఆదివారం జరిగే సంఘీభావ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సంఘీభావ సదస్సు రామచంద్రరావుపేటలోని కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో జరుగుతుందని, వైసీపీ, సీపీఐ, సీపీఎం, బిఎస్‌పి, ఎంసీపీఐ(యు), సీపీఐ(ఎంఎల్), ఇతర ప్రజా సంఘాలు పాల్గొంటాయన్నారు.



ఆందోళన చేస్తున్న పింఛనుదారులు

# పండుటాకుల పింఛను పాట్లు

**ఏలూరు రూరల్:** పింఛను సక్రమంగా అందడం లేదని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీనెల వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్ల కోసం ఉదయం 7 గంటల నుంచి పంచాయతీ కార్యాలయానికి చేరుకుంటే 10 గంటలు దాటినా పింఛన్లు ఇవ్వకపోవాన్ని నిరసిస్తూ శనివారపుపేట పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులు, వితంతువులు, వికలాంగులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. స్వాతంత్ర్యసమరయోధుడు పసుపులేటి సూర్యనారాయణ మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి పింఛన్లు అందించాల్సి ఉండగా సిబ్బంది పది దాటిన తర్వాతగాని రావడం లేదని ఆరోపించారు. ఈ వయస్సులో గంటలతరబడి వేచి చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తీరా 10 గంటలు దాటిన తర్వాత సిబ్బంది వచ్చి ట్యాబ్‌లు పనిచేయడం లేదని, వేలిముద్రలు సరిగా పడడం లేదని చెబుతూ మళ్ళీ రమ్మంటున్నారని, కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరుగుతామని మండిపడ్డారు. ప్రతీచోటా ఉదయం 7గంటల నుంచి 11 గంటలలోపు పింఛన్లు అందిస్తుంటే ఇక్కడ మాత్రం ఇవ్వడం లేదని, కూర్చునేందుకు బల్లలు లేవని, తాగేందుకు కనీసం చుక్క మంచినీరు ఇవ్వడం వాపోయారు. అధికారులకు విన్నవించినా ఇన్‌ఛార్జి సర్పంచ్‌కు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి సకాలంలో పింఛన్లు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి

**ఏలూరు క్రైం:** విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో దురుసుగా వ్యవహరించి దాడిచేసిన ముగ్గురిపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. ట్రాఫిక్ కానిస్టేబుల్ పడమటి రామకృష్ణ (పిసి 2551) శుక్రవారం సాయంత్రం విజయవిహార్ సెంటర్‌లో ట్రాఫిక్ విధులను నిర్వర్తిస్తున్నారు. మోటారు సైకిల్‌పై ముగ్గురు యువకులు వెళుతుండగా కానిస్టేబుల్ రామకృష్ణ ఇ-చలానా నిమిత్తం కెమెరాతో ఫొటో తీశారు. గమనించిన ముగ్గురు యువకులు రామకృష్ణపై దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేసి దాడి చేశారు. తాము ఒక ప్రజాప్రతినిధికి అనుచరులమని కొట్టారు. ఈ సంఘటనపై కానిస్టేబుల్ రామకృష్ణ శుక్రవారం రాత్రి టూటౌన్ సీఐ జి.మధుబాబుకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎస్ఎస్ఆర్.గంగాధర్ కేసు నమోదు చేసి గాయపడిన రామకృష్ణను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తీసుకువెళ్ళారు. పరారీలో ఉన్న ముగ్గురు యువకుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు కె.నాగరాజు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బాధితుడు రామకృష్ణ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చట్టప్రకారం చర్య తీసుకోవాలని సీఐ మధుబాబును కోరారు.

## మినీ లోకం



కాల్ మీ డాడ్ అండ్ మామ్..
డోంట్ యూజ్ టెలుగు

## సమాచారం..

| ఉష్ణోగ్రతలు : | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| ఏలూరు | 35 | 26 |
| భీమవరం | 34 | 26 |
| తణుకు | 34 | 26 |
| తాడేపల్లిగూడెం | 34 | 26 |
| నరసాపురం | 33 | 27 |
| పాలకొల్లు | 33 | 27 |
| నిడదవోలు | 34 | 27 |
| కొవ్వూరు | 34 | 27 |
| జంగారెడ్డిగూడెం | 34 | 26 |

### ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

| | |
|---|---|
| టీటీడీసదనం | 9 |
| రాణి చిన్నయమ్మారావు సదనం | 24 |
| మావులేటి సదనం | 5 |
| ఆళ్వార్ సదనం | 16 |
| బాలాజీ సదనం | 3 |
| ఆండాళ్ సదనం | 1 |
| పద్మావతి సదనం | 2 |
| ధర్మ అప్పరాయ సదనం | 100 |
| కాటేజీలు | 14 |

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

### చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర | 71.00 |
| లైవ్ రిటైల్ | 85.00 |
| విత్ స్కిన్ | 119.00 |
| స్కిన్ లెస్ | 140.00 |

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.11

### బంగారం, వెండి ధరలు (నరసాపురం)

| | |
|---|---|
| 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) | : 29,420 |
| 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) | : 27,075 |
| వెండి (కేజీ) | : 39,016 |

### అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

| | కిలో ధర |
|---|---|
| కందిపప్పు (నెంబర్ వన్) | రూ. 65 |
| మినపప్పు | రూ. 65 |
| శనగపప్పు | రూ. 75 |
| వేపుడు శనగపప్పు | రూ. 90 |
| పెసర పప్పు | రూ. 70 |

# సర్వేయర్ల కొరత

### ముందుకు సాగని అభివృద్ధి పనులు

**భీమవరం :** అభివృద్ధిలో భూములు కీలక పాత్ర వహిస్తాయి. ఒక ప్రాజెక్టు నిర్మించాలన్నా, కొత్త రోడ్డు నిర్మించాలన్నా, ఒక పరిశ్రమ స్థాపించాలన్నా అందులో భూమే కీలక పాత్ర వహిస్తుంది. భూమి ఇచ్చేవారున్నా దానిని కొలిచి ప్రభుత్వానికి లెక్కలు చెప్పే సర్వేయర్లే లేకపోతే మరి అభివృద్ధి ముందుకు సాగే పరిస్థితి ఉండదు. ఇప్పుడు రాష్ట్రంలోను, జిల్లాలోను ఇదే పరిస్థితి నడుస్తుంది. నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమలు, రోడ్లు, రైల్వేలైన్లకు అవసరమైన భూమిని ఇప్పుడు భారీగా సేకరిస్తున్నారు. మన జిల్లాలో ఇప్పుడు ప్రారంభమైన ప్రాజెక్టులకు భూమిని సేకరించేందుకు నోటిఫికేషన్‌లు కూడా జారీ అయ్యాయి. కాని సర్వేయర్లు లేరు.

ప్రస్తుతం జిల్లాలో సర్వేయర్ల అవసరం చాలా అత్యవసరంగా ఉంది. జిల్లాలో ఎన్నో పథకాలు ప్రస్తుతం అమలులో ఉన్నాయి. ఉదాహరణకు గత ఐదేళ్ళుగా భూమిని ఆన్‌లైన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే భూములను నమోదు చేశారు. వెబ్‌లాండ్‌లో ఎన్నో తప్పులు దొర్లినట్టు ప్రభుత్వం ప్రకటించింది. సరిహద్దులు మారిపోవడంతో రైతులు వాటిని సరి చేసుకోవడానికి తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే సర్వే సిబ్బంది లేరని సమాధానం రావడంతో నిరాశగా వెళ్ళిపోతున్నారు. మరోవైపు ఇరిగేషన్ ప్రాజెక్టులకు భూసేకరణలో ఎక్కువ మంది సర్వేయర్లను వాడుకుంటున్నారు. మన జిల్లాలో 165జాతీయ రహదారి, 214ఏ జాతీయ రహదారి, రైల్వేడబ్లింగ్ పనుల్లో జాప్యానికి సర్వేయర్ల కొరతే కారణంగా కనిపిస్తున్నది.

**కొత్త పోస్టుల మాటేమిటి.. ?**

సర్వేయర్ల కొరత సమస్య ప్రభుత్వానికి ఇప్పటికే వేధిస్తోన్న సంగతి తెలిసిందే. మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు, టాస్క్ సర్వేయర్లు, యూనిట్ సర్వేయర్ల పేరుతో వివిధ విభాగాలతో పోస్టులు ఉన్నాయి. రాష్ట్రంలో ఈ పోస్టులు సుమారు 700 ఉన్నాయి. 20మంది వరకు మన జిల్లాలో ఉన్నారు. పై సమస్యలకు ఇంతమంది కలిసినా ఆ పని భారాన్ని తగ్గించుకోలేని పరిస్థితి కొనసాగిస్తున్నారు. కొత్త పోస్టుల భర్తీకి సంబంధించి 2015లో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 295పోస్టులను రాష్ట్రవ్యాప్తంగా భర్తీ చేయాలని నిర్ణయించారు. ఇవి పూర్తయితే జిల్లాకు 23పోస్టులు వస్తాయి. అయితే ఇంత వరకు వాటి పై దృష్టి పెట్టలేదన్న విమర్శలు ఉన్నాయి. అయితే గతం నుంచి వెలుగు సర్వేయర్లు కూడా విధుల్లో ఉన్నారు. వారిని రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ విభాగం నుంచి మళ్ళించి నాన్‌టెక్నికల్ విభాగంలో ప్రభుత్వ కార్యాలయ పనులకు సంబంధించి క్లరికల్ విభాగంలో వినియోగించుకుంటున్నారు. అయితే వీరిని భూసేకరణకు వాడుకున్నా ప్రభుత్వానికి కొంతైనా సమస్య పరిష్కారం కావొచ్చని వెలుగు సర్వేయర్ల విభాగం రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు.

# పోలవరం నిర్మాణంతో నీటి సమస్యలకు చెక్

### పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.. పాలకుల పాపం వల్లే సంక్షోభంలో వ్యవసాయం

### లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ



లోక్‌సత్తా, స్థానిక నాయకులతో జయప్రకాశ్ నారాయణ

**ఆకివీడు:** రుతు పవనాలపై ఆధారపడే దేశం మనది కాదని, పోలవరం నిర్మాణం పూర్తయితే నీటి సమస్యలు ఉండవని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం లోక్‌సత్తా సెంట్రల్ కమిటి సభ్యులు గొట్టుముక్కల జానకిరామరాజు నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. గోదావరి జలాలు సముద్రంలోకి పోతున్నాయని, పోలవరం పూర్తియితే ఇటువంటి సమస్య ఉండదన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు కొన్ని కారణాల వలన నిలిచిపోవడంతో రైతు సంక్షోభం మరింత జఠిలమయ్యిందన్నారు. దేశ సంపదలో 50 శాతం వ్యవసాయంపై వస్తుంటే 14 శాతమే రైతులకు ఖర్చుపెడుతున్నారన్నారు. దళారుల వ్యవస్థ అరికట్టాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా ప్రభుత్వాలు చూడాలన్నారు. వ్యవసాయరంగం నుంచి ఎన్నో లాభాలు పొందుతున్నా రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడం వల్లనే నష్టపోతున్నారన్నారు. ప్రకృతి శాపం వలన కాదు.. పాలకుల పాపం వల్లనే రైతు సంక్షోభంలో కూరుకుపోతున్నాడన్నారు. పట్టిసీమ అనుసంధానం వలన రాయలసీమ రైతులకు మేలు జరిగిందన్నారు. కులాలు రాజకీయం కోసం కాకుండా సమాజం కోసం ఉండాలన్నారు. పేదరికానికే రిజర్వేజన్ కల్పించాలన్నారు. విద్యార్థులు కులాల వలన నష్టపోతున్నారన్నారు. ఏపీలో కులాల కురుక్షేత్రం బాధ కల్గిస్తుందన్నారు. రాజధాని నిర్మాణం కోసం భూసేకరణ అమోఘమన్నారు. రాష్ట్రాభివృద్ధి కాంక్షించే దిశగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతాంగ సమాఖ్య అధ్యక్షుడు యెర్నేని నాగేంద్రనాథ్, రెండు రాష్ట్రాల ఉద్యమ సంస్థ సమన్వయకర్త బండారు రామ్మోహన్‌రావు, ఫిషరీస్ రాష్ట్ర అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శాయిన సువర్ణ, పిన్నమరాజు గోపాలరాజు పాల్గొన్నారు.

# చిల్లర కొరత నివారణకు చర్యలు



చిల్లర నాణాలు అందిస్తున్న ఆర్‌బీఐ డైరెక్టర్ సుబ్రమణియన్

**పాలకొల్లు అర్బన్:** మార్కెట్‌లో చిల్లర నాణాల కొరత తీర్చడానికి ప్రత్యేకంగా ఆంధ్రాబ్యాంక్ చర్యలు తీసుకుంటోందని ఆర్‌బిఐ డైరెక్టర్ ఆర్ సుబ్రమణియన్ (ఆంధ్రా, తెలంగాణ ) అన్నారు. శ్రీక్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆంధ్రాబ్యాంక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్తకులు, ప్రజలకు చిల్లర నాణాలు (రూ.1, 2, 5, 10) అందచేసే కార్యక్రమానికి సుబ్రమణియన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బిఐ ఈ కార్యక్రమాన్ని లీడ్ బ్యాంక్‌ల ద్వారా ఏర్పాటు చేస్తున్నదన్నా రు. ఈరోజు రూ.16లక్షల విలువైన నాణాలను తీసుకు వచ్చామని తెలిపారు. రూ.10ల నాణాలు చెల్లవన్నది అపోహలు మాత్రమేనని, 10 రూపా యల నాణాన్ని వర్తకులుగానీ, బ్యాంక్ వారు కానీ తీసుకోకుంటే నేరంగా పరిగణించవచ్చునని ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ ఎస్.సుబ్బయ్య తెలిపారు. ఏవ రైనా రూ.10 నాణం తీసుకోకుంటే దగ్గరలో ఉన్న బ్యాంక్ మేనేజరుకు ఫిర్యాదు చేయవచ్చునని, అదే విధంగా ఆర్‌బిఐ రీజనల్ డైరెక్టర్ హైదరాబాద్‌కు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. రూ.6లక్షల విలువైన చిల్లరనాణాలను అందించినట్టు స్థానిక బ్యాంక్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ జె.మేఘనాథ్, డీజీఎం సి.నాగేశ్వరరావు, సీజీఎం జిఎస్‌వి నాగేశ్వరరావు, డీజీఎం కె.భాస్కరరావు (ఏలూరు), స్థానిక బ్యాంక్ మేనేజర్ ఎ.మురళీ కృష్ణ పాల్గొన్నారు.

# కలప స్వాధీనం

**పోలవరం :** గోదావరిపై అక్రమంగా తరలించడానికి దాచి ఉంచిన కలపను స్వాధీన పర్చుకున్నట్లు పోలవరం అటవీ శాఖ అధికారి దావీదు రాజు తెలిపారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా తాడివాడ గ్రామ సమీపంలో రెండు కట్లు, అగ్రహారం గ్రామం వద్ద ఒక కట్టు కలప దాచి ఉంచారన్న వచ్చిన సమాచారంతో తమ సిబ్బందితో గోదావరిలో తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మొత్తం వీటి విలువ రూ.1,15,729 ఉంటుందని తెలిపారు.

# దినఫలాలు

### అదృష్టసంఖ్యలు : 5, 8

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

**మిథునరాశి:(మే21-జూన్21):** పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

**కర్కాటకరాశి:(జూన్22-జూలై23):** స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

**మకరరాశి: (డిసెంబర్22-జనవరి21):** పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్‌మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

**మీనరాశి: (ఫిబ్రవరి19 మార్చి20):** ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# అతివేగం మృత్యువైంది..

- విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన బైక్
- ఒకరి మృతి.. మరో ఇద్దరికి గాయాలు
- కోరుమామిడి వద్ద ఘటన

**కోరుమామిడి (నిడదవోలు రూరల్) :** అతివేగం మరో యువకుడి ప్రాణాన్ని బలిగొంది.. హెల్మెట్ లేకపోవడం అతని మృతికి మరో కారణంగా నిలిచింది.. పండుగ సెలవు కావడంతో స్నేహతులంతా సరదాగా వాలీబాల్ ఆడుతూ ఆనందంగా గడిపారు... అనంతరం పక్క గ్రామం మోటార్‌బైక్‌పై వెళ్లి తిరిగివస్తుండగా మార్గంమధ్యలో బైక్ అదుపు తప్పడంతో వారిలో ఒకరు మృతి చెందడంతో స్నేహితులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నిడదవోలు మండలం తాడిమళ్ళ నుంచి దేవరపల్లి మండలం త్యాజంపూడికి ముగ్గురు యువకులు వెళుతున్న మోటారు సైకిల్ కోరుమామిడి వద్ద అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈప్రమాదంలో త్యాజంపూడికి చెందిన గనుసుల సత్తిపండు (21) మృతి చెందగా అదే గ్రామానికి చెందిన ముంగర నాగరాజు, ముంగర వీరేంద్రలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా నాగరాజును అత్యవసర చికిత్స నిమిత్తం రాజమండ్రికి తరలించారు. అతివేగంగా రావడంతో పాటు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమిశ్రగూడెం ఎస్ఐ నరేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### ఆడి పాడి అంతలోనే...

త్యాజంపూడికి చెందిన గనుసుల వెంకటేశ్వర రావు, లక్ష్మీ దంపతులకు కుమారుడు సత్తిపండు , కుమార్తె ఉన్నారు. ప్రమాదంలో మృతి చెందిన సత్తిపండు చదువులో రాణిస్తుండడంతో ఇంటిల్లిపాది



నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిలో క్షతగాత్రుడు ముంగర వీరేంద్రకుమార్





సంఘటన స్థలంలో మృతి చెందిన సత్తిపండు , (ఇన్‌సెట్‌లో) సత్తిపండు (ఫైల్)

కష్టపడి చదివిస్తున్నారు. సత్తిపండు కొవ్వూరులోని ఒక ప్రైవేటు కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. శ్రావణ శుక్రవారం సెలవు కావడంతో తోటి స్నేహితులతో వాలీబాల్ ఆడాడు. సమీప గ్రామమైన తాడిమళ్ళకు వచ్చి తిరిగి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. అప్పటివరకు తమతో ఉత్సాహంగా గడిపిన సత్తిపండు ప్రమాదంలో మృతి చెందడంతో స్నేహితులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఇదే ప్రమాదంలో గాయపడి అత్యవసర వైద్యసేవల నిమిత్తం రాజమండ్రికి తరలించిన నాగరాజు నిడదవోలు డిగ్రీ కళాశాలలో ఆఖరి సంవత్సరం డిగ్రీ చదువుతున్నాడు.

# పెళ్లికి నిరాకరించిన ప్రియుడు

### పురుగుల మందు తాగిన ప్రియురాలు

### పోలీసులు కేసు నమోదు

**ఇరగవరం :** రేలంగి శివారు ప్రాంతం చుక్కవారితోటకు చెందిన ఒక యువతి గురువారం ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు శుక్రవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చుక్కవారితోటకు చెందిన ఒక యువతి (18) అదే గ్రామానికి చెందిన బొక్కా త్రిమూర్తులు రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వివాహం చేసుకోమని ఆ యువతి త్రిమూర్తులను కోరగా నిరాకరించాడు. మనస్తాపం చెందిన ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను తణుకులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతోంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



బ్యాంక్‌లో లభించిన డాక్యుమెంట్ల వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

**భీమడోలు డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్..**

# బ్యాంక్ లాకర్లలో భారీగా ఆస్తులు

### తణుకులో లాకర్లను తెరిచిన ఏసీబీ అధికారులు

**తణుకు :** భీమడోలు డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఎంవీఎస్ సలీమ్‌కు సంబంధించిన బ్యాంక్ లాకర్లను శుక్రవారం రాత్రి ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. రెండు బ్యాంకుల్లో తనిఖీలు చేయగా భారీగా నగదు, డ్యాక్యుమెంట్లు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో సలీమ్ తణుకు డివిజన్‌లోని డీఈగా పని చేశా రు. ఆ సమయంలో ఇక్కడ కొటక్ మహేంద్ర బ్యాంక్, కరూర్ వైశ్యాబ్యాంక్‌లోనూ ఖాతాలు తెరిచారు. ఖాతాలతో పాటు లాకర్లలో భారీ ఆస్తులను దాచిపెట్టారు. ఏసీబీ అధికారులు స్థానిక బాలురున్నత పాఠశాల ఎదురుగా ఉన్న కొటక్ మహేంద్ర బ్యాంక్‌లోని సలీమ్ లాకర్‌ను తెరవగా కేజీ బంగారు వస్తువులతో పాటు పలు డ్యాక్యుమెంట్లు లభించాయి. కరూర్ వైశ్యాబ్యాంక్‌లో రూ.2 కోట్ల 54 లక్షల విలువైన ఆస్తులకు సంబంధించి డాక్యుమెంట్లు గుర్తించారు. ఆయా వస్తువులు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో ఏసీబీ సీఐ విల్సన్, కె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



సంఘటన స్థలిలో మోటారు సైకిళ్లు

# రెండు మోటారు సైకిళ్లు ఢీ

### ఇద్దరికి తీవ్రంగా.. మరొకరికి స్వల్ప గాయాలు

**రుస్తుంబాదా (నరసాపురం అర్బన్) :** లేసు పార్కు వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన మోటారుసైకిళ్ల ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డగా మరొకరు స్వల్పంగా గాయపడ్డారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీరవాసరం మండలం వడ్డిగూడెంకు చెందిన నేపాలి జాన్ సెల్వరాజు, మల్లాడి పద్మరాజు మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో రొయ్యల చెరువుల వద్ద ఉంటున్నారు. వీరిద్దరు నరసాపురం నుంచి మోటారు సైకిల్‌పై వెళుతూ ముందు మోటార్ సైకిల్‌పై వెళుతున్న పసలదీవికి చెందిన కొట్టు శ్రీనివాస్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. శ్రీనివాస్ స్వల్పంగా గాయపడగా, పద్మరాజు, సెల్వరాజు తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం వల్ల సుమారు గంటసేపు మొగల్తూరు రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

## పురుగుల మందు తాగిన వృద్ధుడి మృతి

**ఏలూరుక్రైం :** కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగిన వృద్ధుడు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పెదపాడు మండలం వడ్డిగూడెంకు చెందిన భలే వెంకటేశ్వరరావు (80) కొంతకాలం నుంచి కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆ బాధ భరించలేక ఈనెల 3వ తేదీన పురుగుమందు తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## జగన్‌పై కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు

**ఏలూరుక్రైం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రతిపక్ష నాయుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నంద్యాల బహిరంగ సభలో దూషించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రసంగించారని, ఆయనపై కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి ఆంజనేయులు కోరారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఈ మేరకు వై.ఎస్.జగన్‌పై ఫిర్యాదు చేశారు. ఈనెల 3వ తేదీన నంద్యాలలో వైసీపీ నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న జగన్ ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అసభ్యంగా దూషించడమే కాకుండా సంఘ విద్రోహ శక్తులను ప్రోత్సహించే విధంగా ప్రసంగించారని ఫిర్యాదు చేశారు.

# లారీ ఢీకొని ఒకరి మృతి

**తాడేపల్లిగూడెం రూరల్ :** నందమూరు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గణపవరం మండలం పిప్పరకు చెందిన విప్పర్తి కిషోర్ (32) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కిషోర్ తన బావ వింజే శేఖర్‌ను కలిసేందుకు గురువారం ఉదయం పిప్పర నుంచి నిడదవోలు వెళ్ళాడు. తిరిగి రాత్రి 10 గంటల సమయంలో బయలుదేరి పిప్పర వస్తుండగా నందమూరు వద్ద తాడేపల్లిగూడెం వైపు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో రోడ్డు పక్కన పడి ఉన్నాడు. దీనిని గమనించిన స్థానికులు

### నందమూరు వద్ద ప్రమాదం

కిషోర్ ఫోన్‌లోని కాల్‌రిజిస్టర్‌లో శేఖర్ నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చారు. శేఖర్ వచ్చి కిషోర్‌ను తణుకులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కిషోర్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పిప్పర తీసుకువెళ్ళి ఖననం చేశారు. శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ బాదం శ్రీనివాస్ తెలిపారు. మతదేహాన్ని శనివారం వెలికితీసి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం జరపనున్నట్టు తెలిపారు.

## ఆడమిల్లి రామాలయంలో చోరీ

**కామవరపుకోట :** ఆడమిల్లి రామాలయంలో గురువారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. సీతమ్మవారి మెడలోని మంగళసూత్రాలు అపహరించారు. డిబ్బీ పగులగొట్టి సుమారు రూ.8 వేల నగదును, మైక్ సెట్‌కు సంబంధించిన యాంపిల్‌ఫైర్ అపహరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల తడికలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

# ఆంధ్రా టు తెలంగాణ

- రైతుల పేరిట ఎరువుల తరలింపు
- వాహనం తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు
- బిల్లులను పరిశీలిస్తున్నాం : ఏవో పార్వతి



అక్రమంగా ఎరువులను తరలిస్తున్న ట్రాక్టరు

**జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి నుంచి రైతుల పేరిట ట్రాక్టరుపై తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం అనంతారం శుక్రవారం ఎరువులను తరలిస్తుండగా మార్గంమధ్యలో వ్యవసాయాధికారిణి కె.పార్వతి తనిఖీ చేసి వివరాలు సేకరించారు. జీలుగుమిల్లికి చెందిన ఒక వ్యాపారి వద్ద నుంచి ఐదుగురు రైతుల పేరున 20.0.13 ఎరువు 50 బస్తాలు (ఒక్కొక్క బస్తా 50 కిలోలు), యూరియా 50 బస్తాలు (ఒక్కొక్క బస్తా 50 కిలోలు) తరలిస్తున్నారు. ఒక్కొక్క రైతు పేరిట రూ.11,650 చొప్పున బిల్లు ఉంది. మొత్తం ఐదు బిల్లులు కలిపి రూ.58,250ల విలువైన ఎరువులను తరలిస్తున్నారు. రైతులు వెంట లేకుండా ఒకే సారి వంద బస్తాలు ఎరువులను మండలంలోని కామయ్యపాలెం మీదుగా తెలంగాణలోని అనంతారం తరలించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వీటిని తరలిస్తున్నట్టు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కామయ్యపాలెంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన డీసీఎంఎస్ ఎరువుల దుకాణం ఉండగా దానిని కాదని మరో ఏడు కిలోమీటర్ల దూరంలోని జీలుగుమిల్లికి చెందిన ఎరువుల దుకాణం వద్ద రైతులు ఎరువుల్ని కొనుగోలు చేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా ఎరువులను తరలించడంలో ఇరు రాష్ట్రాల వ్యాపారులు కుమ్మక్కు అయినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువుల డీలర్ వద్ద రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే ఆధార్ నంబరు, బయోమెట్రిక్, ఈ-పాస్ తప్పని సరిగా నిర్ధారించాల్సి ఉంది. పక్క రాష్ట్రాన్ని దాటి కుక్కునూరు వేలేరుపాడు మండలాల రైతులకు ఎరువులు వెళ్లాలన్నా రైతులు పొలం ఆధారిత జిరాక్సు పత్రాల నకలు ఉండాల్సి ఉంది.

### వివరాలు సేకరిస్తున్నాం : ఏవో పార్వతి



ఈ విషయమై మండల వ్యవసాయాధికారిణి అడగ్గా ఎరువులు నిబంధనల ప్రకారం తరలిస్తున్నారా.. లేదా అనేది విచారించాల్సి ఉందని, బిల్లులకు సంబంధించిన రైతుల వివరాలు సేకరిస్తున్నట్టు తెలిపారు. అక్రమంగా తరలిస్తే చర్యలు ఉంటాయన్నారు.

# నెలకే ఇలా..

పరిశీలన



అభివృద్ధి పనుల్లో నాణ్యత మచ్చుకైనా కానరావడంలేదు.. కోట్లు ఖర్చు పెడుతున్నా కొద్ది కాలం కూడా నిలవడంలేదు.. పనులు చేసిన మూణ్ణాళ్ళకే మూడు ముక్కలవుతున్నాయి..అయినా ప్రశ్నించే వారే లేరు.. ఈ రహదారే అందుకు ఉదాహరణ.. తణుకు రైల్వే స్టేషన్‌కు ఈ ఏడాది జూన్ నెలలో రోడ్డు వేశారు. అయితే వేసిన నెలకే ఇలా తయారైంది. రోడ్డు దిగబడిపోయి అధ్వానంగా తయారైంది.. తారు రోడ్డు కాస్తా మట్టి రోడ్డులా లేచిపోయింది.. ఆ రోడ్డుపై లారీ వెళితే చాలు దిగబడిపోయి బయటకు రావాలంటేనే గగనంగా మారిపోయింది. అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు లెక్కలైతే కడుతున్నారు కానీ.. వాటి నాణ్యతను చూసేవారే కరువయ్యారు. మామూళ్ళ మత్తులో జోగుతున్న అధికారగణం వీటి సంగతే చూడడంలేదు..ఇంత మంది అధికారులుండీ ఏం లాభం.. అయ్యా ఇకనైనా దృష్టి పెట్టండి..

**- తణుకు**

# హోయ్..హోయ్ గణేశా!!

పండగ



వినాయక చవితి వస్తుందంటే ఆ సందడే వేరు.. ఊరందరికీ పండుగే.. ఒకటి అరా కాదు.. ఏకంగా 9 రోజులు పండుగ.. అందుకే పిల్లలు పెద్దలు అంతా ఈ పండుగకు ఆనందంగా ఎదురు చూస్తుంటారు.. అటువంటి పండుగ దగ్గరలోనే ఉంది.. ఈ నెల 25నే వినాయక చవితి.. దీనిలో భాగంగా ఊరూవాడా గణేశులు కనిపిస్తున్నారు.. రంగు రంగులతో అలరిస్తున్నారు.. జిల్లా వ్యాప్తంగా ఏలూరు, తణుకు, జంగారెడ్డిగూడెం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం తదితర పట్టణాలు వినాయకుల విగ్రహాలతో కళకళలాడుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఏడాది నుంచి వినాయకుల భారీ విగ్రహాలను తయారుచేశారు. పండుగకు నెల రోజుల ముందు నుంచే అమ్మకాలు చేపడతారు.ఈ నేపథ్యంలో గణేశుల విగ్రహాలను సిద్ధం చేశారు. యువత కూడా ఈ ఏడాది వినాయక చవితి పండుగకు సన్నద్ధమవుతున్నారు.

**- జంగారెడ్డిగూడెం**

# ఆన్‌లైన్ సహకారమేది!



**ఆన్‌లైన్ సేవలకు సొసైటీలు దూరం**

**రైతులకు తీరని ఇబ్బందులు**

**జిల్లాలో 2 లక్షల ఖాతాదారులు**

**కంప్యూటరీకరణకు రూ. 1900 కోట్లు విడుదల**

**భీమవరంరూరల్ :** రుణం పొందాలన్నా.. ఎరు వులు కొనాలన్నా.. ధాన్యం అమ్మాలన్నా రైతన్నలకు సహకార సంఘాలే గుర్తొచ్చేది. అలాంటి సహకార సంఘాలకు ఇప్పటికీ కంప్యూటరీకరణ (ఆన్‌లైన్ విధానం) లేకపోవడం ఆశ్చర్యకరమే. వాణిజ్య బ్యాంకులు, ఇతర బ్యాంకులు అన్నీ ఆన్‌లైన్ విధానంలో ముందుకు సాగుతుంటే సొసైటీలకు మాత్రం ఆన్‌లైన్ విధానం ఆమడదూరంలోనే ఉంది. దీంతో సొసైటీల్లోని ఖాతాదారులు, డిపాజిట్‌దారులైన రైతాంగానికి ఇబ్బందులు తప్పడం లేదు.2008-09 సంవత్సరాల్లోనే సొసైటీలను కంప్యూటరీకరించాలని ప్రభు త్వం నిర్ణయించినా ముందుకు సాగలేదు. దీంతో అప్పటి నుంచి సొసైటీల కంప్యూటరీకరణ జరగలేదు. 2016-17 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 20 వేల సొసైటీలను కంప్యూటరీకరించడానికి కేంద్ర ప్రభుత్వం రూ.1900 కోట్లు కేటాయించింది. ఈ సారైనా ఆ నిధులను బట్టి ప్రభుత్వం సొసైటీల కంప్యూటరీకరణకు ముందడుగు వేస్తే మరింత బలపడే అవకాశం ఉంది.

## రుణాలు రూ. 750 కోట్లు

2008 సంవత్సరంలో జిల్లాలోని 257 సహకార సంఘాల్లో వ్యవసాయ, ఇతర రుణాలు రూ.300 కోట్లు వరకూ ఉంటే ఇప్పుడు అదే సహకార సంఘాల్లో రూ.750 కోట్లు వ్యవసాయ రుణాలు, ఇతర రుణాలుగా రైతులకు అందించారు. రుణాలు పొందిన రైతుల సంఖ్య కూడా 3 లక్షల 50 వేల వరకూ పెరిగింది. గడచిన పంటలో జిల్లాలో 100 సహకార సంఘాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించారు. ఈ విధంగా ఎక్కువ సౌకర్యాలు సహకార సంఘాల్లో రైతులకు కల్పించాలన్న ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్టు తెలుస్తుంది. దాంతో పాటు ఆన్‌లైన్ విధానం కూడా ఉంటే వీటి నిర్వహణ సులభదాయకమవుతుందని పలువురి వాదన. ఆన్‌లైన్ విధానం లేకపోవడంతో రుణమాఫీ సమయంలో మెయిన్ బ్రాంచిల్లో రైతులు ఖాతాలు తెరవాలంటూ రైతుల వద్ద నుంచి రూ.200లు కొత్త ఖాతా తెరవడానికి తీసుకున్నారు. 2 లక్షల మంది రైతులకు కొత్త ఖాతాలను తెరిచారు. అయితే రుణమాఫీలో ఆ విధానం అవసరం లేదని తెలియడంతో ఖాతా పుస్తకాలను రైతులకు ఇవ్వకుండా బ్యాంకుల్లోనే ఉంచేశారు. దీంతో ఖాతా పుస్తకాలు బ్యాంకులో మూలుగుతున్నాయి.

### ఇదీ ఉపయోగం...

సొసైటీ కంప్యూటరీకరణ వల్ల రైతులకు సేవలు సకాలంలో..అవతవకలు లేకుండా అందుతాయి. ప్రస్తుతం రైతులు తీసుకున్న రుణాలకు సహకార సంఘం సిబ్బంది తెలిపిన వడ్డీయే చెల్లిస్తున్నారు. అది ఎంత వరకు నిజమన్నది రైతుకు తెలియదు. వ్యవసాయ రుణాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇలా ప్రభుత్వ రాయితీలు ఏది వచ్చినా రైతు సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. ఒకవేళ సొసైటీల్లో రికార్డులు పోయినా రైతుకే నష్టం చేకూరుతుంది. అదే కంప్యూటరీకరణ జరిగితే రైతుల వివరాలు, రుణాల వివరాలు భద్రంగా ఉంటాయి. ఇలా ఇన్‌లైన్ విధానం ఉపయోగపడుతోంది.

# ఏమవుతుందో!

- **తణుకులో 23 అక్రమ కట్టడాలపై విచారణకు ఆదేశం**
- **గతంలో పనిచేసిన మునిసిపల్ అధికారులకు నోటీసులు**
- **మళ్లీ పట్టణంలో చర్చకొచ్చిన రూ. 90 లక్షలు**
- **భయం..భయంగా బిల్డర్లు, అధికారులు**

**తణుకు :** అక్రమ కట్టడాలకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా అధికారులు మామూళ్ళ మత్తులో నిద్రపోతున్నారు.అక్రమార్కులు రెచ్చిపోయి ఆకాశంలో మేడలు కట్టేస్తున్నారు. తణుకు పట్టణంలో అక్రమ కట్టడాలే ఇందుకు ఉదాహరణ..తణుకు మునిసిపాలిటీలో 29 జనవరి 2014లో నిబంధనలకు విరుద్ధంగా 23 అపార్ట్ మెంట్లు నిర్మించారు.ఈ నిర్మాణాలపై అప్పటి అధికా రులు ఉదాశీనతగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. సుమారు 23 భవనాలు అనధికారికంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినట్టు గుర్తించారు. అయితే దీనిని సరిచేసుకునేందుకు ఉన్నత స్థాయిలో మామూళ్ళు ఇచ్చేందుకు బిల్డర్లు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో 23 భవనాలకు సంబంధించి యజమానులు బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో సుమారు రూ. 90 లక్షల వరకూ వసూలు చేసినట్టు తెలిసింది. ఆ తరువాత ఆ నిధుల్లో రూ. 4 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన రూ. 86 లక్షలు ఏమయ్యాయనేది ఎవరికీ తెలియదు. అనంతరం అక్రమ కట్టడాల సమస్య మరుగునపడింది. దీంతో ఆ విషయమే అంతా మరిచిపోయారు.అయితే ఈ నెల 2వ తేదీ మళ్లీ ఆ డొంక కదిలింది. అప్పట్లో పనిచేసిన మునిసిపల్ కమిషనర్ కె.సాయిరామ్,ఎం.బాలస్వామి, టీపీవో లక్ష్మీనారాయణ, టీపీ టీవో రవీంద్రనాథ్, టీపీఎస్ గణేశ్వరరావు (రిటైర్డ్)లపై విచారణకు ఆదేశించింది. దీనిపై మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ రీజనల్ డైరెక్టర్ జి.శ్రీనివాస్,ప్రస్తుత కమిషనర్ సాంబశివరావు విచారణ అధికారులుగా నియమించారు. దీంతో 23 అక్రమ భవనాలపై మళ్లీ కదలిక వచ్చింది. దీంతో మునిసిపల్ అధికారుల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

### ప్రకంపనలు...

పట్టణంలో అక్రమ కట్టడాలకు కొదువే లేదు. ఎటు చూసినా యథేచ్ఛగా నిర్మించేస్తున్నారు. పట్టణ విస్తరణలో భాగంగా తణుకు పరిధి బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో అక్రమ కట్టడాలు అదే స్థాయిలో పెరిగాయి.వీటిని కన్నెత్తి చూసిన అధికారులు లేరు. అయితే ఎప్పుడో మరుగున పడిపోయిందనుకున్న గొడవ మళ్లీ తెరపైకి రావడంతో ప్రస్తుతం అక్రమ భవనాలు నిర్మించిన బిల్డర్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోననే ఆందోళనలో ప్రస్తుత బిల్డర్లు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు కదలక పోతే మళ్లీ అధికారులు మెడకు చుట్టుకుంటుంది. దీనిపై పట్టణంలో తీవ్ర చర్చ సాగుతోంది.

### విచారణ ఉత్తర్వులు అందలేదు : సాంబశివరావు, కమిషనర్, తణుకు



అక్రమ కట్టడాలపై విచారణ ఉత్తర్వులు అందాలి. మునిసిపల్ వెబ్‌సైట్‌లో సమాచారం తప్ప ఎటువంటి సమాచారం లేదు.విచారణాధికారి నుంచి తదుపరి ఉత్తర్వులు రావాలి. ఎవరిపై విచారణ చేయాలని భావించారో వారందరికి ఉత్తర్వులు వచ్చిన తరువాతే చర్యలు ఉంటాయి.

### గత ప్రభుత్వ తప్పిదమే : చింతలపూడి సన్యాసిరావు, తణుకు



గత ప్రభుత్వంలో అధికారులను నిబంధనలు మేరకు పని చేయించే పరిస్థితి లేదు. దాని వల్లనే అప్పుడు పనిచేసిన అధికారులకు ఇప్పుడు విచారణ ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. బిల్డర్స్ నుంచి వసూలు చేసిన సొమ్ములేం చేశారో తెలియదు.

### అక్రమ వసూళ్లే విచారణకు కారణం : మేడికొండ నాగయ్య, తణుకు



గతంలో బిల్డర్స్ కొంత మంది సేవా కార్యక్రమాల పేరుతో సొమ్ములు వసూలు చేశారు.ఆ సొమ్ముతో కొన్ని మొక్కలు నాటడానికి కొద్ది మొత్తంలోనే వెచ్చించారు. మిగిలిన డబ్బులు గురించి ఎవరికి తెలియదు. అప్పటి అక్రమ వసూళ్ళే విచారణకు కారణం.

మొన్న సాగు చేశారిలా...



ఎటు చూసినా ఆహ్లాదమే.. కనుచూపు మేరలో పచ్చని పంట పొలాలు.. ఎంత చూసినా తనివి తీరదు.. ఎందుకంటే ఒకటా రెండా ఏకంగా 25 వేల ఎకరాలు.. ఎప్పుడూ పచ్చని పంటలతో కళకళలాడుతుండేవి.. ఇదంతా గతం.. నేడు ఆ పచ్చని భూములన్నీ బీళ్ళుగా మారిపోతున్నాయి.. ఎందుకూ పనిరాని పొలాలుగా తయారై పోతున్నాయి.. కారణం.. మన పోలవరం.. ఆ కథేంటో తెలుసుకోవాలనుందా.. అయితే ఈ కథనం చదవాల్సిందే..!!

నిన్న పంట చేతికొచ్చిందిలా...



# నాడు చేలు.. నేడు బీళ్ళు!



నేడు బీడువారిందిలా...

- పచ్చని భూముల్లో పోలవరం..కలవరం
- బీళ్ళుగా మారుతున్న 25 వేల ఎకరాలు
- సాగుకు వెనకడుగు వేస్తున్న రైతాంగం

**కుక్కునూరు :** గోదావరి పరీవాహక ప్రాంతం ఏజెన్సీలోని కుక్కు నూరు, వేలేరుపాడు మండలాల్లో దాదాపు 25 వేల ఎకరాల్లో నల్ల రేగడి భూములు ఉన్నాయి.ఈ భూములు ఎప్పుడూ పచ్చదనంతో కళకళలాడుతూ కనిపించేవి. ఎందుకంటే ఎక్కువగా పత్తి, మిర్చి, పొగాకు సాగు చేసేవారు.అంతే కాకుండా ఈ ప్రాంతంలో పండే పంటలకు అత్యధిక డిమాండ్ కూడా ఉండేది. గుంటూరు ,వరంగల్, జగదల్‌పూర్ మార్కెట్లకు ఎగుమతిగా వెళితే కాస్త ఎక్కువ ధరకే వ్యాపారులు కొనుగోలు చేసేవారు.. ఇదంతా నిన్నటి మాట. మరి నేడు అటువంటి నల్లరేగడి భూములు బీడు భూములుగా మారుతున్నాయి.ఖరీఫ్ సీజను ఆరంభమై రెండు నెలలు గడచినా సాగు ఆరంభంకాలేదు. ఎక్కడా రైతుల హడావుడి లేదు.అంతా స్తబ్దుగా ఉన్నారు. అసలు ఏమైంది.. ఎందుకిలా ఉన్నారని ఆరాతీస్తే అసలు సంగతి తెలిసింది.

## పోలవరం తెచ్చిన భూకలవరం...

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లో దాదాపు 25 వేల ఎకరాల భూములు ముంపునకు గురవుతున్నాయి.ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం కావడంతో ముంపు భూములకు భూసేకరణ జరిపారు.దాదాపు రూ.1400 కోట్లు రైతుల ఖాతాలో జమచేశారు.అంటే ఈ భూములన్నీ ప్రభుత్వ సొంతం అయిపోయాయి. వీటిపై రైతులకు హక్కు లేదు.పరిహారం అందించిన తరువాత భూములు సాగుచేసుకోవద్దని ప్రభుత్వం ఏమీ నిబంధన విధించలేదు.దీంతో ప్రాజెక్టు నిర్మాణం జరిగి బ్యాక్ వాటర్ పొలాల్లోకి వచ్చి ముంపునకు గురయ్యే వరకు భూములు సాగు చేసుకునే అవకాశం రైతులకు కలిగింది.అయినా రైతులు సాగుచేయడానికి వెనుకాడుతున్నారు. వచ్చిన పరిహారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు చేసుకుని తాఫీగా కూర్చుకున్నారు.

## కూలీల కొరత..

గతేడాది మిర్చి సాగు రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. పోలవరం సర్వేలు,భూముల సేకరణకు జరిగిన అవార్డు విచారణలతో మిర్చి కోతకు కూలీలే కరువయ్యారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.ధర కూడా పతనమైంది.అలాగే పత్తి పంటకు ఆశించిన లాభాలు రాలేదు. మండలంలో 90 శాతం రైతాంగం నష్టపోయారు. పునరావాస పరిహారం త్వరలో అందనున్న నేపథ్యంలో కూలీల కొరత మరింత ఎక్కువగా ఉంటుందని రైతులు సాగువైపు నిరాసక్తత వ్యక్తపరుస్తున్నారు.

## నాడు సిరులు.. నేడు బీళ్ళు...

గతేడాది సాగుతో నష్టపోయిన ఏజెన్సీ రైతాంగాన్ని పోలవరం పరిహారం అందడంతో అప్పుల నుంచి బయటపడ్డారు. ఆ తరువాత పరిహారాన్ని జాగ్రత్త చేసుకోవాలనే ఆలోచనలో చాలా మంది రైతులు మళ్లీ సాగు వైపు చూడడం లేదు. దీంతో ఇప్పుడు ఆ భూములన్నీ బీడు భూములుగా మారుతున్నాయి.సాధారణంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే రైతుల్లో హడావుడి నెలకొంటుంది.ఇప్పటికీ రెండు నెలలైనా 50 శాతం భూముల్లో దుక్కులు దున్నలేదు. పత్తి విస్తీర్ణం కనీసం రెండు వేల ఎకరాలు దాటలేదు.మిర్చి విత్తనాలు వేసి నారు పెంచు తున్న దాఖలాలే లేవు.దీంతో ముంపు భూముల్లో పంటలు కనబడడం లేదు.

## ఎకరం రూ. 10 వేలే..

గతంలో ఎకరం భూమి కౌలు తీసుకోవాలంటే భూములు దొరకని పరిస్థితి. అలాగే ఎకరం కౌలు రూ. 25 నుంచి రూ.35 వేలు పలికేది.నేడు సాగు వైపు ఉన్న నిరాసక్తతతో ఎకరం రూ.10 వేలకు కౌలుకు ఇవ్వడానికి రైతులు ముందుకొస్తున్నారు.అయినా తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు.

## భూములింతేనా

25 వేల ఎకరాల భూములు ఖాళీయేనా.. ప్రస్తుతం అన్ని భూములు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. అయితే రైతులు ఏ ప్రమాదం వచ్చినా .. కూలీల కొరత రాని పంట సాగు చేయాలని చూస్తున్నారు.. ఈ నేపథ్యంలోనే మొక్కజొన్న సాగు చేయాలనే యోచనలో ఉన్నారు. కౌలు తక్కువకు వస్తున్నందున 30 నుంచి 50 ఎకరాలు తీసుకుని మొక్కజొన్న వేయాలని పలువురు రైతులు దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో కౌలు తీసుకునే విషయంలో కొంత కదలిక ఏర్పడింది. అయితే ఇదంతా చాపకింద నీరులా సాగుతోంది. మళ్లీ రైతుల హడావుడి ఆరంభమైతే భూములన్నీ పచ్చదనంతో కళకళలాడతాయి. లేదంటే ఇలా బీళ్ళుగా కనిపిస్తాయి. అయితే రైతులంతా గ్రూపుగా ఏర్పడి సాగు చేస్తే మాత్రం ఈ ఏడాది పచ్చధనమే..

# వైకల్యాన్ని జయించి.. ఆటలో గెలిచింది..



హిమ కళ్యాణి

**నిడదవోలు :** దైవం చిన్నతనంలోనే చిన్నచూపు చూసి పోలియో రూపంలో అంగవైకల్యానికి గురైంది. అయితే అలాగని కుంగిపోలేదు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసింది. ఉన్నత విద్యతో పాటు వీల్‌చైర్ బాస్కెట్ బాల్ టోర్నమెంటులో పాల్గొని తన సత్తా చాటింది. నిడదవోలులోని లింగంపల్లికి చెందిన బండి గోపాలకృష్ణ, నాగమణి దంపతుల పెద్ద కుమార్తె బండి హిమ కళ్యాణి 10వ తరగతి వరకు తల్లిదండ్రుల సహకారంతో ఇంట్లోనే విద్యనభ్య సించింది. తరువాత మైసూర్‌లో జ్యూయలరీ డిజైనింగ్‌పై డిప్లమో పూర్తి చేశారు.అక్కడితో ఆగకుండా బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసి బెంగళూరులోని ఒక సంస్థలో డేటా ఎనలిస్ట్‌గా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వైజాగ్‌కు చెందిన సాయి పద్మ ఇచ్చిన స్ఫూర్తితో వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ క్రీడలో బండి హిమ కళ్యాణి శిక్షణ పొందారు. ప్రపంచ దేశాల నడుమ వరల్డ్ బాస్కెట్ బాల్ ఫెడరేషన్ జూలై 27 నుంచి 31వ తేది వరకు ఇండోనేషియాలో నిర్వహించిన మహిళా వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున తన ప్రతిభను ప్రదర్శించారు. కాంస్య పతకం సాధించి భారతదేశ కీర్తి పతాకను ఎగురవేశారు.ఈ టీమ్‌లో కర్ణాటక నుంచి హిమ కళ్యాణి, ఆంధ్రప్రదేశ్ విజయనగరం నుంచి సత్యవతి ఇద్దరే తెలుగు మహిళలు పాల్గొనడం విశేషం.

# కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

## మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు

5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు

6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

**7 - 10**
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు

8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు

9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు

10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు

11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు

12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు

13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు

14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు

15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు

16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు

17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు

18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు

19. **ప్రకటనలు:** అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
**సారాంశాలు:** 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు


20. **ప్రకటనలు:** ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
**సారాంశాలు:** 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు



**Panditi Meenakshi Pavan**
Senior Faculty


**Competitive Exams Special**

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14

22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

**23 - 25**
భిన్నమైనదాన్ని తెలపండి

23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

**26 - 30**
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు

27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D

28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA

29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C

30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు

32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey


33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు

34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు

35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N

36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P


(37-40)




పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను

41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?




ఎ) 5 బి) 6 సి) 3 డి) 1

42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) ఎ | 7) ఎ | 13) ఎ | 19) ఎ | 27) సి | 35) బి |
| 2) సి | 8) సి | 14) బి | 20) సి | 28) ఎ | 36) సి |
| 3) బి | 9) ఎ | 15) సి | 21) బి | 29) సి | 37) బి |
| 4) సి | 10) బి | 16) బి | 22) బి | 30) ఎ | 38) డి |
| 5) ఎ | 11) ఎ | 17) ఎ | 23) డి | 31) బి | 39) సి |
| 6) సి | 12) బి | 18) సి | 24) సి | 32) బి | 40) ఎ |
| | | | 25) బి | 33) సి | 41) బి |
| | | | 26) ఎ | 34) ఎ | 42) డి |

## ఉద్యోగాలు

### ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు : 57**
**విభాగాలవారీ ఖాళీలు:** అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
**వయసు:** ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
**అర్హత:** ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
**దరఖాస్తు ఫీజు:** రూ.500
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 21 నుంచి 24 వరకు
**వేదిక:** Office Chamber of the Director, IGIMS, Patna - 14
**వెబ్‌సైట్:** www.igims.org

### షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
**సీట్లు:** 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
**క్యాంపస్:** SCI' Maritime Training Institute, Powai, Mumbai
**కోర్సు ఫీజు:** రూ.4,50,000
**స్టయిపెండ్:** నెలకు రూ.15,000 ఇస్తారు
**అర్హత:** 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
**వయసు:** అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ టెస్ట్:** సెప్టెంబరు 9న
**ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు:** పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
**పరీక్ష కేంద్రాలు:** ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 23
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 25
**చిరునామా:** Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
**వెబ్‌సైట్:** www.shipindia.com/careers

# గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

## జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు


1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హోల్లీ సి) హాకోబెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిటాలిస్ సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ............
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్ సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ...........
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క డి) పైవన్నీ

## జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు సి) 200 - 300 సంవత్సరాలు డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101.5°F బి) 82° - 85°F సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా. సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా. సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ........
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) ఆకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం సి) ఉభయచరం డి) ఆకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330 సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296 సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్ సి) డెవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

| | |
|---|---|
| 1. ఉల్లి | ఎ. కొమ్ము |
| 2. బంగాళదుంప | బి. లశునం |
| 3. అల్లం | సి. దుంపకాండం |
| | డి. కందం |

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

| మొక్క | - క్రోమోజోముల సంఖ్య |
|---|---|
| 1. ఉల్లి | - 16 |
| 2. వరి | - 24 |
| 3. యాపిల్ | - 34 |

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

**సమాధానాలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 17) డి | 27) సి | 37) ఎ | 47) సి |
| 1) ఎ | 9) సి | 18) ఎ | 28) ఎ | 38) డి | 48) డి |
| 2) డి | 10) ఎ | 19) సి | 29) సి | 39) బి | 49) డి |
| 3) సి | 11) బి | 20) సి | 30) ఎ | 40) ఎ | 50) ఎ |
| 4) డి | 12) బి | 21) బి | 31) బి | 41) బి | 51) డి |
| 5) బి | 13) బి | 22) ఎ | 32) డి | 42) ఎ | 52) బి |
| 6) బి | 14) బి | 23) డి | 33) బి | 43) సి | 53) డి |
| 7) ఎ | 15) ఎ | 24) సి | 34) సి | 44) ఎ | 54) ఎ |
| 8) బి | 16) సి | 25) సి | 35) ఎ | 45) ఎ | 55) సి |
| | | 26) ఎ | 36) సి | 46) సి | |

## అడ్మిషన్స్

### ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఎ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
**ఆఫర్ చేస్తున్న కోర్సులు:** ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
**ప్రవేశం:** రాత పరీక్ష ద్వారా
**ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)**
**ప్రవేశం:** టిఎస్ఐసెట్-2017 ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 11, 2017
**రాత పరీక్ష తేదీ:** ఆగస్టు 13, 2017
**వెబ్‌సైట్:** http://www.ouadmissions.com/

### సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టొమెట్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
**వయసు:** 17-25 సంవత్సరాలు
**దరఖాస్తు:** సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 16, 2017
**చిరునామా:** సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
**పిన్:** 500028.

### బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
**సీట్ల సంఖ్య:** 30
**అర్హత:** 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
**వయసు:** 26 సంవత్సరాలు
**దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 21, 2017
**రాత పరీక్ష తేదీ:** సెప్టెంబర్ 3, 2017
**వెబ్‌సైట్:** http://www.barc.gov.in/

### జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
**సీట్ల సంఖ్య:** 20
**అర్హత:** 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1,000
**ప్రవేశం:** రాత పరీక్ష ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 10, 2017
**వెబ్‌సైట్:** http://jntuh.ac.in/admissions
**చిరునామా:** డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

## స్కాలర్‌షిప్

### రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన 'మెరిట్ స్కాలర్‌షిప్స్'నకు ప్రకటన విడుదల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాలలు/ శాన్‌స్క్రిట్ మహా విద్యాలయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
**విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 30
**అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 10
**వెబ్‌సైట్:** www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**కామవరపుకోట :** కామవరపుకోటలో సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నామని జంగారెడ్డిగూడెం డీఈ ఎ.రవికుమార్ తెలిపారు. బొర్రంపాలెం, ఉప్పలపాడు, బొర్రంపాలెం, జీలకర్రగూడెం, జలపావారిగూడెం, వెలగపాడు, తడికలపూడి, వీరిశెట్టిగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిపివేస్తామన్నారు.




కామవరపుకోటలో లలితా అమ్మవారికి అలంకరణ

చింతలపూడిలో తాంబూలం అందుకుంటున్న మహిళలు

ప్రజాసేవ



రైతుల అభివృద్ధి లక్ష్యంగా

## సేవలు అందిస్తున్నాం

**ఎస్ఆర్ఆర్ రామకృష్ణంరాజు**
**సహకార సంఘ అధ్యక్షుడు, జీలకర్రగూడెం**

"జీలకర్రగూడెం సహకార సంఘ కార్యాలయ పరిధిలోని గ్రామాల రైతుల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నాం. 600 టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్ నిర్మాణం చేపట్టాం. దీని ద్వారా రైతులకు పండించే వరి, మొక్కజొన్న, తదితర పంటలను నిల్వచేసుకునే వెసులుబాటు కలుగుతుంది. కార్యాలయ భవన నిర్మాణం చేపట్టాం. కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వారికి చెల్లించాల్సిన బకాయిలు నూరుశాతం చెల్లింపులు జరిపాం. ఖరీఫ్ సీజన్‌లో దాదాపు రూ. 20 లక్షల పంటరుణాలు రైతులకు అందజేశాం."

● కామవరపుకోట




బోస్ బొమ్మసెంటర్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకుల రాస్తారోకో

## టీడీపీ నాయకుల రాస్తారోకో

- జగన్ దిష్టిబొమ్మ దహనం
- సీఎంపై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

**చింతలపూడి :** సీఎం చంద్రబాబుపై ప్రతిపక్షనేత వైఎస్ జగన్ నంద్యాలలో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చింతలపూడిలో శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో జరిపి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, దారా వీరేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర సీఎంపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. సీఎంను నడిరోడ్డులో కాల్చినా పాపం లేదంటూ బహిరంగంగా వ్యాఖ్యానించడం చూస్తుంటే రాష్ట్రప్రజలకు, సామాన్యులకు ఏ విధమైన రక్షణ కల్పించగలరని ప్రశ్నించారు. జగన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మా నాయకుడిపై మరోసారి విమర్శలు చేస్తే పుట్టగతులు ఉండవంటూ శాపనార్థాలు పెట్టారు. దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకోలో సీహెచ్ సీతారామయ్య, తాళ్ళూరి చంద్రశేఖర్‌రెడ్డి, గడిది యేసు, బోడా నాభూషణం, గోల్కొండ సురేష్, యేసుపాదం పాల్గొన్నారు.

**జగన్ వ్యాఖ్యలు సహించరానివి :**

వైఎస్ జగన్ సీఎం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలపై టీడీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్, ఎం.ఈశ్వర్‌కుమార్, కె.శేషగిరి తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి పదవులో ఉన్న చంద్రబాబును నడిరోడ్డుపై నరికిన పాపం లేదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సహించరానివన్నారు. ఆయన మానసిక పరిస్థితి ఏమిటో ప్రజలకు అర్థం అవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెబుతారని పేర్కొన్నారు.

భక్తి శ్రద్ధలతో

## వరలక్ష్మి వ్రతాలు

### కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు

**చింతలపూడి :** చింతలపూడిలో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం పూజా కార్యక్రమాలు ఇంటింటా ఘనంగా జరిగాయి. ముఖ్యంగా మహిళలు ఉదయాన్నే పూజా కార్యక్రమాల కోసం పూజా మందిరాలను ప్రత్యేకంగా అలంకరణ చేసి లక్ష్మీదేవి వ్రత కథలను చదువుతూ పూజలు చేశారు. ముత్తైదువులకు తాంబూళం ఇచ్చి ఆచారాన్ని నిర్వహించారు. పలు దేవాలయాల్లోనూ అమ్మవారికి పూజలు జరిపారు.

**కామవరపు కోట మండలంలో..**

**కామవరపుకోట :** శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు వరలక్ష్మి వ్రతాలు జరుపుకున్నారు. కామవరపుకోట లలితా అమ్మవారి ఆలయంలో అర్చకస్వామి కొండబాబు ఆధ్వర్యంలో అభిషేకాలు, లలిత సహస్ర స్తోత్ర పారాయణ, కదంబ పుష్పార్చన కార్యక్రమాలకు భక్తులు హాజరయ్యారు. జీలకర్రగూడెం కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం, తడికలపూడి పార్వతీ మాతకు జరిగిన పూజలలో భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయించాలి

### పీహెచ్‌సీ వైద్యాధికారిణి సాహిత్య

**లింగపాలెం :** చిన్నారులకు ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని లింగపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి వి. సాహిత్య అన్నారు. శుక్రవారం తోచిలకరాయుడుపాలెం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలన్నారు. మీజిల్స్(తట్టు) ఒక ప్రాణాంతక వ్యాధి అని ఒక్కోసారి మరణానికి కూడా దారితీయవచ్చన్నారు. ఈటీకా వల్ల రెండు వ్యాధులకు కారణమైన వైరస్‌ను ఎదుర్కోవడానికి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరనాధికారులు జె.గోవిందరావు, నల్లా అప్పారావు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తోచిలకరాయుడుపాలెం స్కూల్లో చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారిణి సాహిత్య

### సంక్షిప్త సమాచారం..

**అర్జున అవార్డు ఎంపిక పట్ల హర్షం**

**చింతలపూడి :** విజయవాడకు చెందిన క్రీడాకారిణి జ్యోతి సురేఖను అర్జున అవార్డు ఎంపిక చేయడంపై బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టిఎం.కృష్ణమోహనరావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబంలో పుట్టిన సురేఖ అతిచిన్న వయస్సు నుంచి విలువిద్యలో పూర్తి శిక్షణతో ఈస్థాయికి చేరారన్నారు. ఆమె ప్రతిభను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేసిన బీజేపీ నాయకులు కె.హరిబాబు, గోకరాజు రంగరాజుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



### ● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ శనివారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

మల్లాయిగూడెం, పోతునూరు, శివపురం, కందుకూరు, చిన్నంపేట, దిద్దుపూడి, మల్లేశ్వరం, యండపల్లి, రాఘవాపురం, లింగగూడెం, కాంతంపాలెం, గణిజర్ల, రామవరం, వెంకటాపురం, వెంకటాద్రిగూడెం, ఎల్ఎన్‌పురం, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

| | |
|---|---|
| చింతలపూడి | : 98856 65001 |
| కామవరపుకోట | : 98662 37516 |
| లింగపాలెం | : 94413 89314 |

### ● సినిమాలు

**చింతలపూడి :**

| | |
|---|---|
| శ్రీరత్నమినీ | ఏజెంట్ భైరవ |
| శ్రీరత్న | గౌతమ్‌నంద |
| గౌరి | స్పైడర్‌మాన్ |
| శారదామినీ | నక్షత్రం |

## లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలి

### ఐఏఎస్ మూడో ర్యాంకర్ గోపాలకృష్ణ



విద్యార్థుల సదస్సులో మాట్లాడుతున్న గోపాలకృష్ణ

**చింతలపూడి :** విద్యార్థులు ఏ రంగంలో అయితే రాణిద్దామని అనుకుంటారో ఆ లక్ష్యాన్ని ఎంచుకుని తమ చదువులు సాగించాలని ఐఏఎస్‌లో మూడో ర్యాంకు సాధించిన రోనంకి గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. తనకు అధికారికంగా ప్రభుత్వం నుంచి ఐఏఎస్ గుర్తింపు వచ్చినట్టు తెలిపారు. ఇక్కడినుంచే నా ప్రయాణం మొదలవుతుందని, బడుగు, బలహీనవర్గాల జీవితాలను మెరుగుపరచడమే లక్ష్యం అన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్ళు దృష్టిలో పెట్టుకుని సేవలు అందిస్తానని తెలిపారు. సివిల్ సర్వీసులో దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉత్తమమైందన్నారు. విద్యార్థులకు సూచనలు ఇస్తూ రాష్ట్రంలో చదువుతూ తల్లిదండ్రులకు దూరంగా ఉందామన్న భావన కంటే గురువులే దైవంగా భావించి మంచి విలువలతో కూడిన విద్యను, ఏరంగంలో ఉన్నతి సాధించాలని లక్ష్యం పెట్టుకుంటారో దాని సాధనకు పట్టుదలతో నెరవేర్చుకోవాలన్నారు. ఏ సంబంధం లేని గురువులు విద్యార్థులను విజ్ఞానవంతులుగా చేస్తున్నారని అట్టి గురువులకు గౌరవం ఇవ్వాలన్నారు. మహాపురుషుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయాలన్నారు. అబ్దుల్ కలాం కలలు సాకారం చేసుకోవాలన్నారు. అహర్నిశలు కష్టపడాలన్నారు. ఈ హాస్టల్‌లో చదివే వారంతా సామాన్య కుటుంబాల నుంచి వచ్చినవారేనని, అందరూ ఐఏఎస్‌లు కాలేరని, కాని పట్టుదల మాత్రం ఉండాలన్నారు. అనంతరం ఆయనకు పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సదస్సులో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.డేవిడ్, రాజేష్, తాలూకా ఎన్‌జీవో అధ్యక్షుడు ఎస్కే అబ్రార్‌హుస్సేన్, పాఠశాల యాజమాన్యం, టీచర్లు పాల్గొన్నారు.

10 వేల 324 హెక్టార్లలో

## వరినాట్లు పూర్తి

### వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు బుజ్జిబాబు



**చింతలపూడి :** చింతలపూడి వ్యవసాయశాఖ సబ్ డివిజన్‌లోని నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 10,324 హెక్టార్లలో వరినాట్లు పూర్తయ్యాయని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు పీజీ బుజ్జిబాబు తెలిపారు. చింతలపూడి మండలంలో 5 వేల హెక్టార్లు, లింగపాలెం 220 హెక్టార్లు, కామవరపుకోట 1737 హెక్టార్లు, టి.నరసాపురం మండలంలో 1567 హెక్టార్లు నాట్లు వేశారన్నారు. నాట్లు వేసిన పొలాల వివరాలను ఈ-వ్యవసాయంలో నమోదు చేస్తామన్నారు. రైతులు కూడా తమ పొలాల వివరాలు సిబ్బందికి తెలియజేస్తే ప్రభుత్వం పథకాలు, ప్రకృతి వైపరీత్యాలప్పుడు ఉపయోగపడతాయన్నారు.

**కలుపు నివారణకు చర్యలు తీసుకోవాలి :**

వరి నాటిన రైతులు ఎకరాకు 12 కిలోల నత్రజని, 24 కిలోల బాస్వరం, 12 కిలోల పొటాష్, మిశ్రమ ఎరువును ప్రస్తుతం పొలాల్లో వినియోగించాలన్నారు. కలుపు నివారణ కోసం నాటిన 3 నుంచి ఐదురోజుల్లోపు ఎకరాకు నాలుగు కిలోల లుండాక్స్‌పవర్-టి గుళికలు 20 కిలోలు పొడి ఇసుకలో కలిపి పొలాల్లో చల్లితే గడ్డిజాతి మొలిచే అవకాశం లేదన్నారు. తొలి దశలో ఆశించే ఉల్లికోడు, కాండం తొలిచే పురుగు నివారణ కోసం ఎకరాకు 5 కిలోల క్లోరెట్ లేదా 10 కిలోల కార్గోఫురాన్ గుళికలను వేయాలని సూచించారు.

## 15వ రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్షలు

**పెదవేగి :** ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎంఆర్‌పీఎస్ చేస్తున్న నిరవదిక దీక్ష శుక్రవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు గొట్టేటి స్టాలిన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఎంఆర్‌పీఎస్ ఆందోళన కొనసాగుతూనే ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు అబ్బదాసరి శౌరి, నాగమల్లేశ్వరరావు, బాలస్వామి, విజయకుమార్, జయరాజు, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ



### రైతులు, బలహీన వర్గాల అభివృద్ధికి విరివిగా రుణాలు

**ధూళిపాల నాగేంద్రవరప్రసాద్, సొసైటీ అధ్యక్షుకుడు, పోతునూరు**

"పోతునూరుతోపాటు శివారుగ్రామాల రైతులకు ఎరువులు, ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా తాగునీటిని అందిస్తున్నాం. రుణమాఫీ ద్వారా 230 మంది రైతులకు రూ.36.68 లక్షల మేర రుణమాఫీ అందించాం. బీసీ కార్పొరేషన్ ద్వారా 82 మందికి ఒక రూ. కోటి 12 లక్షలు అందించాం. కాపు కార్పొరేషన్ ద్వారా 30 మందికిగాను రూ. 44 లక్షలు, చేపల రైతులకు రూ. 2 కోట్లు, దీర్ఘకాలిక రుణాలుగా 216 మందికిగాను రూ. 2.7 కోట్లు అందించాం. దీంతోపాటుగా ధాన్యం కొనుగోలు ద్వారా ఇప్పటివరకు సహకారసంఘం బ్యాంకుకు రూ. 1.54 కోట్లు కమిషన్ రూపంలో అందింది. రైతుల అభివృద్ధితోపాటు పోతునూరు, శివారు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం."

● దెందులూరు

# చివరి దశలో వరి నాట్లు...

● పెదవేగి మండలంలో మూడువేల హెక్టార్లలో పూర్తి



రహదారిపై పట్టె వేసి సొమ్ము అడుగుతున్న మహిళ

**పెదవేగి :** పెదవేగి మండలంలో వరినాట్లు చివరి దశకు చేరుకున్నాయి. మండలంలో మొత్తం సుమారు 3,200 హెక్టార్ల విస్తీర్ణంలో వరినాట్లు వేయడానికి అనువుగా పొలాలు సిద్ధం చేయగా, ఇప్పటికే 3వేల హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయని పెదవేగి మండల వ్యవసాయాధికారి ఎల్.శ్రీనివాసరాజు తెలిపారు. వరినాట్లకు అనువుగా తొలకరి వర్షాలు పడడంతో ఆశించిన రీతిలో రైతులు వరినాట్లు వేశారన్నారు. తొలకరి నెలరోజుల వ్యవధిలో సరాసరి వర్షపాతం 211 మిల్లీమీటర్లు కాగా, నెలలో 18రోజుల్లో 201 మిల్లీ మీటర్ల వర్షంపడిందని చెప్పారు. వరినాట్లు వేయడంతోపాటు వరిపొలంలో సరైన యాజమాన్య పద్ధతులను పాటించాల్సి ఉందని ఆయన రైతులకు సూచించారు. దీనికిగానూ తొలుత వరినాట్ల మధ్య బాటలు వేయడం ప్రధానమని, దీంతో చీడపీటలు, దోమలనుంచి పంటకు రక్షణ ఉంటుందని ఆయన సూచించారు. ఒకపక్క పొలంలో కూలీలు వరినాట్లు వేస్తుండగా ఒకరిద్దరు కూలీలు సమీపంలోని రహదారిపై పట్టె వేస్తూ పసుపు, కుంకుమలకు అంటూ రహదారిపై వేళ్ళే వారినుంచి సొమ్ములు వసూలు చేస్తున్నారు. రహదారిపై పట్టె వేసి, సొమ్ము వసూలు చేయడమనేది అనాదిగా వస్తున్న సంప్రదాయంగా పెద్దలు చెప్తున్నారు. ఈ విధంగా సొమ్ము వసూలు చేయడమనేది పూర్వం మరదలు వరుస అయ్యే వారు బావలకు వరినారు అడ్డుగా వేసి, పట్టేశామని, పసుపు, కుంకుమలకు సొమ్ములిచ్చి కదలాలని పట్టుపట్టేవారని, ఇది అనాదిగా వస్తున్న ఆచారంగా చెబుతారు. కాగా పట్టేశామనే పదమే నేడు పట్టె వేశాముగా మారి, సొమ్ములిచ్చి వెళ్ళండని కూలీలు రహదారిపై అడ్డుపడుతున్నారు. ఇలా వచ్చిన సొమ్ముతో పసుపు, కుంకుమ, గాజులు కొనుగోలు చేసుకుంటామని కూలీలు చెప్తుంటారు.

## పూర్తిస్థాయిలో ఓటర్ల నమోదు జరగాలి

**పెదపాడు :** అన్ని గ్రామాల్లోనూ ఓటరు నమోదు కార్యక్రమం నూరు శాతం పూర్తయ్యేలా చూడాలని, అందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని పెదపాడు తహసీల్దారు జీజేఎస్ కుమార్ అధికారులకు సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమంపై గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో 894 మంది కొత్తగా ఓటుహక్కును నమోదు చేసుకున్నారని, 11 మంది వేరే ప్రాంతానికి మార్పు, 114 ఈ ప్రాంతంలో ఓటు తొలగింపు కోసం, 24 మంది మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దారు కుమార్ చెప్పారు. ప్రభుత్వ నివేదికల ప్రకారం ఓటరుగా నమోదు కావలసిన వారిని గుర్తించేందుకు మండలంలో ఉన్న పలు కళాశాలల వద్ద ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి 18 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు గల వారి నుంచి ఓటరుగా దరఖాస్తులు స్వీకరించి వారి పేర్లు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు జీజేఎస్‌కుమార్

## గ్రామాల్లో శ్రావణ శోభ

**పెదపాడు :** శ్రావణ మాసంలో వచ్చే రెండో శుక్రవా రం జరుపుకునే వరలక్ష్మి దేవి పండుగను గ్రామ గ్రామాన అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు వరలక్ష్మి దేవి పూజలు నిర్వహించారు. వరలక్ష్మి దేవి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలు దేవాయాలు భక్తులతో కిటకిటలాడాయి.



అలంకరణలో శ్రీమహాలక్ష్మీ అమ్మవారు

### భక్తి,శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

**పెదవేగి:**మహిళలు ఎంతో ప్రాధాన్యం ఇచ్చే శ్రావణ శుక్రవారంరోజున మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మహిళలు ఉదయంనుంచే వరలక్ష్మి వత్రం జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుని, లక్ష్మీదేవిని ప్రత్యేకంగా పూజించారు. పులిహోర, బూరెలు, గారెలతో సహా నైవేద్యాన్ని సమర్పించి, పూజించారు. అనంతరం ముత్తైదువులకు తాంబూలం సమర్పించి, పూజను ముగించారు.

## నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు

**దెందులూరు :** ఎవరైనా సరే ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేయడంతోపాటు జైలుకు పంపిస్తామని దెందులూరు ఎస్‌ఐ నరహరిశెట్టి రామకిషోర్‌బాబు అన్నారు. శుక్రవారం 16వ నెంబరు జాతీయరహదారిపై కొవ్వలి అడ్డరోడ్డు, గుండుగొలను జంక్షన్, సత్యనారాయణపురం వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలు పాటించని, వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ కిషోర్‌బాబు మాట్లాడుతూ మండలంలో అక్కడక్కడా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని సమాచారం అందుతోందని వారిపై కేసులు నమోదు చేస్తామని, బెల్ట్‌షాపులకు అనుమతి లేదని తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలలు, హైస్కూళ్ళు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మద్యపానం, పేకాటలు నిర్వహిస్తున్నారని, వారిపై కఠినచర్యలు తీసుకుంటామని, ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల్లోకి అక్రమంగా ప్రవేశించి చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. వీటిపై సమాచారం ఉంటే 9440796654కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**తాళ్లమూడి (పెదపాడు) :** పెదపాడు మండలం తాళ్లమూడి వద్ద జాతీయ రహదారిని దాటుతున్న బిరుదుగడ్డ ప్రతాప్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతడికి గాయాలయ్యాయి. అతడిని చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



సహకార సంఘం ద్వారా రుణాలు అందిస్తున్న చిత్రం

## సహకార సంఘం రుణాలను లబ్ధిదారులు సక్రమంగా చెల్లించాలి

**దెందులూరు :** ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని తద్వారా అభివృద్ధి చెంది బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాన్ని సక్రమంగా చెల్లించాలని మరింతమందికి రుణం అందేలా చూడాలని టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు వెలమాటి మోహనకృష్ణ అన్నారు. శుక్రవారం పోతునూరు సహకారసంఘం బ్యాంకు పరిధిలో బీసీ కార్పొరేషన్ ద్వారా సహకార సంఘం అధ్యక్షుడు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్, కార్యదర్శి మాధవి ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ రుణాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోతునూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కోనేరు సురేష్‌బాబు, కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందరినీ ఆదుకునేందుకు బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలను అందిస్తోందని, రుణాలు తీసుకున్నవారు సక్రమంగా యూనిట్లను నెలకొల్పి, అభివృద్ధి చెంది అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేత డొక్కు వెంకటేశ్వరరావు, గండి రాజా, బొడ్డేటి వెంకన్న, తదితరులు ఉన్నారు.



అప్పనవీడులో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

## చిన్నారుల సంరక్షణకు ఎంఆర్‌టీకాలు

**అప్పనవీడు (పెదపాడు) :** 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు సంక్రమించే తట్టూ, రుబేలా వంటి వ్యాధుల నుంచి రక్షణకు ఎం.ఆర్.టీకా ఎంతగానో ఉపయోగపడుతుందని పెదపాడు మండలం అప్పనవీడు గ్రామ సర్పంచ్ కె.రంగమ్మ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అప్పనవీడులోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రంగమ్మ తల్లులనుద్దేశించి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి తన ముర్రిపాలను అందించాలని, మూఢ నమ్మకాలకు లోను కాకుండా తమ పిల్లలను కాపాడుకోవాలన్నారు. ముర్రిపాలు పాలు తాగిన పిల్లలో అధికంగా వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటుగా బిడ్డలో జ్ఞాపకశక్తి అధికంగా ఉంటుందని చెప్పారు. సెక్టారు సూపర్‌వైజర్ కె.ధనలక్ష్మి మాట్లాడుతూ వైద్యుల సలహాలను పాటించాలన్నారు.

## అప్పనవీడులో చోరీ.. కేసు నమోదు

**అప్పనవీడు (పెదపాడు) :** పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలోని గాంధీనగర్-1లో నివాసం ఉంటున్న చలమలశెట్టి దుర్గాప్రసాద్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు పెదపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ శుక్రవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చలమలశెట్టి దుర్గాప్రసాద్ హైదరాబాద్ వెళ్లి ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులకొట్టి ఇంట్లో ఉన్న బీరువాలో ఉన్న బంగారం, నగదును ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎస్ఎంసీ విద్యార్థులు

**పెదవేగి :**ఈనెల 25 నుంచి 28వ తేదీవరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే రాష్ట్రస్థాయి జట్టులో పెదవేగిలోని ఎస్ఎంసీ పాఠశాల విద్యార్థులు నలుగురు చోటు దక్కించుకున్నారు. జులై 29, 30 తేదీల్లో స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఎస్ఎంసీ ఉన్నతపాఠశాల విద్యార్థులు సీహెచ్.పవన్‌కుమార్, కె.రాహుల్. వి.తారకేష్, జి.సత్యవర్ధన్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీల్లో జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించింది. దీంతోపాటు ఎస్ఎంసీ విద్యార్థులు నలుగురు కూడా ఈ పోటీలో విశేషప్రతిభ కనబర్చడంతో జాతీయస్థాయిలో జరిగే రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.అవినాష్‌రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ అవినాష్‌రాజు


### హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633



## దారి కనుక్కోండి



## సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

## టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



# ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

### సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



### మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

## రంగులు వేయండి



## నవ్వుల్ నవ్వుల్



**తండ్రి :** ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
**బన్ను :** నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
**తండ్రి :** !!!!!!!!

=======

**టీచర్ :** టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
**చిన్ను :** అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

## చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ..........
2. ధుమరం ▸ ..........
3. చాతిమం ▸ ..........

## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ..........
2. FODO ▸ ..........
3. RPEO ▸ ..........

## బొమ్మ గీయండి



## మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

## ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

## జవాబులు

చెప్పగలరా? : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

## చుక్కలు కలపండి



# జగన్‌పై టీడీపీ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులన్నీ జగన్ దిష్టిబొమ్మలను దహనం చేశాయి. ప్రతిపక్ష నేత జగన్ ముఖ్యమంత్రినే నడిరోడ్డులో కాల్చి చంపండంటూ కోరడం అత్యంత దుర్మార్గం, ఆయన ఫ్యాక్షనిజానికి ఇదొక నిలువుటద్దమంటూ తెలుగుదేశం ఆగ్రహం ప్రదర్శించింది. రాష్ట్ర అభివృద్ధిని కోరుకోవాల్సింది పోయి సీఎం కుర్చీ మీదే కాంక్షతో జగన్ ఇష్టానుసారం నోరు పారేసుకుంటున్నారని గోపాలపురం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విమర్శించారు. తన నియోజకవర్గంలో జగన్ దిష్టిబొమ్మల దహనానికి సారథ్యం వహించారు. రాజకీయాల్లో అపార అనుభవం, పేదరికం పోవాలన్న సంకల్పంతో పనిచేస్తున్న సీఎంను ఏది పడితే అది మాట్లాడితే తెలుగుదేశం కార్యకర్తలు చూస్తూ ఊరుకోబోరని ఏలూరులో తెలుగుయువత అధ్యక్షుడు మాగంటి రాంజీ అన్నారు. పాతబస్టాండ్ సెంటర్‌లో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, చలన చిత్రాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అంబికా కృష్ణ, పలువురు కార్పొరేటర్లు, కార్యకర్తలతో కలిసి నిరసనకు దిగారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం సముచితంకాదని, జగన్ ఇంకా ఫ్యాక్షనిజం జాడల్లోనే నడుస్తున్నారని దుయ్యబట్టి.. జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పేదలకు సేవ చేయడం నేరమా.. రాష్ట్ర అభివృద్ధిని కోరడం ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన తప్పా.. 200 పింఛన్‌ను వెయ్యి రూపాయలకు పెంచి ఇంటికి పెద్ద కొడుకుగా అనార్థులను ఆదుకోవడం ఆయన చేసిన చెడ్డ పనా అంటూ ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రిని కీర్తించాల్సింది పోయి ఆయన పట్ల అనుచితంగా మాట్లాడతారా అంటూ జగన్‌పై నగర తెలుగుదేశం నేతలంతా నేరుగా విరుచుకుపడ్డారు. చింతలపూడిలో జగన్ దిష్టిబొమ్మను టీడీపీ కార్యకర్తలు దగ్ధం చేశారు. రాష్ట్రాభివృద్ధిని చూడలేక జగన్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. తణుకు మండలం రేలంగిలో నిరసన ప్రదర్శన చేశారు. జిల్లాలో ఒకవైపు సెక్షన్ 30 అమలులో ఉండడంతో చాలాచోట్ల సంయమనం పాటించారు. రాజకీయాలంటే పరిపక్వతలేని కారణంగానే ఇలా నోరు జారుడుకు జగన్‌లాంటి నేతలు సిద్ధపడుతున్నారని టీడీపీ నేత మండవ లక్ష్మణరావు అన్నారు. తాడేపల్లిగూడెంలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో వక్తలంతా జగన్ తీరుపై మండిపడ్డారు. జైలుకు వెళ్ళివచ్చిన వారే ఇపుడు ఉచ్చనీచాలు మరిచి రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చి చంపాలని పిలుపునివ్వడం అత్యంత దుర్మార్గమని జడ్పీ చైర్మన్ బాపిరాజు వ్యాఖ్యానించారు.

# పరగడ చెరువు పరులపరం

(మొదటి పేజీ తరువాయి)

కొంతమందికి పట్టాలు ఇవ్వగా, కొందరు పట్టాలు పొందిన వ్యక్తులు తమ ఇష్టానుసారం చెరువును పూడిక చేసి ఆక్రమణలు చేసుకున్నారు. ఇలా కాలక్రమంలో రెండు దశాబ్దాల కాలంలో చెరువు ఐదెకరాలు ఆక్రమణలకు గురైంది. ఇటీవల పురపాలక సంఘం డ్రెయినేజీ తవ్వకాలలో వచ్చిన మట్టితో చెరువు పూడిక జరుపుతున్నారు. ఇటీవల పరగడ చెరువు పరాయిల పాలవుతుందనే విమర్శలు పట్టణంలో గుప్పుమనడంతో రెవెన్యూ శాఖ జిల్లా అధికారులకు దీనిపై వివరణ ఇవ్వాల్సి వచ్చింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాస్తూ ఈ స్థలం పురపాలక సంఘానికే చెందినదని పేర్కొన్నారు. దీనితో చెరువును పురపాలక సంఘం స్వాధీనం చేసుకుని కాపాడాలని జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక పురపాలక సంఘానికి ఆదేశాలు వచ్చాయి. పరగడ చెరువులో గతంలో పట్టాలు పొందిన వ్యక్తులకు కేటాయించిన స్థలం మినహా మిగిలిన స్థలంపై సమగ్ర సర్వే నిర్వహించి, రూ.కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కొత్త రైతుకు రుణం

(మొదటి పేజీ తరువాయి)

బాగా వినియోగించుకునేందుకు వెళుతున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.700 కోట్లకుపైగా రైతులకు రుణాలుగా సహకార సంఘాలు అందించాయి. డీసీసీబీ, ఆప్కాబ్‌ల నుంచి మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రుణాలను ఇచ్చారు. ఈ ఏడాది ఆప్కాబ్ మరింత ప్రోత్సహించడంతో గత ఏడాదికంటే అదనంగా రైతులు రుణం పొందే అవకాశం ఉంది. గత నెల 31వ తేదీ వరకు రుణాలకు సంబంధించి బకాయిల వసూళ్లను వేగం చేశాయి. దీనితో సహకార సంఘాలంతా రద్దీగా నడిచాయి. తిరిగి ఇప్పుడు కొత్త రుణాలు మంజూరుకు సంబంధించి ఉత్తర్వులు వెలువడటంతో అర్హత కలిగిన రైతులందరికీ కొత్త అప్పులు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా సహకార బ్యాంకు ఇప్పటికే దీనికి సంబంధించిన అన్నిరకాల ఆదేశాలను జారీచేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం రూ.800 కోట్లకుపైగా రుణాలను సహకార సంఘాల ద్వారా రైతులు పొందే అవకాశాలు ఉన్నట్టు ఆయా పాలకవర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద రెండేళ్ల తరువాత సహకార సంఘాల్లో కొత్త రైతులకు కొత్త రుణాలు మంజూరు కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### పంటల బీమా పొడిగింపు

పంటల బీమా పథకానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఇది కూడా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మొన్నటి వరకు వెనుకడుగులో ఉన్న రైతులు ఇప్పుడు ఈ పథకంలో చేరేందుకు అవకాశం లభించింది.

సొసైటీ వద్ద రుణం పొందిన వారికి ఈ బీమాలో లబ్ధిదారుడి వాటా యథావిధిగా వెళ్లిపోతోంది. కాబట్టి ఇప్పుడు రైతులు పొడిగించిన బీమా పథకాన్ని వినియోగించుకుని, తద్వారా రుణాలు పొందడానికి మెరుగైన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# ఆటోల్లో పయనిస్తూ చోరీలు

**ముగ్గురు తెలగపాము మహిళల అరెస్టు - తూర్పు మండల డీఎస్పీ రమేష్‌బాబు**

**రాజమహేంద్రవరం సిటీ:** ఆటోల్లో పయనిస్తూ బంగారు వస్తువులు అపహరించుకుపోతున్న తెలగపాము వర్గానికి చెందిన ముగ్గురు మహిళలను, ఒక ఆటోడ్రైవర్‌ను బొమ్మూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం బొమ్మూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో తూర్పుమండల డీఎస్పీ రమేష్‌బాబు మాట్లాడారు. పశ్చిమ గోదావరి జిల్లా బ్రాహ్మణగూడేనికి చెందిన బోరా రాజరాజేశ్వరి, ఆమె అత్తతో కలిసి నిడదవోలులో ఏపీ05 టీఏఫ్ 1426 నెంబర్‌గల ఆటోలో రాజమహేంద్రవరం బయలుదేరారు. అప్పటికే ఆటోలో ముగ్గురు మహిళలు ఉన్నారని, ఈ ఆటోనుంచి ధవళేశ్వరం సాయిబాబా ఆలయంవద్ద రాజేశ్వరి, ఆమె అత్త దిగి అక్కడనుంచి పిడింగొయ్యి వారి బంధువుల ఇంటికి వెళ్లారని తెలిపారు. అక్కడికి వెళ్లాక రాజేశ్వరి హ్యాండ్‌బ్యాగ్ చూసుకోగా అందులో 8కాసుల బంగారు ఆభరణాలు కనిపించలేదని, దీంతో ఆమె బొమ్మూరు పోలీసులను ఆశ్రయించారని అన్నారు. సీఐ నాగమోహన్‌రెడ్డి కేసు నమోదు చేసి తన సిబ్బందితో దర్యాప్తు చేశారు. ఈనెల 1న రాజమహేంద్రవరంలోని కంబాలచెరువు సెంటర్ వద్ద చోరీ జరిగిన ఆటోను అదుపులోకి తీసుకుని డ్రైవర్‌ను విచారించారు. ఈ దొంగతనాన్ని ఆటోడ్రైవర్‌తో పాటు గోకవరం సమీపంలోని తెలగపామువర్గానికి చెందిన నాగళ్ల దుర్గ, కాకర్ల మరియమ్మ, కుమారి చేసినట్టు గుర్తించారు. ఈ నలుగురిని అరెస్టు చేసి వారినుంచి 8 కాసుల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ నాగమోహన్ రెడ్డి, ఎస్ఐ నాగబాబు, సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందిస్తారన్నారు.

# 31న ప్రపంచ సంచార జాతుల దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న వివిధ సంఘాల నాయకులు

**భీమవరంక్రైం :** ఈనెల 31వ తేదీన పాలకొల్లు పట్టణంలో ప్రపంచ సంచార జాతుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు, ఆ సభలను జయప్రదం చేయాలని సంచార రజాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంద్ర వీరన్న పిలుపునిచ్చారు. శుక్రవారం భీమవరం పట్టణంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ సంచార జాతుల కమిషన్ ప్రతిపాదించిన 12 శాతం ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జీవో 17ద్వారా ఏర్పాటు చేసిన ఎంబీసీ కార్పొరేషన్ నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా ఈ జాతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సందర్భంగా వేడుకల ఆహ్వాన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా గంటా వెంకన్నబాబు, కమిటీ సభ్యులుగా కోట రామకృష్ణ (యానాదుల), బోదనపు ప్రసాద్ (ఉప్పర), ముంగి గురవయ్య (పాముల), ప్రసాదుల శివ (బేడబుడగ జంగం), పెంద్ర శ్రీను (మందుల), అన్నపురెడ్డి మురళి (దొమ్మర)లను ఎన్నుకున్నారు. సంచారజాతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చింతపల్లి గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ కృష్ణయ్య

### ఆదర్శ పట్టణాలుగా తీర్చిదిద్దడమే

# ప్రభుత్వ ధ్యేయం

**స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ కృష్ణయ్య**

**(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)**

రాష్ట్రంలో అన్ని నగరాలను, పట్టణాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ కృష్ణయ్య తెలిపారు. ఏపీలోని అన్ని మునిసిపాలిటీల్లోను ఒక్కో వార్డును ఆదర్శ వార్డుగా ఎంపిక చేసినట్టు తెలిపారు. తాడేపల్లిగూడెంలో ఏడో వార్డును ఎంపిక చేశారు. ఈ వార్డులో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించే నిమిత్తం శుక్రవారం పట్టణానికి విచ్చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి రాష్ట్రానికి ఒక డాక్యుమెంట్‌గా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా కితాబునిచ్చారు. స్మార్ట్ వార్డుగా ఎంపికైన ప్రాంతానికే కాకుండా పట్టణం మొత్తంపై అభివృద్ధి కనిపిస్తోందన్నారు. పట్టణాలను, నగరాలను, కుటుంబాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ డవలప్‌మెంట్ ఫండ్ కింద 50 శాతం నిధులు సమకూర్చనుందని చెప్పారు. కేంద్రంలోను ఇండియా డవలప్‌మెంట్ ఫండ్ కింద 100శాతం నిధులు సమకూర్చనున్నట్టు స్పష్టం చేశారు. ఎన్ఆర్ఐలు ఇచ్చే నిధులతో అభివృద్ధి జరగనుందని తెలిపారు.

# పోలీసులకు వారాంతపు సెలవులు

**భీమవరంక్రైం :** ఎన్నాళ్ళ నుంచో వేచి చూస్తున్న పోలీసులు కల నెరవేరింది. నిత్యం విధులు నిర్వహిస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోలీసులకు మంచి రోజులువచ్చాయి. పోలీసుల బాధలను, వారి వేదనలను ఈ ఏడాది జూలై 20వ తేదీన ఆంధ్రజ్యోతి పత్రికలో వీకెండ్ లేదు.. విశ్రాంతి లేదు అనే కథనంతో అధికారులు స్పందించారు. గత నెల 25వ తేదీన జిల్లా ఎస్పీలకు డీజీపీ వారాంతపు సెలవులపై(వీక్లిఆఫ్) ఉత్తర్వులు ఇవ్వడంతో దానిని ఈనెల 3వ తేదీన ఆయా జిల్లా ఎస్పీలు అమలులోకి తీసుకువచ్చారు. జిల్లా ఎస్పీ ఎం రవిప్రకాష్ సివిల్, ఏఆర్ విభాగాల్లో పని చేసే పోలీసులకు ఈ వీక్లిఆఫ్‌లు వర్తించేలా ఆదేశాలు జారీచేశారు. దీంతో పోలీసుల్లో ఆనందాల వెల్లువ మొదలైంది. ఎన్నాళ్ళ నుంచో ఎదురుచూస్తున్నప్పటికీ కొత్తగా వచ్చిన ఎస్పీ రవిప్రకాష్ దయతో వీక్లిఆఫ్‌లు మంజూరయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. అయితే

### పోలీసుల్లో ఆనందాల వెల్లువ

జిల్లాలో గరగపర్రు, తుందుర్రు ఆందోళనలు, మరో పక్క కాపు నాయకుల పాదయాత్రలను అడ్డుకోవడానికి, విద్యార్థి సంఘాల ఆందోళనలు, ప్రతిపక్షాల నిరసనలు తదితర కారణాల వల్ల ప్రస్తుతం పోలీసులకు సెలవు దొరికే పరిస్థితి కనపడటం లేదు.

### మరణించిన పోలీసులకు సహాయనిధి

విధుల్లో మరణించిన పోలీసులకు ప్రతీనెల సేకరించిన ఫండ్ ద్వారా వెంటనే రూ.లక్ష చెల్లించేందుకు జిల్లా ఎస్పీ అనుమతులిచ్చారు. డికేజ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా మరణించిన పోలీస్ కుటుంబాలకు ఈ అవకాశం కలిగేలా వసతులు కల్పించారు. ప్రతీనెల జిల్లాలో ఒక్కొక్క పోలీస్ వద్ద నుండి రూ.50 ఫండ్‌ను వసూలు చేసి ఆ ఫండ్‌ను సేకరించిన వారు మరణించిన పోలీస్ కుటుంబాలకు వెంటనే రూ.లక్ష ను అందిస్తారన్నారు.

### ఎస్పీ రవిప్రకాష్‌కు కృతజ్ఞతలు

**కె.నాగరాజు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు**

ఎంతో కాలంగా సిబ్బంది ఎదురుచూస్తున్న వారాంతపు సెలవులను కొత్తగా వచ్చిన ఎస్పీ ఎం రవిప్రకాష్ అమలు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఎప్పటి నుండో ఎదురుచూస్తున్నప్పటికీ కొన్ని సంఘటనల వల్ల సెలవులు మంజూరు అవ్వడంలో ఆలస్యమైంది. అయితే ప్రస్తుతం ఎస్పీ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి పోలీస్ సిబ్బంది అవస్థలను మనస్సులో పెట్టుకుని ఆయన సెలవును ప్రకటించడం అభినందనీయం. ప్రతీ ఏడాది సుమారు 14మంది పోలీస్ సిబ్బంది విధుల్లో మరణించడం జరుగుతుంది. అయితే ప్రతీ పోలీస్ వద్ద నుండి నెలకు రూ.50లు చొప్పున వసూలు చేస్తున్న ఫండ్ కూడా రూ.14లక్షల వరకు వస్తుంది. ఈ ఫండ్ ద్వారా చాలా మంది పేద పోలీస్ కుటుంబాలకు ఎంతో ఆసరా ఉంటుంది.




గత నెల 20వ తేదీన ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమైన ఉద్యోగిస్వరం కథనం



# ప్రతి ఇంటా వరలక్ష్మి

వరాలిచ్చే వరలక్ష్మి వ్రతాన్ని జిల్లావ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామునే మహిళలు తలస్నానాలు చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలను వండి సమర్పించారు.



భీమవరంటౌన్: భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వత్రం చేసుకుంటున్న మహిళలు



ద్వారకాతిరుమల: కుంకుళ్లమ్మకు శాకాంబరి అలంకరణ



ఏలూరు : ప్రత్యేక అలంకరణలో అంబికా అమ్మవారు



తాడేపల్లిగూడెంలో బలుసులమ్మ



ఏలూరు : వ్రతం అనంతరం తోరం కట్టుకుంటున్న మహిళలు



భీమవరంలో మావుళ్లమ్మ ఆలయంలో భక్తులు



భీమవరం గునుపూడిలో కర్రి జయానంద్ నివాసంలో వరలక్ష్మి అమ్మవారి అలంకారం



ఏలూరు : వరలక్ష్మి వ్రతం గురించి కుమార్తెకు వివరిస్తున్న తల్లి

# గడువు దాటితే మళ్ళీ ఉద్యమం

**గరగపర్రు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఐదురోజులే గడువు**

**సీపీఎం, సీపీఐ హెచ్చరిక**

**భీమవరం అర్బన్ :** గరగపర్రు దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సీపీఐ రాష్ట్ర కార్యదరి కె.రామకృష్ణలు అన్నారు. గరగపర్రు దళితులు సాంఘిక బహిష్కరణకు గురై నాలుగు నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, దళిత నాయకులు, వివిధ నాయకుల ఆధ్వర్యంలో భీమవరంలోని లూథరన్ హైస్కూల్ ప్రాంగణంలో గరగపర్రు దళితులకు ఇచ్చిన హామీల అమలుకై సంఘీభావ సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. సమావేశంలో సీపీఎం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. దళితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో మరోమారు ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా చేపడతామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఎవరినీ పనికి పిలవకపోతే వారు ఎలా బతికేదన్నారు. ఐదు రోజుల్లో దళితులకు రావలసినవన్నీ రాకుంటే 13 జిల్లాల వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో వారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు సాగిస్తామని తెలిపారు.



సదస్సులో పాల్గొన్న దళితులు

న్యూడమోక్రసీ సీఐఎంయు రాష్ట్ర నాయకుడు సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు, డీహెచ్ అండ్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, పోలవరం నిర్వాసితుల సంఘ రాష్ట్ర కార్యదర్శి మంతెన సీతారాం, డేగా ప్రభాకర్, వెంకటేశ్వరరావు, నేతల రమేష్‌బాబు, గంటా సుందరకుమార్, బాలం వెంకటేశ్వరరావు, సంగెళ్ళ ప్రసాద్, విక్టర్‌బాబు, కళింగ లక్ష్మణరావు, న్యూటన్, బి.కళ్యాణి, ప్రభాకర్, ఎరిచర్ల రాజేష్, వైసీపీ నాయకులు కోడే యుగంధర్, తాతరాజు తదితరులు పాల్గొన్నారు.

## గరగపర్రు దళితుల డిమాండ్లు ఇవే..

గరగపర్రు గ్రామంలో దళితులు సాంఘిక బహిష్కరణకు గురవ్వడం పట్ల గ్రామ దళితులు ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లను వ్యక్తపరిచారు. ఆ డిమాండ్లలో భాగంగా వాటి నన్నింటిని ప్రభుత్వం అమలు చేయాలంటూ వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో తీర్మానం చేశాయి.గ్రామంలో వివాదానికి కారణమైన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రస్తుతం ఎక్కడైతే ఉందో అక్కడే ప్రారంభించాలి.దళితులకు సాగు చేసిన భూములను మళ్ళీ తిరిగి ఇప్పించాలి.వ్యవసాయ పనులకు, చేతి వృత్తిపనులకు, ఇతర పనులకు గ్రామ దళితులను పిలవాలి.వెలి బాధిత కుటుంబాలకు ఇస్తామన్న ఇంటింటికి రూ.లక్ష ను ప్రతీఒక్కరికి అందించాలి.రేషన్ డిపోను దళిత కాలనీలో ఏర్పాటు చేయాలి..స్థలాలు లేని దళితులకు పట్టాభూములను ఇప్పించాలి. దళితపేటల్లో రహదారులు, డ్రైయినేజీలు, మరుగుదొడ్లను నిర్మించాలి.దళితపేటలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. యాకోబు కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.



అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసిన గరగపర్రు దళితులు

## గరగపర్రు దళితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తా

**ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ**

**పాలకోడేరు :** గరగపర్రు దళితులకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామానికి చెందిన దళితులు శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి తమ బాధలను వ్యక్తం చేస్తూ వినతిపత్రాన్ని అందించారు. సీఎం మాట్లాడుతూ వారికి ఏమైతే హామీలు ఇచ్చామో వాటిని తప్పక అమలు పరుస్తామని, దళితులకు అండగా ఉండేందుకే మంత్రుల బృందం రెండు పర్యాయాలు పర్యటించిందని, అధైర్యపడవద్దని ముఖ్యమంత్రి చెప్పారని దళిత నాయకులు తెలిపారు. సీఎంని కలిసిన వారిలో రాష్ట్ర మంత్రులు నక్కా ఆనందబాబు, కారెం శివాజీ, జూపూడి ప్రభాకరరావు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్, గ్రామ దళిత నాయకుడు సిరింగల వెంకటరత్నం, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మసలయ్య తదితరులున్నారు.

## తుందుర్రు పార్కుపై అమీతుమీకి సిద్ధం

**భీమవరం రూరల్/నరసాపురం అర్బన్ :** తుందుర్రు ఆక్వా ఫ్యాక్టరీపై అమీతుమీ తేల్చుకుంటామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. తుందుర్రు, జొన్నలగరువు, కె. బేతపూడి గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇటీవల ఆక్వా పార్కుకు మెటీరియల్ తరలింపు సందర్భంగా అరెస్టయిన వారందరితో సమావేశమయ్యారు. పోలీసులు మహిళలను అరెస్టు చేసిన తీరు ఉద్యమకారులు మధుకు వివరించారు. దీనిపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఈనెల 23 నుంచి రాజకీయ పరిణామాలు తీవ్రంగా మారనున్నాయన్నారు. త్వరలో తుందుర్రులో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

**జగన్, పవన్‌లకు లేఖలు**

వైసీపీ నేత వైఎస్ జగన్, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇతర పార్టీల నేతలకు లేఖలు రాస్తామని మధు అన్నారు. అన్ని పార్టీల రాష్ట్రస్థాయి నేతలు తుందుర్రు పరిసర గ్రామాల్లో పర్యటించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారామ్, దడాల సుబ్బారావు, ఐద్వా నాయకురాలు పి. పూర్ణ, కళ్యాణి, జేఎన్‌వీ గోపాలన్, సముద్రాల వెంకటేశ్వరరావు, ఆరేటి సత్యవతి, ఆరేటి వాసు, సత్తిబాబు, కొత్తపల్లి విశ్వనాథం ముచ్చర్ల త్రిమూర్తులు, కవురు పెద్దిరాజు ఉన్నారు.



తుందుర్రులో ఓ ఇంటి వద్ద మహిళలతో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు

## పోడూరు ఎస్ఐగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

**పోడూరు :** పోడూరు ఎస్ఐగా కె.రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన రవీంద్రబాబు సస్పెండ్ అయ్యారు. అప్పటి నుంచి ఎస్ఐగా ఎవరినీ నియమించలేదు. ఇటీవల జరిగిన ఎస్ఐల బదిలీలో పాలకొల్లు ఎస్ఐగా పని చేస్తున్న కె.రామకృష్ణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. జూదాలు, పేకాటలు వంటి అసాంఘిక కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్మూలిస్తానన్నారు.

# జగన్ క్షమాపణ చెప్పాల్సిందే..

### ఆచంటలో టీడీపీ నాయకులు, కార్యకర్తల ధర్నా, రాస్తారోకో.. జగన్ దిష్టిబొమ్మ దహనం

**ఆచంట :** ప్రతిపక్ష నేత వైఎస్.జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆచంటలో నియోజకవర్గ స్థాయిలో శుక్రవారం కచేరీ సెంటర్‌లో టీడీపీ నాయకులు శుక్రవారం ధర్నా, రాస్తారోకో చేశారు.


ఆచంటలో కచేరీ సెంటర్‌లో ధర్నా చేస్తున్న టీడీపీ నేతలు

అనంతరం జగన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొని పలువురు నేతలు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత ప్రజల సంక్షేమం కోసం మాట్లాడాలే తప్ప ప్రజలను రెచ్చగొట్టే మాట్లాడడం జగన్‌కు దక్కుతుందన్నారు. జగన్ తన ఫ్యాక్షనిస్టు రూపం మరలా నంద్యాలలో జరిగిన సభలో వెల్లడైందన్నారు. ఒక ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపాలన్న జగన్ మాటలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సీఎంపై చేసిన వ్యాఖ్యలపై జగన్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక రాజకీయ పార్టీలో ఉండి సీఎంపై జగన్ ఇలా మాట్లాడడం దారుణమన్నారు. అనేక కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ సీఎంను విమర్శించే హక్కు లేదన్నారు. ఇప్పటికైనా జగన్ తన తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే సరైన బుద్ధి చెబుతారన్నారు. జగన్ తక్షణం క్షమాపణ చెప్పాలని, లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో ఎంపీపీ మేకా పద్మకుమారి, సర్పంచ్ బీరా తిరుపతమ్మ, జడ్పీటీసీ బండి రామారావు, బొక్కా నాగేశ్వరరావు, రొంగల రవికుమార్, ఆచంట, పెనుగొండ, మండల పార్టీ అధ్యక్షులు కేతా మీరయ్య, వెలిచేటి బాబురాజేంద్ర ప్రసాద్, గొడవర్తి శ్రీరాములు, తమ్మినీడి ప్రసాద్, గంధం వెంకటాజు, యేడిద శ్రీనివాస్, బేసే కోట సత్యనారాయణ, జక్కంశెట్టి సత్యనారాయణ, దొంగ నాగార్జున, కేతా సత్తిబాబు, బీరా నరసింహమూర్తితోపాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


ఆచంటలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

## ప్రజా సేవ



### ప్రజలకు రక్షిత మంచినీరు అందిస్తున్నాం

**గెద్దాడ భవానీప్రసాద్, సర్పంచ్, వద్దిపర్రు**

‘ గ్రామంలో రూ.47లక్షలు వ్యయంతో రెండు వాటర్ ట్యాంకులు నిర్మించి పైపులైన్ విస్తరణ పనులు పూర్తిచేసి ప్రజలకు రక్షిత మంచినీరు అందిస్తున్నాం. రూ.48లక్షలు వ్యయంతో గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించాం. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.40లక్షలు వ్యయంతో దళితవాడల్లో సిమెంట్ రోడ్లు నిర్మించనున్నాము. రూ.13లక్షలు వ్యయంతో పాఠశాల భవనాలు నిర్మించాం. ఏఎంసీ నిధులు రూ7లక్షలతో పుంతరోడ్లను గ్రావెల్ రోడ్లుగా నిర్మించాం. గ్రామంలో స్వచ్ఛ భారత్, ఎన్ఆర్‌జీఎస్ పథకం కింది 200వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. ’

● పోడూరు

# వరలక్ష్మీ మాతకు కుంకుమ పూజలు

**పోడూరు :** గుమ్మలూరు పార్వతీ సోమేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం దేవస్థానం చైర్మన్ నడింపల్లి రామభద్రరాజు రమావతి చేతుల మీదుగా సామూహిక వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజతో ప్రారంభించి వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. సుమారు 200మంది మహిళలు అమ్మవారి వ్రతం పూజలు నిర్వహించారు. వేదపండితులు పూజ్యం వెంకటసాయి శివాచార్యులు మంత్రోచ్ఛరణలతో అత్యంత ఘనంగా అమ్మవారికి వ్రతం పూజలు నిర్వహించారు. రామభద్రరాజు రమావతి దంపతులు అమ్మవారికి కలశ పూజ, ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. నడింపల్లి పాండురంగరాజు, రుద్రరాజు సుబ్రహ్మణ్యంరాజు, దేవస్థానం ఈవో డి.రామకృష్ణంరాజు, తదితరులు పూజా కార్యక్రమంలో సేవలందించారు.

**ఆచంట మండలంలో..** సిరి సంపదలు కలిగించే వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం మహిళలు, యువతలు భక్తి శ్రద్ధలతో వేడుకగా జరుపుకున్నారు. ఇంట్లో పూజలు అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న అమ్మవార్ల ఆలయాలకు వెళ్లి దర్శించుకున్నారు. దీంతో పలు అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దీంతో మండలంలో ఎక్కడ చూసినా వరలక్ష్మి వ్రత పూజల సందడి నెలకొంది.

**పెనుమంట్ర మండలంలో..** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం ఆయా గ్రామాల్లోని ఇళ్ల వద్ద మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం పూజలను చేసుకున్నారు. సాయంకాలం అమ్మవార్ల ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపారు. మార్టేరు, పెనుమంట్రలోని కనకదుర్గమ్మ ఆలయాలతోపాటు మండలంలోని పలు ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి.


గుమ్మలూరులో సామూహిక వరలక్ష్మి వ్రతం పూజలు

## ధనలక్ష్మిగా వాసవీ, మహిషాసురమర్ధని అమ్మవార్లు

**పెనుగొండ :** శ్రావణ శుక్రవారం వేళ అమ్మవార్లు ధనలక్ష్ములుగా దర్శనమిచ్చేసరికి భక్తులు తన్మయత్వం చెందారు. పెనుగొండ శ్రీనగరేశ్వర మహిషాసురమర్ధని శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఉదయం నుంచి అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవార్లకు కరెన్సీ నోట్లతో ధనలక్ష్మిగా అలంకరించారు. కార్యక్రమంలో ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, ప్రధాన అర్చకుడు కోట వెంకట సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



ధనలక్ష్మి అలంకరణలో మహిషాసురమర్ధిని, వాసవీ మాత

## ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌కు పెనుగొండ విద్యార్థినులు

**పెనుగొండ :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌లకు పెనుగొండ విద్యార్థినులు ఇద్దరు అర్హత సాధించి ఔరా అనిపించారు. పెనుగొండ ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివిన కోనాల లలిత, వేండ్ర అనూష ఈ ఘనత సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వీ రమణమూర్తి మాట్లాడుతూ పదో తరగతిలో కోనాల లలిత 986(98, 60), వేండ్ర అనూష 984(98, 40) మార్కులు సాధించడంతో వారికి ఈ అర్హత లభించిందన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కే.రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్ అభినందించారు.

## హలో .. ఆంధ్రజ్యోతి

**మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.**

| | |
|---|---|
| ఆచంట | : 99891 07578 |
| పెనుగొండ | : 94410 39222 |
| పెనుమంట్ర | : 72879 56822 |
| పోడూరు | : 9948713777 |

## గ్యాస్ ధర పెంచొద్దు: సీపీఎం


కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**పోడూరు :** పేదలకు సబ్సిడీతో వంట గ్యాస్ సరఫరా చేస్తామని ప్రచార్భాటాలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గ్యాస్ ధర పెంచడం దారుణమని పెంచిన గ్యాస్ ధర తక్షణమే ఉపసంహరించుకోవాలని పోడూరు మండల సీపీఎం కార్యదర్శి పిల్లి ప్రసాద్ ధ్వజమెత్తారు. పెంచిన గ్యాస్ ధరను వ్యతిరేకిస్తూ పోడూరులో సీపీఎం నాయకులు శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పుడు రూ.4లు పెంచిందని ఇలా నెల నెలా పెంచుతూ చివరకు వంట గ్యాస్‌కు సబ్సిడీ లేకుండా చేసి ప్రజల నెత్తిన భారం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. గ్యాస్ ధర పెంచితే మరింత ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పోడూరు ఉపసర్పంచ్ కడలి వెంకట రామారావు, సీపీఎం మండల నాయకులు మూడే మోజేష్, బూరాబత్తుల వెంకట్రావు, కడలి సూర్యారావు, మేకా శ్రీనివాసు, బొంతు సత్యనారాయణ, కె.సాయి, కె.సురేష్, వి.గంగాధర్, బి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎంఆర్ వ్యాక్సిన్లు

**ఆచంట :** ఎంఆర్ వ్యాక్సిన్‌ను మండలంలోని ప్రతీ పాఠశాలల్లో విద్యార్థులకు వేస్తున్నారు. ఈ వ్యాక్సిన్‌ను 9నెలలు నుంచి 15 సంవత్సరాల లోపు అందరూ తప్పనిసరిగా వేయించుకోవాలని ఇప్పటికే మండల వ్యాప్తంగా విస్త్రత ప్రచారం చేపట్టారు. ఉపాధ్యాయులు కూడా ఆయా పాఠశాలల దగ్గర ప్రతీ విద్యార్థికి ఈ వ్యాక్సిన్ వేయించేలా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారు. అవగాహన కల్పిస్తున్నారు. దీంతో మండలంలో ఎక్కడ చూసినా ఎంఆర్ వ్యాక్సిన్‌తో విద్యార్థుల సందడి నెలకొంది.


విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**ఆచంట :** ప్రభుత్వం ఉపాధి హామి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు పిల్లి ప్రసాద్ కోరారు. వ్యవసాయ కార్మికులకు సమస్యలపై ఈ నెల 9న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఆచంటలో వాల్ పోస్టర్‌ను పిల్లి ప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మూడు జోష్, కొండేటి సత్యం, కుక్కల రాజేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

## గరగపర్రు దళితులకు నిత్యావసరాలు

**పెనుమంట్ర :** గరగపర్రు దళితులకు మాలమహానాడు జిల్లా సమన్వయకర్త నన్నేటి పుష్పరాజ్ ఆధ్వర్యంలో ఆచంట నియోజకవర్గ మాలమహానాడు నాయకులు శుక్రవారం నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆచంట నుంచి నిత్యావసర వస్తువులతో 100 మోటారు బైక్‌లపై ర్యాలీగా బయలుదేరి మాలమహానాడు నాయకులు పెనుమంట్ర మీదుగా గరగపర్రు వెళ్ళారు. 100 ప్యాకెట్ల బియ్యం చపాతీ పిండి నిత్యావసర వస్తువులను దళిత కుటుంబాలకు అందజేశారు. మండల కార్యదర్శి రావి నాగరాజు చిలకపాటి రామకృష్ణ ఎ.రాజు, సాక సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.10వేలు విరాళం

**పెనుగొండ :** పెనుగొండలోని శ్రీనగరేశ్వరమహిషాసురమర్ధని శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న నిత్యాన్నదానంను అభినందిస్తూ రాజమండ్రికి చెందిన భక్తులు కే.సత్యనారాయణమూర్తి, సీతామహాలక్ష్మి దంపతులు శుక్రవారం రూ.10,011 విరాళంగా అందజేశారు. వీరికి ఈవో కే.జగన్మోహన్‌శ్రీనివాస్ అన్నదానం బాండ్, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

## సినిమా గైడ్

ఆచంట :

| | |
|---|---|
| కళ్యాణ చక్రవర్తి | గౌతమ్‌నందా |

వల్లూరు :

| | |
|---|---|
| విజయకృష్ణ | గౌతమ్‌నందా |

పెనుగొండ :

| | |
|---|---|
| వినర్వా | డీజే |



## విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోండి..

**డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తితే విద్యుత్ అధికారుల సెల్ నెంబర్లలో సంప్రదించి పరిష్కరించుకోండి..**

| | |
|---|---|
| టోల్‌ఫ్రీ నెం | 1912 |
| లోడ్ మోనటరింగ్ నెం | : 9493177632 |
| ఏడీఈ | : 9440812724, |
| ఏడీఈ కార్యాలయం | : 958816-222755 |
| భీమవరం డి1 ఏఏఈ | : 9440812780 |
| కార్యాలయం | : 958816-233233 |
| భీమవరం డి2 ఏఏఈ | : 9440812785 |
| కార్యాలయం | : 958816-223448 |
| భీమవరం డి3 ఏఏఈ | : 9440817661 |
| కార్యాలయం | : 958816-234511 |
| భీమవరం రూరల్ ఏఏఈ | : 9440812786 |
| కార్యాలయం | : 958816-233233 |
| భీమవరం డీఈఈ | : 9440812707 |
| వీరవాసరం ఏఈ | : 9440812792 |
| పాలకోడేరు ఏఈ | : 9440812783 |
| ఆకివీడు ఏడీఈ | :9440812725,9440812782 |
| ఉండి ఏడీఈ | : 9440812781 |
| కాళ్ళ ఏఏఈ | : 9440812784 |



పోగొట్టుకున్న పర్సు అందిస్తున్న పోలీసులు

## ఆటోలో పర్సు పోగొట్టుకున్న మహిళ

**సీసీ కెమెరాల సాయంతో కనుగొని అందజేసిన పోలీసులు**

**భీమవరంక్రైం :** ఇంటి నుంచి ప్రకాశం చౌక్‌కు వచ్చేందుకు ఆటో ఎక్కిన మహిళ పర్సు ఆటోలో వదిలి దిగిపోవడంతో పర్సు మాయమైంది. దీంతో వారు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భీమవరం టూటౌన్ చెందిన పచ్చమట్ల తిరుపతి వర్మ భార్య సునీత ఈనెల 3వ తేదీన ఇంటి నుంచి బయలుదేరి ఆటో ఎక్కింది. ఆటో దిగే సమయంలో ఆమె చేతిలో ఉన్న పర్సు ఆటోలో మరిచిపోయింది. ఆ పర్సులో సుమారు రెండున్నర కాసుల బంగారు తాడు, కాసున్నర నెక్లెస్, రూ.4,500 నగదు ఉన్నాయి. అయితే దీనిపై విచారణ చేసిన వన్‌టౌన్ పోలీసులు సీసీ కెమెరాల ద్వారా ఆటో నెంబర్‌ను కనుగొని శుక్రవారం సునీత భర్త తిరుపతివర్మకు అందించారు.

## సినిమా గైడ్

| | |
|---|---|
| **అన్నపూర్ణ** | **గౌతమ్‌నంద** |
| **పద్మాలయ కాంప్లెక్స్ :** | **వైశాఖం, శమంతకమణి** |
| **నటరాజ్** | **దువ్వాడ జగన్నాథమ్** |
| **కిషోర్ హబ్** | **ఫిదా, గౌతమ్‌నంద** |
| **విజయలక్ష్మి కాంప్లెక్స్ :** | **నిన్నుకోరి, దండుపాళ్యం-2** |
| **గీతా మల్టీప్లెక్స్ :** | **గౌతమ్‌నంద ఫిదా, శమంతకమణి, వైశాఖం, నిన్నుకోరి, వార్ ఆఫ్ దిప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, డన్‌కిర్క్** |



మావుళ్ళమ్మను దర్శించుకుంటున్న భక్తులు



లలితా పారాయణ చేస్తున్న మహిళలు

## ఘనంగా వరలక్ష్మీవ్రత పూజలు

**భీమవరంటౌన్ :** వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు.తమ ఇళ్ళలో ప్రత్యేకంగా అలంకారాలు చేసుకుని అమ్మవారి కలశాలను ఏర్పాటు చేసుకుని అమ్మవారి ప్రతిమలను ఉంచుకుని పూజలు చేసుకున్నారు. సంతాన సౌభాగ్యాలు కల్పించాలని కోరుతూ పూజలో ఉంచుకున్న తోరణాలను ఎడమ చేతికి కట్టుకున్నారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల సంఖ్య పెరగటంతో ఆలయం వద్ద రద్దీ ఏర్పాడింది. శ్రీరాంపురంలో శ్రీచక్రసహిత కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం పురస్కరించుకుని అర్చకులు బ్రహ్మజోశ్యుల ప్రసాద్,సుబ్బయ్య ఆధ్వర్యంలో అభిషేకాలు చేసారు. గునుపూడిలోని ఆదిలక్ష్మి అమ్మవారిని, పార్వతీ, అన్నపూర్ణా దేవిలను మహిళలు దర్శించుకుని పూజలు చేయించుకున్నారు.



శ్రీరాంపురంలో కనకదుర్గ అమ్మవారు

## విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలి

**నూతన టెక్నాలజీతో పేదరిక నిర్మూలనపై దృష్టి సారించాలి**

**డాక్టర్ జయప్రకాష్ నారాయణ**

**ఎస్ఆర్‌కెఆర్‌లో విద్యార్థులతో ముఖాముఖి**

**భీమవరం :** కొత్త టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా పేదరిక నిర్మూలనలో ముఖ్య పాత్ర పోషించాలి. ఈ టెక్నాలజీ దేశ అవసరాలను తీర్చే విధంగా ఉత్పత్తులు ముందుకు తీసుకురావాలి. ఇలా ఆ సంపదను ఉపయోగించుకుంటే మన దేశం ప్రపంచంలోనే ఆర్థిక ప్రగతిలో నిలబడుతుందని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్‌నారాయణ అన్నారు.భీమవరం వచ్చిన ఆయన శుక్రవారం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్ళారు. అక్కడ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలతో పాటు నేటి పరిస్థితులపై ఆయన స్పందించారు. విద్యార్థులు పట్టుదలతో ఉంటే ప్రతీఒక్కరూ విజయం సాధించగలరని చెప్పారు. ప్రస్తుతం రాజకీయాల జోలికి వెళ్ళకపోవడమే మంచిదని ఆయన హితవు పలికారు. విద్యార్థి ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని చెప్పారు. నేటి విద్యావిధానం సరిగా లేదని ఎనిమిదవ తరగతి విద్యార్థి కూడా స్పష్టంగా లెక్కలు చెప్పలేకపోతున్నారని చెప్పారు. ఏటా కోటి 30 లక్షల మంది ఉద్యోగాలకు బయటకు వస్తుంటే 70 శాతం మందికి ఉపాధి లభించడం లేదన్నారు. ప్రపంచం సాంకేతిక



జయప్రకాష్‌నారాయణకు జ్ఞాపిక అందజేస్తున్న ఎస్ఆర్‌కేఆర్ ళాశాల యాజమాన్యం

పరిజ్ఞానంలో ఎంతో వేగంగా మారుతుందన్నారు.నార్వే లాంటి చిన్న దేశాలలో బయోఫ్యూయల్ అందుబాటులోకి వచ్చి పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గుతున్నాయన్నారు. విద్య, ఆరోగ్యం అందరికి అందితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలను ప్రస్తావిస్తూ విద్యార్థులు ఐహబ్‌లో చేస్తున్న పరిశోధనలు విద్యాప్రగతికి విద్యార్థికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. పరిశోధనా విభాగం డీన్ డాక్టర్ పిఏ రామకృష్ణంరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యతో పాటు పరిశోధనలకు ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి పార్థసారధివర్మ, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న కమిషనర్ నరసింహారావు

## వ్యాపారస్తులు తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలి

**మునిసిపల్ కమిషనర్ నరసింహారావు**

**భీమవరం టౌన్ :** వ్యాపారస్తులు తప్పనిసరిగా షాపుల వద్ద డస్ట్ బిన్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు సూచించారు. శుక్రవారం మూడవ డివిజన్‌లో పారిశుధ్య పనులను పరిశీలించిన సందర్భంలో ఆయన మాట్లాడారు. షాపులోని చెత్తను బయట వెయ్యవద్దని డస్ట్‌బిన్‌లో ఉంచితే తమ కార్మికులు వచ్చి చెత్తను సేకరించుకుంటారని వివరించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇదే సందర్భంలో ఆ ప్రాంతంలో రోడ్డుపై చెత్త వేసిన ఇరువురు యజమానులకు 200 రూపాయలు చొప్పున జరిమానా విధించారు. అక్కడ నుంచి ఇందిరమ్మకాలనీలో పారిశుధ్యపనులను పరిశీలించారు. తదుపరి 4, 5 డివిజన్‌లల్లో పరిశుధ్యపనులను పరిశీలించారు. ప్రధాన రోడ్లను పూర్తిస్థాయిలో శుభ్రంగా ఉంచకపోవటంతో ఆయన శానటరీ ఇనస్పెక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఉదయాన్నే పనులను పూర్తి చేయించాలని చెబుతున్నా ఆస్థాయిలో జరగటం లేదన్నారు. ప్రధాన రోడ్లను ముందుగా పూర్తిస్థాయిలో బాగుచేయించాలన్నారు.



లే-అవుట్ పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ చినబాబు

## ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన చైర్మన్

**భీమవరంటౌన్ :** తాడేరు రోడ్డులోని 82 ఎకరాల్లో పేదలకు హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్‌లో నిర్మిస్తున్న 9,500 ఇళ్ళ స్థలాన్ని శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఇప్పటికే నిర్మాణానికి సంబంధించి టెండర్ దక్కించుకున్న ఎల్ అండ్‌టీ కంపెనీ ప్రతినిధులు పనులు చేపట్టడటంతో వారితో ఆయన మాట్లాడారు. లే-అవుట్ ద్వారా ఎక్కడ ఏఏ బ్లాక్‌లు నిర్మాణాలు చేస్తారు.. రోడ్లు ఏవిధంగా వస్తాయి.. తదితర అంశాలపై కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. ముఖ్యంగా మూడు కేటగిరీలకు సంబందించిన డెమో ప్లాట్‌లను నిర్మాణం ముందుగా చేపట్టాలని వారికి తెలిపారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ఈ డెమోలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. అక్కడ ఉన్న కొన్ని ఇబ్బందులను ఛైర్మన్ చినబాబు దృష్టికి ప్రతినిదులు తీసుకురాగా వాటిని పరిశీలించి పరిష్కరించే దిశ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామి ఇచ్చారు.



సారెతో వస్తున్న అర్చకులు, నందమూరి కుటుంబ సభ్యులు

## పార్వతీదేవికి శ్రావణ సారె

**భీమవరం టౌన్ :** శ్రావణ మాసం సందర్భంగా గునుపూడిలోని పంచారామ క్షేత్రంలోని సోమేశ్వర స్వామివారి దేవస్థానంలో పార్వతీ అమ్మవారికి శుక్రవారం,వరలక్ష్మి వత్రం సందర్భంగా శ్రావణ మాస సారె అందజేశారు. గునుపూడికి చెందిన మాజీ మునసబు నందమూరి ఉదయ భాస్కర మోహనరావు కుటుంబ సభ్యులు అమ్మవారికి సారె అందజేశారు. ముందుగా సారెతో అర్చకలు, నందమూరి కుటుంబ సభ్యులు మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు సోంబాబు, రామకృష్ణలు పూజలు చేసి సారె సమర్పించారు. కార్యక్రమంలో మోహనరావు కుమారులు నందమూరి మురళీ, నందమూరి బ్రహ్మజీ, నందమూరి సుధాకర్, ట్రస్టుబోర్డు ఛైర్మన్ వేగేశ్న రంగరాజు, ధర్మకర్తలు సాయిబాబా, నల్లంబేబీ, నాగసూరి మురళీ, యర్రాబాబు, వెంకటేశ్వరరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కట్నం వేధింపులపై ఫిర్యాదు

**భీమవరంక్రైం :** తన భర్త, అత్తమామలు, బంధువులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ 18వ వార్డుకు చెందిన కొల్లాబత్తుల చైతన్య వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. చైతన్యకు నరసాపురం రుస్తుంబాదుకు చెందిన కొల్లాబత్తుల సురేష్‌కుమార్‌తో 2015లో వివాహమైంది. వివాహ సమయంలో రూ.10 లక్షల కట్నం, 20కాసుల బంగారం, రూ.లక్ష ఆడపడుచు కట్నం ఇచ్చి ఘనంగా వివాహం చేశారు. అనంతరం సురేష్‌కుమార్ ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్ళారు. నరసాపురంలో అత్తవారి ఇంటి వద్ద ఉన్న చైతన్యను సురేష్‌కుమార్ కుటుంబసభ్యులు అదనపు కట్నం తీసుకురమ్మని శారీరకంగా, మానసికంగా వేధిస్తూ పుట్టింటికి పంపించారు. ఇదిలా ఉండగా సురేష్‌కుమార్ ఇటీవల ఇండియాకు వచ్చాడు. గత నెల 31వ తేదీన చైతన్య తరపు పెద్దలు కాపురానికి తీసుకువెళ్ళమని అతనిని కోరగా రూ.5లక్షలు ఇస్తే గాని తీసుకువెళ్ళనని, లేని పక్షంలో మరో పెళ్ళి చేసుకుంటానని చెప్పడంతో చైతన్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

## భీమవరం పట్టణం, మండలంలో విద్యుత్ అంతరాయం

**భీమవరంరూరల్ :** భీమవరం పట్టణం, మండల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో డీఈ టీవీఎస్‌ఆర్ మూర్తి శుక్రవారం తెలిపారు. 132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు భీమవరం పట్టణం, భీమవరం మండలంలోని 25 గ్రామాల్లోను విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. పాలకోడేరు మండలం గ్రామాల్లో కూడా ఇదే సమయంలో విద్యుత్ ఉండదని తెలిపారు.విద్యుత్ అంతరాయానికి గ్రామస్థులు, పట్టణవాసులు సహకరించాలని మూర్తి కోరారు.



### ప్రజా సేవ



## అభివృద్ధి పనులకు నిధుల మంజూరు లేదు..

మోగంటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ-2, వీరవాసరం

ప్రతిపక్ష ఎంపీటీసీ సభ్యుడిగా ఎన్నిక య్యాను. గడిచిన మూడేళ్ళ కాలంలో సుమారు రూ.20 లక్షలతో రహదా రులు, డ్రైయినేజీ నిర్మాణానికి ప్రతి పాదనలు ఇచ్చాను. ఇప్పటి వరకు ఒక్క రహదారి గాని, డ్రైయినేజీ నిర్మాణానికి గాని నిధులు మంజూరు కాలేదు. రూ.5 లక్షలతో వీరవాసరం- వడ్డిగూడెం రహదారిని చేర్చి వినా యకుడిని గుడి నుంచి వేసే సీసీ రహదారికి ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. త్వరలో పనులు చేపడ తారు. అలాగే వీరవాసరం పెదదళిత పేట శ్మశాన వాటికకు సీసీ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు ఇచ్చాం. నిధులు ఉన్నా ఆమోదం లభించ లేదు. నా పరిధిలో వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయించగలిగాను. నిధులు ఇస్తే అభివృద్ధికి సంబంధించి చేసిన ప్రతిపాదనలకు పనులు చేయగలను.

● వీరవాసరం

## ఘనంగా ప్రారంభించారు.. వ్యర్థంగా వదిలేశారు..

### మత్స్యపురిలో ముందుకు సాగని ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ ప్లాంట్

ప్రజా సమస్య



అసంపూర్తిగా మిగిలిన సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్డు

**వీరవాసరం :** గ్రామంలో పేరుకుపోయిన తడి, పొడి చెత్తలను, ఇతర వ్యర్థాలను డంపింగ్‌యార్డుకు చేర్చి గ్రామా న్ని పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచాలని ఆ గ్రామపంచా యతీ తలంచింది. దీని కోసం ఆక్రమణల చెరలో ఉన్న పంచాయతీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. 25 సెంట్లు స్థలా న్ని డంపింగ్‌యార్డు గాను, ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రంగా తీర్చిదిద్దాలని భావించింది. దీని కోసం ఉపాధి హామీ పథకం నుంచి నిధులు కూడా మంజూరు చేయిం చింది. ఘనంగా ప్రజాప్రతినిధులతో శంకుస్థాపన చేయిం చింది. చివరకు నిర్మాణం ప్రారంభించినా పూర్తి చేయడంలో తీవ్రజాప్యం జరుగుతోంది. చివరకు నిర్మాణాన్ని వదిలివేసే స్థితికి చేర్చింది. ఘనంగా ప్రారంభమై ఘనవ్యర్థంగా వది లేసే స్థితికి చేరింది. ఇది మత్స్యపురి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయతలపెట్టిన సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ సెంటర్ పరిస్థితి. సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ కోసం రూ.9 లక్షలు ఉపాధి హామీ పథకం నిధుల నుంచి కేటాయించారు. మత్స్య పురి గ్రామంలో ఉన్న చెత్త మొత్తం సేకరించి దానిని గ్రామం చివరనున్న డంపింగ్ యార్డుకు తరలించేందుకు సకల సన్నాహాలు చేశారు. సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ షెడ్డు నిర్మాణ బాధ్య తలను గుత్తేదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో పంచాయతీయే స్వయంగా నిర్మించే యోచనలో దిగింది. అంతకంటే ముందు గ్రామంలో చెత్త సేకరణకు సంబం ధించి ప్రత్యేకంగా ఓ ట్రాక్టర్ కం ట్రైలర్ కొనుగోలు చేసింది. డంపింగ్‌యార్డు స్థలంలో ఘన వ్యర్థాల నిర్వహణకు సంబం ధించి షెడ్డు ఏర్పాటుకు పునాదులు వేశారు. పిల్లర్లు వేశారు. పైన సిమ్మెంట్ రేకులు వేసి షెడ్డు తయారు చేయాల్సి ఉంది. ఆ స్థానంలో కలపతో షెడ్డు నిర్మించాలని ప్రతిపాదనలు చేసి కలపను కొని నిర్మాణ ప్రదేశంలో ఉంచారు. అయితే దురదృష్టవశాత్తు ఇది దగ్ధమైంది. షెడ్డు నిర్మాణానికి సంబం ధించిన చేసిన ప్రతిపాదనలకు నిర్మాణంలో, ఆచరణకు సంబంధం లేకపోవడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగలే దని సమాచారం. సుమారు షెడ్డు నిర్మాణానికి సంబంధించి స్థలం పూడిక, నిర్మాణ పనులు, పైకప్పు కోసం రూ.2 లక్షలు వ్యయం చేశారు. సాంకేతికపరంగా దీనికి రూ.లక్ష కూడా మంజూరు కాకపోవడంతో పంచాయతీ కూడా నిర్మాణ బాధ్యతల నుంచి పక్కకు తొలగింది.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## బ్రౌనింగ్ కళాశాలలో వనం-మనం

**భీమవరం ఎడ్యుకేషన్ :** పర్యావరణాన్ని కాపాడుకోవా లంటే మొక్కల పెంపకం తప్పనిసరి అని బ్రౌనింగ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ ఏలీషా అన్నారు. బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో కార్లిన్ తెలుగు శిక్షణ కేంద్రం విద్యార్థులతో ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సలహా సంఘ సభ్యుడు చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో శుక్రవారం వనం-మనం నిర్వహించారు. ఏలీషా మాట్లాడుతూ మొక్కలు నాటడంలో, నాటించడంలోనూ విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. పచ్చదనం రానురాను తగ్గుతుందని, దాని వల్ల కాలుష్యం పెరిగి అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉందన్నారు. రహదారులు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని, అన్నారు. మొక్కలు నాటడం ప్రతీఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అనంతరం మునిసిపాలిటీ ద్వారా అందించిన మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ముందుగా మొక్కలు నాటాలంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పర్యావ రణాన్ని కాపాడుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్లిన్ తెలుగు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాయకుదురులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ వాలంటీర్లు

## తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి

**రాయకుదురు (వీరవాసరం) :** బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఇచ్చేది తల్లిపాలేనని, తల్లిపాలు బిడ్డకు రెండు సంవత్స రాల వరకు కొనసాగిస్తే బిడ్డ ఆరోగ్యం పూర్తిస్థాయిలో ఉంటుందని, ప్రతీ తల్లి ఇది గుర్తించాలని అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కల్పించారు. శుక్రవారం మండలం లోని రాయకుదురు, వీరవాసరం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిం చారు. పుట్టిన బిడ్డకు గంటలోపు మొదటగా ప్రసవించే ముర్రు పాలు పట్టాలని, ఇవి శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని కలిగి స్తాయని తెలియచేశారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్‌లు విప్పర్తి సౌదామణి, పీతల విక్టోరియామహారాణి, సూపర్‌వైజర్లు ఎన్ కమల, హసీనా, అంగన్‌వాడీ వాలంటీర్లు ఈ లక్ష్మీప్రసన్న, రోజాపార్వతి, అన్నపూర్ణ, జగదాంబ, గౌరీపా ర్వతి, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ విధానం మన దేశంలో పనిచేయదు

### పౌరహక్కుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నంబూరి శ్రీమన్నారాయణ



**భీమవరం అర్బన్:** జీఎస్టీ వల్ల ప్రజలపై మోయలేని భారం పడిందని ప్రత్యక్షంగా పన్నులను ప్రజలపైన వేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నంబూరి శ్రీమన్నారాయణ అన్నారు. గరగపర్రు, దేవరపల్లి, ఆగిరిపల్లి దళితుల భీమవరం సంఘీభావ సద స్సుకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బహుళ జాతులు, సంస్కృతులు భిన్నమైన భౌగోళిక ప్రాంతాలు ఉన్న భారత దే శంలో ఒకే దేశం ఒకే పన్ను విధానం పనికిరాదన్నారు. ఇతర దేశాలలో జీఎస్టీ ఫైయిల్ అయిందన్నారు. జీఎస్టీ విధానాన్ని పౌరహక్కుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలి పారు.గరగపర్రు, దేవరపల్లి, ఆగిరిపల్లి దళితులకు న్యాయం జరగకపోతే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే దళితులకు న్యాయం చెయ్యాలన్నారు.

## గ్రామాల్లో వరలక్ష్మీవ్రత పూజలు

**భీమవరంరూరల్ :** గ్రామాల్లో శ్రావణమాస శుక్రవారం పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో వారి నివా సాల్లోనే పూజలను చేశారు. గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ అర్చ కులు నిర్వహించారు. స్వామివార్లను, అమ్మవార్లను దర్శించు కోవడానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను కూడా అందించారు. సాయంత్రం భజనలు చేశారు.



కేక్ కట్ చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్మ

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్మ పుట్టినరోజు వేడుకలు

**భీమవరంటౌన్ :** బీజేపీ జిల్లా అధ్యక్షుడు, 4వ వార్డు కౌన్సి లర్ భూపతి రాజు శ్రీనివాసవర్మ పుట్టిన రోజు వేడుకలను శుక్ర వారం నాడు నర్సయ్య అగ్రహారంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు గంటా త్రిమూర్తులు, అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వర్మ జాతీయస్థాయిలో పదవు లను అలంకరించాలన్నారు. షేక్ ఖాసీం, చెరుకువాడ రంగ సాయి, అల్లు శ్రీనివాస్, పెనల వెంకటేశ్వరరావు, కపురు కృష్ణా రావు, ఈపి శేషు, యలమంచిలి శివాజీ, విన్నకోట వినాయక బాబు, తిప్పా ముత్యం పాల్గొన్నారు. ఈ బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు విద్యాసామాగ్రిని, మిఠాయిలను పంపిణీ చేశారు



పింఛన్లు పొందిన వారితో బాలేపల్లి సర్పంచ్ మేడిచర్ల శ్రీను

## పింఛన్లతో వృద్ధులకు భరోసా

**బాలేపల్లి (వీరవాసరం) :** ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధు లకు పూర్తిస్థాయిలో భరోసాను ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఐదు రెట్లు పింఛన్లు పెంచి 50 కుటుంబాల వృద్ధులకు భరో సాగా నిలిచిందని బాలేపల్లి సర్పంచ్ మేడిచర్ల వెంకటేశ్వరరా వు అన్నారు. శుక్రవారం బాలేపల్లి గ్రామానికి కొత్తగా మంజూ రైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో 90 శాతం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరయ్యాయని, మరో 10 శాతం మంది దరఖాస్తుదారు లుగా మిగిలారని, తదుపరి క్రమంలో వీరికి కూడా పింఛన్లు అందజేశాలా కృషి చేస్తామని సర్పంచ్ వారికి హామీ ఇచ్చారు.

## ఎన్నాళ్ళయినా ఈ రహదారి ఇంతేనా..!

### దిరుసుమర్రు రహదారిపై ప్రయాణం నరకం

**భీమవరంరూరల్ :** దిరుసుమర్రు నుంచి పెదగరువు వెళ్ళే రహదారి గోతులతో మరీ అధ్వానంగా తయారవడంతో వాహన దారులు, ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. వర్షం కురి సినప్పుడైతే రహదారిపై ఏర్పడిన అడుగులోతు గోతుల్లో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ప్రయాణం ప్రమాదభరి తంగా మారుతుందని చెబుతున్నారు. దాదాపుగా 5.6 కిలోమీ టర్లు ఇదే విధంగా రహదారి ఉండటంతో ప్రయాణపు ఇక్కట్లు తప్పడం లేదని గ్రామవాసులు చెబుతున్నారు.వాహనాలు మర మ్మతులకు గురవుతున్నాయని వాపోతున్నారు.అధికారులు రహ దారి అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.



దిరుసుమర్రు రహదారి అధ్వానంగా ఉన్న దృశ్యం

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

| | |
|---|---|
| భీమవరం : | 99854 11550 |
| ,, రూరల్ : | 94414 48581 |
| ,, టౌన్ : | 94406 25154 |
| ,, క్రైం : | 98665 93356 |
| ,, అర్బన్ : | 99481 40404 |
| వీరవాసరం : | 98667 41833 |

### సినిమా గైడ్ :

వీరవాసరం :
వీరహనుమాన్ గౌతమ్‌నంద
రామకృష్ణ (కొణితివాడ) ఫిదా

## వికలాంగుల సేవాశ్రమంలో అన్నదానం

**దేవరపల్లి :** నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామానికి చెందిన బండి వెంకటరామారావు ఆధ్వర్యంలో శుక్రవారం గొల్లగూడెం భారతి వికలాంగ సేవాశ్రమం వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు.కరుటూరి శేషారత్నం జ్ఞాపకార్థం ఈకార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో వికలాంగ సేవాశ్రమం వ్యవస్థాపకుడు కాగిత భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.



వస్త్రాల పంపిణీని చేపడుతున్న దృశ్యం

## ప్రజా సేవ



### ఉప్పరగూడెం గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**కె.ప్రసాద్ బాబు, ఎంపీటీసీ, గోపాలపురం**

"మూడేళ్లలో ఉప్పరగూడెంలో సీసీ రోడ్లు వేయించాం.. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశాం. తాగునీటి సమస్య లేకుండా బోర్లు, పైపులైన్లు నిర్మించాం. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మరుగు దొడ్డి ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ఎన్టీఆర్ గృహ కల్పలో భాగంగా అర్హులైన వారికి పక్కా ఇళ్లు నిర్మించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేశాం. రానున్న రెండేళ్లలో ఉప్పరగూడెంను మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరం.."

● గోపాలపురం



**నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల**

| నిన్నటి ధర | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| ఒక కేజీ | 8.00 | 12.00 |
| 50 కేజీల బస్తా.. | | |
| | 400 | 600 |



**సినిమా గైడ్**

| | |
|---|---|
| దేవరపల్లి : | |
| వెంకటేశ్వర | గౌతమనంద |
| త్రినాథ్ | ఫిదా |
| రామనాథ్ | గౌతమనంద |
| యర్నగూడెం : | |
| నల్లజర్ల : | |
| శ్రీనివాస | గౌతమనంద |
| అనంతపల్లి : | |
| అన్నపూర్ణ | గౌతమనంద |

# జగన్ సైకోలా వ్యవహరిస్తున్నారు..

### ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**దేవరపల్లి :** వైసీపీ అధినేత జగన్‌కు పిచ్చిపట్టి సైకోలా ప్రవర్తిస్తున్నాడని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం సాయంత్రం దేవరపల్లి ఎన్టీఆర్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. సీఎం చంద్రబాబును కాల్చి చంపుతానని వ్యాఖ్యలకు నిరసనగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వైసీపీ శ్రేణులు బలవంతంగా అయినా జగన్‌ను మెంటల్ ఆస్పత్రిలో చేర్పించాలంటూ ఎమ్మెల్యే హితవు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రినే కాల్చి వేస్తానన్న జగన్‌కు ప్రజలంటే ఇక విలువ ఉంటుందా అని అన్నారు. జైలు జీవితం గడపడం వల్లే జగన్ మానసికంగా దెబ్బతిన్నారని విమర్శించారు. వైసీపీ సోదరులంతా కలిసి జగన్‌ను తొలగించి మరో మంచివ్యక్తిని ప్రతిపక్ష నేతగా ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కొయ్యలమూడి చిన్నబాబు, ఏఎంసీ చైర్మన్ ముళ్లపూడి వెంకట్రావు, ఎంపీపీలు శ్రీకాకుళపు వెంకట నర్సింహారావు, వడ్లమూడి ఈశ్వర భానుప్రసాద్, జమ్ముల సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు అనిశెట్టి ప్రభాకరరావు, పార్టీ మండల కార్యదర్శి రవికుమార్, గద్దే సుబ్రహ్మణ్యం, బొల్లిన బాబి, చింతా దాసు, శ్రీనివాసరావు, ఓరుగంటి లక్ష్మీపతిరాజు, సుంకర దుర్గారావు పాల్గొన్నారు.



దేవరపల్లిలో జగన్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న నాయకులు

**నల్లజర్ల మండలంలో :** సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూచిపూడి ఉదయ భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం నంద్యాలలో జగన్ వ్యాఖ్యలకు శుక్రవారం దూబచర్లలో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రిని అగౌరవపర్చిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈడే శ్రీను, ఉంగుటూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ కూసంపూడి వెంకటేశ్వరరావు, తాతిన సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆలయాల్లో శ్రావణమాసం పూజలు

**ద్వారకా తిరుమల :** కుంకుళ్లమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. పండ్లు, కూరగాయలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు పాల్గొన్నారు. మూడ్రోజుల పాటు అమ్మవారు శాకాంబరిగా దర్శనమిస్తారని ఆలయ ప్రధానార్చకుడు భైరవస్వామి తెలిపారు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం కావడంతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తెల్లవారు జామునే మహిళలు తలస్నానం చేసి నివాసాల్లో కలశాలను ఏర్పాటు చేసుకుని వరలక్ష్మీవ్రతం జరుపుకున్నారు.

**గోపాలపురం మండలంలో :** వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి. ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. పూజాకార్యక్రమాల్లో మహిళలు భారీగా పాల్గొన్నారు.

**దేవరపల్లి మండలంలో :** వరలక్ష్మి వత్రం సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. దేవరపల్లి కనకదుర్గమ్మ ఆలయం,శివాలయంలోని ఉమాదేవి విగ్రహం వద్ద, కడియాలమ్మ ఆలయం వద్ద, గౌరీపట్నం కనకదుర్గమ్మ ఆలయం వద్ద వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పలువురు మహిళలు తమ గృహాల వద్ద వరలక్ష్మి వత్రం చేసుకుని నైవేద్యాలను సమర్పించుకున్నారు. ఆయా ఆలయాల వద్ద మహిళలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

# రోగులకు మెరుగైన సేవలందించాలి

**గోపాలపురం :** వైద్యులు సకాలంలో విధులకు హాజరై రోగులకు మెరుగైన సేవలందించాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యేష్ఠ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రోగులకు వైద్యులు అంకిత భావంతో సేవలందించాలన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రి సిబ్బంది రోగుల పట్ల సహనం పాటించాలన్నారు. వైద్య విధానపరిషత్ ఆధ్వర్యంలో రూ.1.25 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించేందుకు తాను కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆస్పత్రి పరిసరాలను, పారిశుధ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూరెడ్డి బంగారయ్య, ఐ.శోభారాణి, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆస్పత్రి అభివృద్ధి కమిటీ

## తల్లిపాలపై అవగాహన ర్యాలీ

**నల్లజర్ల :** బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నయోమి రాణి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆవపాడులో తల్లిపాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డలో వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. తల్లిపాల విశిష్టత ప్రతిఒక్కరికీ తెలియజెప్పాలన్నారు. ఆరోగ్య వంతమైన సమాజం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉదయ భాను, కళావతి, గౌరీశంకర్ పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

## నేటి నుంచి పవిత్రోత్సవాలు

**ద్వారకా తిరుమల :** వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ఈ నెల 5 నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. పవిత్రోత్సవాల్లో శ్రీవారికి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలు జరుపుతామని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ద్వారకా తిరుమల :** కోడిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖాధికారులు తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని విద్యుత్ శాఖాధికారులు కోరారు.

## అనంతపల్లి ఎస్‌ఐగా చంద్రశేఖర్



**నల్లజర్ల :** అనంతపల్లి ఎస్‌ఐగా వర్రె చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉంగుటూరు, తాడేపల్లిగూడెం రూరల్‌లో ఎస్‌ఐగా పనిచేస్తూ వీర్‌ఆర్‌కు వెళ్లారు. బదిలీల ప్రక్రియలో అనంతపల్లికి ఎస్‌ఐగా వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ వి.వెంకటేశ్వరరావు పాలకోడేరు బదిలీపై వెళ్లారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

## భూసారాన్ని బట్టి ఎరువులు వాడాలి

**ద్వారకా తిరుమల :** భూసార పరీక్షల ఆధారంగా పంట పొలాల్లో ఎరువులను వినియోగించాలని భీమడోలు వ్యవసాయ శాఖ ఏడీఏ జయదేవరాజన్ తెలిపారు. తిరుమలంపాలెంలో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.రైతులకు ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ మాట్లాడుతూ రైతులకు రైతురథం పథకం ద్వారా ట్రాక్టర్లను అందజేస్తున్నామని తెలిపారు. అవసరమైన రైతులు పొలంపట్టాదారు, ఆధార్ జిరాక్స్‌కాపీలతో హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు కె.సిద్ధయ్య, లోకేష్, ఎంపీఈవోలు పాల్గొన్నారు.



ఆస్పత్రికి తాళం వేసి ఉన్న దృశ్యం

## ఆయుర్వేద ఆస్పత్రిని తెరిపించండి

**ద్వారకాతిరుమల :** ద్వారకా తిరుమలలో చాలా కాలంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న గదిలో నిర్వహిస్తున్నారు. అయితే కొద్దిరోజులుగా ఆయుర్వేద వైద్యశాల మూసివేసి ఉంటోంది. వైద్యులు అందుబాటులో లేకపోవడం, నిత్యం తాళం వేసి ఉండడంతో రోగులు నిరాశకు గురవుతున్నారు. రోగులు వచ్చి వైద్యశాలకు తాళం వేసి ఉండడంతో తిరిగి వెళ్లిపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆయుర్వేద వైద్యశాలను తెరిచి ఉంచేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలోని 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, 33 కేవీ కొయ్యలగూడెం ఫీడరులో చెట్లు నరికివేత, 11 కేవీ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ డీఈ ఎ.రవికుమార్ తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణం, మార్కొండే యపురం, రామచంద్రపురం, అమ్మపాలెం, కట్టవపోదల గూడెం, దేవులపల్లి, పుట్లగట్లగూడెం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.



## విద్యుత్ కష్టాలకు చెక్ పడేనా..!

**విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు మరమ్మతులు**
**జంగిల్ క్లియరెన్స్... ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు**
**డివిజన్‌లో సుమారు రూ.15 కోట్లతో పనులు**
**విద్యుత్ అంతరాయం లేకుండా పక్కా ప్రణాళికలు**


సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

జంగారెడ్డిగూడెం : చిన్నపాటి చినుకు పడినా...గాలి వీచినా కరెంటు గోవిందా...మరలా వాతావరణంలో మార్పులు వచ్చే వరకు అంధకారమే...లో వోల్టేజీలు, ఓవర్ లోడ్‌లు, చెట్లు కొమ్మలు తగలడం, ఫీజులు కొట్టేయడం, వేసవిలో ట్రాన్స్‌ఫార్మర్‌లు పేలిపోవడం ఇవన్నీ ఇప్పటి వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తూ ప్రజలకు చూపిస్తున్న ప్రత్యక్ష నరకం. అయితే దీనిపై విద్యుత్ శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎటువంటి అంతరాయం కలగకుండా అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో సుమారు రూ.15 కోట్లతో పనులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే ఇక విద్యుత్ కష్టాలు తప్పినట్టే.

● జంగారెడ్డిగూడెం డివిజనల్ విద్యుత్ కార్యాలయ పరిధిలో జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, కామవరపుకోట, టి.నరసాపురం, చింతలపూడి, కుకునూరు, వేలేరుపాడు మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో విద్యుత్ శాఖాధికారులు యుద్ద ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. ఆయా సెక్షన్‌లకు సంబంధించిన అధికారుల ఫోన్ నెంబర్‌లు ఇచ్చి ఎక్కడ సరఫరా ఆగినా, సమాచారం కోసమైనా సంప్రదించాలని కోరుతున్నారు.

● డివిజన్ పరిధిలో లోవోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు కామవరపుకోట మండలం ఆడమిల్లి ట్రాన్స్‌కో ద్వారా నూతనంగా 400కెవి, 220కెవి, 132 కెవి సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తయ్యాయి. దీన దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ విద్యుత్ యోజన పథకం కింద డివిజన్ పరిధిలో రాజీవ్‌నగర్, దేవరగొంది, బుట్టాయిగూడెం, మధ్యాహ్నపువారిగూడెం, బోడిగూడెంలలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాల పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని విద్యుత్ శాఖాధికారులు చెబుతున్నారు. జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలో విద్యుత్ అంతరాయాలు తగ్గించుటకు పర్రెడ్డిగూడెం సబ్‌స్టేషన్‌లో 33కెవి బ్రేకర్‌ను ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకర అంశం. సాంకేతిక లోపాలు, ఈదురు గాలులు, వర్షాల వల్ల ఏర్పడే విద్యుత్ అంతరాయాలను సిబ్బంది వెంటనే స్పందించి సరఫరాను పునరుద్దరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనికి గాను ప్రజలకు ఫోన్ నెంబర్‌లను తెలియజేస్తున్నారు.

### విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు

విద్యుత్ కాల్‌సెంటర్, విశాఖపట్నం: 1912
లోడ్ మానిటరింగ్ సెల్, జంగారెడ్డిగూడెం: 94931 77409
డివిజనల్ ఎలక్ట్రిక్ ఇంజనీర్, జంగారెడ్డిగూడెం: 94910 49797
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, జంగారెడ్డిగూడెం: 94408 12722
అసిస్టెంట్ ఇంజనీర్, జంగారెడ్డిగూడెం: 94408 12774
అసిస్టెంట్ ఇంజనీర్, లక్కవరం: 94408 12779
అసిస్టెంట్ ఇంజనీర్, తాడువాయి: 94408 17660
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, కొయ్యలగూడెం: 94910 49800
అసిస్టెంట్ ఇంజనీర్, కొయ్యలగూడెం: 94408 12775
అసిస్టెంట్ ఇంజనీర్, బయ్యనగూడెం: 94408 17662
అసిస్టెంట్ ఇంజనీర్, బుట్టాయిగూడెం: 94408 12776
అసిస్టెంట్ ఇంజనీర్, పోలవరం: 94408 12773
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, కె కోట: 94408 12715
అసిస్టెంట్ ఇంజనీర్, కామవరపుకోట: 94408 12746
అసిస్టెంట్ ఇంజనీర్, టి.నరసాపురం: 94408 12748
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, చింతలపూడి: 94408 12613
అసిస్టెంట్ ఇంజనీర్, చింతలపూడి: 94408 12747
అసిస్టెంట్ ఇంజనీర్, రాఘవాపురం: 94408 12798
అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, జీలుగుమిల్లి: 83338 17995
అసిస్టెంట్ ఇంజనీర్, జీలుగుమిలి: 94408 12778
అసిస్టెంట్ ఇంజనీర్, కుక్కునూరు: 83329 60305
అసిస్టెంట్ ఇంజనీర్, వేలేరుపాడు: 83329 60304

## మహిళల వరలక్ష్మీ వ్రతం

జంగారెడ్డిగూడెం టౌన్ : వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని మహిళలు, యువతులు భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. వేకువజామునే లేచి పూజా మందిరాలను పూలు, పండ్లు, ఆభరణాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. శ్రావణమాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం మహిళలు లక్ష్మి అమ్మవారి వ్రతాన్ని నిర్వహిస్తారు. ఏకాదశి పర్వదినాన్న అమ్మవారికి ప్రీతికరమైన నైవేద్యాలను స్వయంగా వండి అర్పిస్తారు.

పట్టణంలో మహిళలు లక్ష్మి అమ్మవారిని సేవించేందుకు గృహాల్లో, వ్యాపార సంస్థల్లో వ్రతాన్ని జరుపుకున్నారు. వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవడం వలన సిరిసంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం.


అలంకరించిన పూజా మందిరం

అలాగే శ్రావణ మాసం మొత్తం కూడా లక్ష్మి అమ్మవారిని పూజించడం వలన సకల శుభాలు కలుగుతాయని పండితులు చెబుతున్నారు.

## సబ్‌ప్లాన్ నిధులు అడ్డుకుంటే ఇళ్లను ముట్టడిస్తాం

**దళిత, గిరిజన సంఘాల నాయకుల హెచ్చరిక**

జంగారెడ్డిగూడెం : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అడ్డుకుంటూ దళిత, గిరిజనుల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సహించేది లేదని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. శుక్రవారం దళిత, విప్లవ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏకలవ్య గిరిజన సంఘ కార్యదర్శి కంపా రాజేంద్ర అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. మునిసిపాలిటీకి సుమారు రూ.12 కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరైతే వాటిని కొంత మంది దళిత గిరిజనుల నివాసం ఉంటున్న ప్రాంతాలకు రాకుండా ఊరు చివర పేటలకు పరిమితమవ్వాలని కుట్రతో అడ్డుపడుతున్నారన్నారు. ఇటువంటి కుట్రలకు వ్యతిరేకంగా అవసరమైతే నిధులను అడ్డుకుంటున్న వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. మాల మహానాడు జిల్లా కార్యదర్శి బోడ ఆనంద్, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సిద్దు, మాలమహానాడు జిల్లా కార్యదర్శి బోడ ఆనంద్, అంబేద్కర్ బావజాల జిల్లా అధ్యక్షుడు తొర్లపాటి శ్రీను పాల్గొన్నారు.

### జగన్‌కు ప్రజలే బుద్ధిచెబుతారు..

జంగారెడ్డిగూడెం : రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని రోడ్డుపై కాల్చేయాలంటూ ఇష్టానుసారంగా జగన్ మాట్లాడడం తగదని టీడీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మండవ లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉంటూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవారినే రోడ్డుపై కాల్చేయాలంటున్న జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం ఏ పరిస్థితిని ఎదుర్కొంటుందో అర్థం అవుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని ముందుగానే గమనించి గత ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి పట్టం కట్టారన్నారు. ఇప్పటికీ జగన్‌లో మార్పు రాకుంటే భవిష్యత్‌లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

## కుక్కునూరు..

### ఇసుక ట్రాక్టరు పట్టివేత

కుక్కునూరు: మండల పరిధిలోని పాములేరువాగు నుంచి అక్రమంగా తెలంగాణకు తరలివెళుతున్న ఇసుక ట్రాక్టరుని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. వారం రోజులుగా పోలీసులు విస్తృత దాడులు చేస్తున్న నేపథ్యంలో తెలంగాణలో ఇసుకను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండడంతో వారి చూపంతా ఆంధ్రావైపు ఉంది. దీంతో శివారుపంచాయతీలో ఉన్న వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలించేస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడ ఇసుక దోపిడీ జరుగుతున్నది. పోలీసులకు సమాచారం వస్తున్నప్పటికీ కుక్కునూరు నుంచి దాదాపు 30 కి.మీ దూరంలో ఉన్న ఇసుక దోపిడీ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లేసమయానికి ఇసుక ట్రాక్టర్లు వెళ్లిపోతున్నాయి. ఇటీవల పట్టపగలే ఇసుకను తరలించేస్తున్నారు. దీంతో పోలీసుల దాడుల్లో ఇసుక ట్రాక్టర్లు పట్టుబడుతున్నాయి. ట్రాక్టరును సీజ్ చేసి కుక్కునూరు పోలీస్‌స్టేషన్‌కి తరలించి, ట్రాక్టర్ డ్రైవర్ కాటం శ్రీకాంత్‌పై కేసునమోదు చేసినట్లు ఏఎస్‌ఐ పార్థసారథి తెలిపారు.

### విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కుక్కునూరు: కుక్కునూరు జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కుక్కునూరు జూనియర్ కళాశాలకు ప్రహరీగోడ లేకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు కూడా లేవని తెలిపారు. విద్యార్థులు కళాశాలకు వచ్చే సమయానికి బస్సులు కూడా లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీంతో కళాశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు.

### ప్రజా సేవ



**అన్ని గ్రామాల్లో వీధిలైట్లు**

*సత్యనారాయణ,సర్పంచ్, గణపవరం*

వర్షాకాలం సీజను కావడంతో గణపవరం పంచాయతీలో నిరంతరం పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నాం. తాగునీటికి క్లోరినేషన్ చేస్తున్నాం. అలాగే గ్రామంలో మురికి నీటి నిల్వలు లేకుండా చూస్తున్నాం. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలి. పంచాయతీలో 250 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశాం. ప్రజలు రాత్రి పూట ఇబ్బంది పడకుండా వీధిలైట్లు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేశాం.

● కుక్కునూరు

### సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

| | |
|---|---|
| లక్ష్మి | ఫిదా |
| సౌభాగ్య | నిన్నుకోరి |
| ,, స్క్రీన్-2 | వైరస్ |
| శ్రీ పద్మ | వాసుకి |
| శ్రీ రాజరాజేశ్వరి | గౌతమ్‌నంద |

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

| | |
|---|---|
| జంగారెడ్డిగూడెం | :9603519823 |
| ,, టౌన్ | :9866666757 |
| కుక్కునూరు | :9440255016 |
| వేలేరుపాడు | :9440242054 |



## ప్రజా సేవ



సంపూర్ణ పారిశుధ్య

## గ్రామంగా తీర్చిదిద్దుతాం

**బేతిన కాశీ అన్నపూర్ణభవాని, సర్పంచ్, పశివేదల**

*సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ.2.50 కోట్లతో గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో బహిరంగ మల విసర్జనను పూర్తిగా నిషేధించాం. స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామంలో 216 మందికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాం. ఈ మూడు సంవత్సరాలు కాలంలో సుమారు కోటి 50 లక్షలతో డ్రెయిన్‌లు, సీసీ రోడ్లు నిర్మించాం. ప్రజల సహకారం అందించినట్టు అయితే గ్రామంలో మరింత అభివృద్ధికి తోడ్పడుతుంది.*

● కొవ్వూరు



గోష్పాద క్షేత్రం వద్ద..

**పట్టణ ప్రజలతో పాటు యాత్రికులకు ఆహ్లాదం అందించాలనే ఉద్దేశంతో పుర పాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోదావరి బండ్ సుందరీకరణ నిధుల లేమితో మధ్యలోనే నిలిచిపోయింది. 2003 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని అప్పటి పాలకవర్గం ఆంధ్రా సుగర్స్ ఫ్యాక్టరీ ర్యాంప్ నుంచి గోదావరి మాత విగ్రహం వరకు సుందరీకరణ పార్కును ఏర్పాటు చేశారు. అనంతరం 2015మహా పుష్కరాల్లో ఎంపీ మురళీ మోహన్ ఆదేశాలతో ఫ్యాక్టరీ ర్యాంప్ నుంచి రోడ్డు కమ్ రైలు బ్రిడ్జి వరకు గోదావరి మాత విగ్రహం నుంచి గామన్ బ్రిడ్జి వరకు రూ.10 లక్షలతో సుందరీకరణ పనులు చేపట్టారు. ఏటిగట్టుపై గోడల నిర్మాణం అనంతరం పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. - కొవ్వూరు**

# సుందరీకరణకు గండం..!

**నిధుల లేమితో నిలిచిపోయిన అభివృద్ధి పనులు**

**పిచ్చి మొక్కలతో అధ్వానంగా గోదావరి బండ్**

ఇటీవల మంత్రి జవహర్, మునిసిపల్ ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి గోదావరి బండ్‌పై పిచ్చిమొక్కలను తొలగించి బండ్‌లను సుందరీకరించేందుకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్, గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నుంచి వైజాగ్ వెళ్లే యాత్రికులకు, పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు రెండు కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. నిధులు మంజూరైతే కొవ్వూరు పట్టణ ప్రజలకు పార్కు కొరత తీరినట్టే...

### బండ్‌ను ఆధునికీకరిస్తాం


**- మునిసిపల్ ఛైర్‌పర్సన్ రాధారాణి**

గోదావరి ఏటి గట్టుపై నిర్మించిన బండ్‌ను డ్రిప్ పద్ధతిలో సుందరీకరించి గ్రీనరీని పెంచి ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

### రూ.2 కోట్లతో ప్రతిపాదనలు

**- మునిసిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్**

రోడ్డుకమ్ రైలు బ్రిడ్జి వద్ద వివేకానంద జంక్షన్ నుంచి తాళ్లపూడి రోడ్డులో గామన్ బ్రిడ్జి వరకు సుందరీకరణకు సంబంధించి ఏపీ, అర్బన్, గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా రూ.2కోట్లతో ప్రతిపాదనను ప్రభుత్వానికి అందించాం. గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బండ్‌ను సుందరీకరిస్తాం.



రోడ్డు కమ్ రైలు బ్రిడ్జి, హేవలాక్ బ్రిడ్జి మధ్య గట్టుపై పిచ్చి మొక్కలు ఉన్న దృశ్యాలు





### ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

### హలో.. ఆంధ్రజ్యోతి

**మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.**

| | |
|---|---|
| కొవ్వూరు | : 94900 86600 |
| తాళ్లపూడి | : 94410 87274 |
| చాగల్లు | : 94404 15499 |

### సినిమా గైడ్

| | |
|---|---|
| **కొవ్వూరు :** | |
| గాయత్రి | నక్షత్రం |
| అనన్య | ఫిదా |
| **చాగల్లు :** | |
| వెంకటకృష్ణ | నక్షత్రం |
| వెంకట్రామా | ఫిదా |

# అమ్మవార్లకు మహిళల పూజలు

**కొవ్వూరు టౌన్ :** శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతాన్ని పట్టణ, మండలంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గోష్పాద క్షేత్రంలోని బాలా త్రిపురసుందరీ సమేత సుందరేశ్వరస్వామి ఆలయంలోనూ, సంస్కృత పాఠశాల ప్రాంగణంలో ఉన్న లలితా పార్వతీ సమేత గోష్పాదేశ్వర స్వామి ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండలంలోని అమ్మవార్ల దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహించారు.

**రేపు లక్ష పత్రి పూజలు..** రైల్వేస్టేషన్ సమీపంలోని సంస్కృత పాఠశాల ఆవరణలో ఉన్న లలితాపార్వతీ గోష్పాదేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామికి లక్ష పత్రి పూజ, అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకుడు మానేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి తెలిపారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని గోష్పాదేశ్వరస్వామికి ఆలయంలో నూతనంగా నిర్మించిన కోనేరు జలాలతో సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని నేరుగా స్వామికి అభిషేకాలు, ఘటాభిషేకాల్లో పాల్గొనవచ్చునన్నారు.



ప్రత్యేక అలంకరణలో లలితా పార్వతీదేవి

# సైకాలజిస్ట్‌లకు ఒక రోజు శిక్షణ

**కొవ్వూరు :** మానసిక సమస్యల పరిష్కారంపై ఆదివారం సైకాలజిస్ట్‌లకు వృత్తి నైపుణ్యాల్లో జాతీయస్థాయిలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నో కమలాకర్ అన్నారు. శుక్రవారం కొవ్వూరులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కమలాకర్ మాట్లాడుతూ ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని సైకాలజిస్ట్‌లకు ఒక్క రోజు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. హైదరాబాద్, యర్రగడ్డ ప్రభుత్వ మానసిక పరిశోధనాలయానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ వెంకట సుబ్బయ్య శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో సైక్రియాట్రిక్ పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు హాజరు కావచ్చునన్నారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజలకు కౌన్సిలింగ్ నిర్వహించే సంఘ సేవకులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వింజరపు జనార్దన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌వీ.రమణ, రాష్ట్ర కోశాధికారి టి.సుధాకర్, జాతీయ కోశాధికారి నల్లి సన్‌షైన్ పర్యవేక్షిస్తారన్నారు.



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

# తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

**కొవ్వూరు టౌన్ :** గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.కనకవల్లి అన్నారు. 15వ వార్డు బ్రిడ్జి పేటలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మేరీ సువార్త ముఖ్య అతిథిగా పాల్గొని తల్లి పాల విశిష్టతను వివరించారు. సూపర్‌వైజర్ కనకవల్లి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి రెండేళ్ల చిన్నారుల వరకు తల్లిపాలు అందిస్తే వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణులు, బాలింతలు రక్తహీనతకు గురి కాకుండా ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు కొవ్వూరులో..** మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో వైబీటీ.సుందరి తెలిపారు. శనివారం ఉదయం 11గంటలకు జరిగే కార్యక్రమంలో ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, గారపాటి శ్రీదేవి, జిల్లా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.



గోదావరి గట్టుపై జరిగిన రోడ్డు ప్రమాద దృశ్యం

# బైక్, కారు ఢీ-ఇరువురికి గాయాలు

**కొవ్వూరు :** కొవ్వూరు గోదావరి గట్టుపై బైక్, కారు ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. పట్టణ పోలీసులు అందించిన వివరాల ప్రకారం దేవరపల్లి మండలం గౌరీపట్టణానికి చెందిన గొల్లపు రాజు, భార్య అరుణతో కలిసి బైక్‌పై రాజమండ్రి వెళ్లి తిరిగి వస్తున్నారు. గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి గట్టుపై కొత్త శివాలయం వద్ద లారీని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇరువురికి గాయాలు కాగా బైక్ నుజ్జయింది. ఇరువురిని అత్యవసర వైద్య సహాయం నిమిత్తం రాజమండ్రి తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

# దుర్గారావు మృతి కార్మికులకు తీరనిలోటు

**కొవ్వూరు టౌన్ :** పాతూరు దుర్గారావు మృతి నిర్మాణ రంగ కార్మికులకు తీరని లోటని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు జొన్నకూటి శేఖర్ అన్నారు. శుక్రవారం శ్రీసాయి గణేష్ పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర కార్యదర్శి పాతూరి దుర్గారావు మృతికి సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో పూసల శ్రీనివాస్, చాగంటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





తాళ్ళపూడిలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేసిన టీడీపీ నాయకులు, చాగల్లు మెయిన్ రోడ్డుపై జగన్ దిష్టిబొమ్మతో నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు

## జగన్ వ్యాఖ్యలపై
# ఆగ్రహ జ్వాలలు

### చాగల్లు, తాళ్ళపూడిలో దిష్టిబొమ్మల దహనం
### ర్యాలీలు.. పోలీసు స్టేషన్‌లలో టీడీపీ నేతల ఫిర్యాదు

**తాళ్ళపూడి :** ముఖ్యమంత్రి చంద్రబాబును నడి రోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదు..అంటూ వైసీపీ అధ్యక్షుడు జగన్ చేసిన వ్యాఖ్యలపై మండల టీడీపీ ధ్వజమెత్తింది. నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాళ్ళపూడిలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొఠారు వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పాల్గొని జగన్ వ్యాఖ్యలను ఖండించారు. నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని మండిపడ్డారు. జగన్ వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక మార్కెట్ సెంటర్లో జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ డైరెక్టరు ఇల్లూరి బాబ్జి, మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు, అనపర్తి పరమేశ్వరరావు, నాయుడు హనుమంతరావు, మద్దిపాటి రామారావు, మద్దుకూరి విష్ణురావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిగిరిపల్లి గోపి, వైస్ ఎంపీపీ ఎలిపే ప్రభాకరరాజు, మండల టీడీపీ అధికార ప్రతినిధి అముజూరి సూర్యనారాయణ, నరాలశెట్టి వెంకటేశ్వరరావు, కాసాని చిట్టిబాబు, మండల మహిళా అధ్యక్షురాలు కప్పల ధనలక్ష్మి, సొర్రా భూలక్ష్మి, మెరిపో వెంకటరావు, వల్లభని శ్రీనివాస్, దుగ్గిరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**చాగల్లు :** ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత వైఎస్.జగన్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను నిరసిస్తూ టీడీపీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగన్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హింసను, హత్యలను ప్రోత్సహించే విధంగా జగన్ వ్యవహరిస్తున్నారని మండల అధ్యక్షుడు బొడ్డు రాజు ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింసను హత్యలను ప్రోత్సహించే విధంగా జగన్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కులం, మతం, ప్రాంతాలను రెచ్చగొడుతూ జగన్ వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉందన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం, కుట్ర రాజకీయాలు చేయడం జగన్ మానుకోకపోతే ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా నాయకులు నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి, మండల యువత అధ్యక్షుడు బొల్లిన సురేంద్రనాథ్ చౌదరి, జిల్లా కార్యదర్శులు పిల్లి శ్రీనివాసరావు, మద్దిపాటి వీరరాఘవులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు సాయం



**ఉండ్రాజవరం:** ప్రభుత్వం ప్రతీ కార్యకర్తలను ఆదుకుంటుందని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పేర్కొన్నారు. వేలివెన్ను గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కొడవటి ప్రసాద్ ప్రమాదవశాత్తు మరణించడంతో పార్టీ నిధి నుంచి రూ. 2 లక్షల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే శేషారావు, ప్రసాద్‌బార్య మేరీకి అందజేశారు. టీడీపీ రాష్ట్రాభివృద్ధికే కాకుండా పార్టీలోని ప్రతీ కార్యకర్తను ఆదు కుంటుందని ఎమ్మెల్యే శేషారావు చెప్పారు.పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడూ వెన్నంటే ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండవల్లి సుబ్బారావు, ఉప సర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు మంచిది



**ఉండ్రాజవరం:** మండల కేంద్రమైన ఉండ్రాజవరంలో నెహ్రూ యువజన కేంద్రం క్రీడా మంత్రి సౌజన్యంతో సత్యవాడకు చెందిన రామ భద్ర రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్ర వారం నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు నంబూరి విజయకుమారి మాట్లాడుతూ ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ అకౌంట్‌లు నిర్వాహణ మంచి పద్ధతి అన్నారు. నగదు బదిలీ నమోదు పక్రియ గురించి వివరించారు. అదే విధంగా గ్యాస్ కార్డు పొందే విధానం గురించి స్తానికులకు అవగాహన కల్పించారు. డిజిటల్ చెల్లింపులు గురించి వివరించారు.

## ఓటు నమోదు చేయించుకోవాలి

**పెరవలి రూరల్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలాధ్యక్షురాలు నల్లి శిరీష అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో తహసీల్దార్ జితేంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం ఓటర్లు సవరణ, నమోదు కార్యక్రమం జరుగుతున్నందున ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేయించుకునేలా చూడాలని అధికారులను కోరారు. వైస్ ఎంపీపీ శిరిగినీడి శేషగిరిరావు, ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆయురారోగ్యాలు ప్రసాదించు తల్లీ..!

### భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి దేవికి మహిళల పూజలు



కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

**తాళ్ళపూడి :** మహిళలు ఎంతో శ్రద్ధగా ఆచరించే వరలక్ష్మి వ్రతంతో మండలంలో పండుగ వాతారణం నెలకొంది. శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందరంగా వేకువ జాము నుంచి పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించడానికి మహిళలు స్నానఘట్టాల వద్దకు చేరుకున్నారు. పేద, ధనిక వర్గాలనే తారతమ్యం లేకుండా తమ శక్తి కొద్దీ మండపాలను అలంకరించి అమ్మవారిని ఆవాహనం చేశారు. మహిళలు తోరణాలు చేతికి ధరించి వ్రతాన్ని ఆచరించారు. రకరకాల పిండి వంటలను అమ్మవారికి నివేదించారు. ముత్తయిదువులకు వాయినాలు అందజేశారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి లక్ష్మీదేవి ఆలయాలకు చేరుకుని ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వరలక్ష్మీదేవిని వేడుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక మదనగోపాలస్వామి ఆలయ సముదాయంలో ఉన్న లక్ష్మీదేవిని పురోహితులు చక్రవర్తి ప్రత్యేకంగా పట్టువస్త్రాలతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

**చాగల్లు :** శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం పూజలను మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉపవాసంతో వరలక్ష్మి వ్రతం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీధనలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకనకదర్గమ్మ ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది.

**ఉండ్రాజవరం:** శ్రావణశుక్రవారం సందర్భంగా వరలక్ష్మి పూజలు మహిళలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఇంటిదగ్గర పూజలు అనంతరం దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. పాలంగి గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అమ్మవారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. వచ్చిన భక్తులకు ప్రసాదం అందజేశారు. పాలంగి, కనకదుర్గమ్మ ఆలయంలో సీఐ చింతా రాంబాబు అమ్మవారిని దర్శించుకున్నారు.అదేవిధంగా మోర్త కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కూడా భక్తులు పూజలు జరిపారు.

## విధుల్లో చేరిన ఆంధ్రాబ్యాంక్ కొత్త మేనేజర్



తాళ్ళపూడి ఆంధ్రాబ్యాంకు మేనేజరుగా విధులు చేపట్టిన మేనేజరు ఎం.కృష్ణయ్య

**తాళ్ళపూడి :** ఖాతాదారులకు మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తానని ఆంధ్రాబ్యాంకు మేనేజరు ఎం.కృష్ణయ్య అన్నారు. గత మేనేజరు రాజేశ్వరి విధి నిర్వహణలో ఖాతాదారుల నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంలో ఉన్నతాధికారులు, ఖాతాదారులు, రుణాలు పొందినవారు, ప్రజలతో మూడు దఫాలు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆమెను తొలగించి ఆ స్థానంలో నూతన మేనేజర్‌ను సంస్థ నియమించింది. శుక్రవారం ఆయన మేనేజరుగా ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంకు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఖాతాదారులు బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.



ప్రక్కిలంకలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ

## తల్లి పాలపై అవగాహన ర్యాలీ

**తాళ్ళపూడి :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రక్కిలంక అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమాన్ని మాజీ ఉప సర్పంచ్ యాళ్ళ బాబూరావు ఆధ్యక్షతన నిర్వహించారు. ప్రీస్కూల్ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బాలింతలు తమ శిశువులకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని అన్నారు. గర్భిణులు రక్తహీనత ఏర్పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆరు నెలలు పాటు పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టకరమన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలకు తల్లిపాలకు ఉన్న ఆవశ్యకతను వివరించారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెరవలి రూరల్:** కానూరు గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోపాల్గొన్న మండల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శేషగిరిరావు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు కావాల్సిన పోషక విలువలతో పాటువ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కానూరు పీహెచ్‌సీ సిబ్బంది, లయన్స్‌క్లబ్ మండల సెక్రటరీ ఏడిద సత్యనారాయణ, ట్రెజరర్ పాలా వెంకటేశ్వరరావు, తల్లులు పాల్గొన్నారు.






## ప్రజా సేవ



### రూ.18 లక్షలతో పంచాయతీ భవనం

**ఈడూరి సత్యవతి, సర్పంచ్ కోరుమామిడి**

"ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు కృషి ఫలితంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేశాం. శిధిలమైన పంచాయతీ భవనంస్థానే రూ.18 లక్షలతో నూతన భవన నిర్మాణం చేపట్టాం. గ్రామంలోని ఐదు ఎంపీపీ పాఠశాలలకు భవనాలు నిర్మించాం. రూ.12.50 లక్షలు నాబార్డు నిధులతో అంగన్‌వాడీ భవనం నిర్మించాం. ఇప్పటికే 572 మందికి సామాజిక పింఛన్లు అందజేయడంతో పాటు మరికొంత మందికి నూతనంగా మంజూరయ్యాయి."

● నిడదవోలు రూరల్

### మరుగుదొడ్ల వాడకంపై సర్వే

**ఉండ్రాజవరం:** మండలంలో మరుగుదొడ్ల డిజిటల్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో వీరాస్వామి చెప్పారు. మండలంలో 21,210 మంది మరుగుదొడ్లు ఉన్నాయన్నారు. వీటిని వాడుతున్న తీరుపై ప్రభుత్వం డిజిటల్ సర్వే చేస్తుందన్నారు. ఇంత వరకు 7,700 మరుగుదొడ్ల డిజిటల్ సర్వే పూర్తయిందన్నారు. సర్వేలు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. మం డలంలో జరుగుతున్న కమిటీలను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ, మండల శానిటేషన్ కోఆర్డినేటర్ కత్తుల ప్రకాష్ పరిశీలించారు.

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు : 83410 21222
నిడదవోలు రూరల్ : 9491713669
పెరవలి : 9493448995
ఉండ్రాజవరం : 98664 24817

### సినిమా గైడ్

నిడదవోలు :

| | |
|---|---|
| వీరభద్ర | నక్షత్రం |
| గణపతి | గౌతమ్‌నంద |
| రాధాకృష్ణ | ఫిదా |



నిడదవోలులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు



సమిశ్రగూడెంలో పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే శేషారావు

# ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం

**నిడదవోలు :** ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల కార్యక్రమంలో నూతనంగా మంజూరైన పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు, వృద్దులు, వితంతువులకు భరోసా కల్పించేందుకే తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందిస్తుందన్నారు. మునిసిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి తెలుగుదేశం ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. కొత్తగా మరో 156 మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.కృష్ణమోహన్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తిరుపతి సత్యానారాయణ, వైస్‌ఛైర్మన్ పి.సాయిబాబా, పలువురు కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### పేదల కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబు

**సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) :** బడుగు, బలహీన,పేద ప్రజల కష్టాలు ఎరిగిన నేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు.

### పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే శేషారావు

నిడదవోలు మండలం సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో అబ్బిరి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న శేషారావు మాట్లాడుతు పాదయాత్రతో పేదప్రజలు పడుతున్న కష్టాలను దగ్గరుండి చూసిన నేత చంద్రబాబు కావడంతో వారిని ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. నిధులు పుష్కలంగా ఉన్నప్పటికి గతంలో ఏప్రభుత్వం పేదలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం విడిపోవడం, నూతన రాజధాని నిర్మాణం, లోటుబడ్జెట్ వంటి ఎన్నో సమస్యలను అధిగమించి నేడు రాష్ట్రాన్ని అభివృద్ధివైపు పయనింపజేయడం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఐదవ విడతగా నూతనంగా మంజూరైన 286 సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంఈవో పాపారావు, మండల టీడీపీ అధ్యక్షుడు మారిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్‌లు గజ్జరపు నాగరాధికాదేవి, బయ్యే శాంతమణి, మానెం రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



లక్ష కుంకుమ పూజ నిర్వహిస్తున్న వేద పండితులు

### ఘనంగా వరలక్ష్మీవ్రత పూజలు

**నిడదవోలు :** నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలోని కొట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం కావడంతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పండితుల ఆధ్వర్యంలో లక్ష కుంకుమ పూజలు నిర్వ హించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**పట్టణంలో :** పట్టణంలోని రైల్వే స్టేషన్‌రోడ్డులో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం, చిన కాశీరేవులో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో వరలక్ష్మీవ్రతం సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పీహెచ్‌సీలో మాట్లాడుతున్న ఆసుపత్రి కమిటీ చైర్మన్

### ఉండ్రాజవరం పీహెచ్‌సీలో సమావేశం

**ఉండ్రాజవరం:** ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం చైర్మన్ వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. గ్రామస్థులకు, అన్ని వర్గాల వారికి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. బడుగు, పేద వర్గాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి కార్యక్రమాలు మండల స్థాయి ఆరోగ్య కమిటీలు ద్వారా నిర్వహించాలన్నారు. రూబెల్లా, తట్టు వ్యాక్సిన్‌లు సక్రమంగా నిర్వహించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ కుమార్, ఎంపీడీవో వీరాస్వామి,మండల టీడీపీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా..

### సుగర్‌వ్యాధిపై అవగాహన

**నిడదవోలు :** నిడదవోలు పట్టణంలోని నెహ్రూబొమ్మ సెంటర్‌లో ఉన్న వినాయక్‌భట్ సుగర్ వ్యాధి క్లినిక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిడదవోలు మండలం కంసాలిపాలెంలో ఉచిత సుగరు వ్యాధి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 38 మంది రోగులను పరిక్షించి సుగర్ వ్యాధిపై అవగాహన కలిగించినట్లు డాక్టర్ వినాయక్‌భట్ తెలిపారు. గ్రామసర్పంచ్ సత్యవతి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

### తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన

**నిడదవోలు :** నిడదవోలు పట్టణంలోని అంగన్ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం తల్లిపాల సంస్కృతిని సుస్థిరం చేద్దాం అనే నినాదంతో తల్లిపాల ప్రాధాన్యంపై తల్లులకు అవగాహన కార్యక్రమం ర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.కరుణకుమారి, జి.శ్యామల,జాన్సీ మేరీ బాయి,ఎస్.విమలాదేవి, జి.లక్ష్మి, ఆశియాబేగం గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

### రేపు కవి సమ్మేళనం

**నిడదవోలు :** నిడదవోలు పట్టణంలో తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 6వ తేదీ ఆదివారం జాతీయ కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలుగు రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆరవల్లి నరేంద్ర తెలిపారు. స్థానిక రంగా సుబ్బారావు సత్యవతి కాపు కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి జాతీయ కవి సమ్మేళనం ప్రారంభం అవుతుందని కవులు, కళాకారులు ఈ అక్షర వేడుక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరేంద్ర ఒక ప్రకటనలో కోరారు.

### మైనర్‌లకు వాహనాలు ఇవ్వొద్దు

**ఉండ్రాజవరం:** ప్రతీఒక్కరూ తమ వాహనాలకు సంబంధించిన రికార్డులను దగ్గరే ఉంచుకోవాలని ఎస్ఐ కె. గంగాధరరావు పేర్కొన్నారు. శుక్రవారం పాలంగిలో వాహనాలు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సులు లేని వారికి జరిమానాలు విధిస్తామన్నారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత విరమించుకోవాలి

### సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

**ఉండ్రాజవరం :** గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని మండల సీపీఎం కార్యదర్శి తూరుగోపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గాంధి బొమ్మ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి సామాన్యులపై భారం వేస్తుందని ఆరోపించారు. ప్రతీ నెలా గ్యాస్ ధరను పెంచాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం విరమించుకోకపోతే ఆందోళన చేస్తామన్నారు. నోట్లు రద్దు, రైల్వే చార్జీలతో మొదలుపెట్టి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ పోతుందన్నారు. వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తి వేయడంతో ప్రతీ నెలా ప్రజలపై భారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, కె. వెంకట్రావు, అనుపోలు శ్రీను పాల్గొన్నారు.

# చెట్టు కొమ్మ తొలగించండి..!

పట్టించుకోండి

**సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) :**

విరిగిపడిన చెట్టుకొమ్మ అవరోధంగా ఉండడంతో పాదచారులు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండలంలోని సమిశ్రగూడెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నిడదవోలు- సమిశ్రగూడేనికి ప్రధాన వారధి ఆర్వోబీ వంతెన. ఈ వంతెనపై నిత్యం వందలాది వాహనాలతోపాటు పలువురు వాహనచోదకులు రాకపోకలు సాగిస్తుంటారు. వారంరోజుల క్రితం వీచిన ఈదురుగాలులకు బ్రిడ్జినీ ఆనుకుని ఉన్న చెట్టుకొమ్మ విరిగి ఫుట్‌ఫాత్‌పై పడింది. పడిన కొమ్మను అధికారులు తొలగించకపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో పాటు ఫుట్‌పాత్‌పై నడిచే పాదచారులకు అడ్డుగా నిలిచింది. దీనిని తప్పించుకుని వెళ్ళేందుకు ఫుట్‌పాత్‌ను దిగి వాహన మార్గంలోకి రావలసివస్తుంది. దాంతో ఏ ప్రమాదానికి గురికావలసివస్తుందోనని పలువురు వాహనచోదకులతో పాటు పాదచారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కొమ్మ తొలగించాలని కోరుతున్నారు.



సమిశ్రగూడెం ఆర్వోబీ ఫుట్‌పాత్‌పై విరిగి పడి అవరోధంగా ఉన్న కొమ్మ



## ప్రజాసేవ



### ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి

**అడబాల అయ్యప్పనాయుడు**
**సర్పంచ్, సీతారాంపురం సౌత్**

"గ్రామంలో సరైన ఆస్పత్రి లేదు. దీని వల్ల వ్యాధులు, రోగాలు వస్తే ఎల్‌బీచర్ల, పట్టణానికి రావాల్సి వస్తోంది. గ్రామం పరిధిలో ఎక్కువగా దళితులు, బీసీలు నివసిస్తున్నారు. వీరికి సకాలంలో వైద్య సేవలు అందకపోవడంతో అనేక రోగాల బారిన పడుతున్నారు. పీహెచ్‌సీ నిర్మాణం జరిగేందుకు కృషి చేస్తున్నా. ఇప్పటికే ఆస్పత్రి ఏర్పాటుకు సంబంధించి ప్రజాప్రతినిధులతో చర్చించాం. నిర్మాణం జరిగితే నాలుగు గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది."

● నరసాపురం రూరల్

### పొన్నపల్లిలో 'అన్న వస్తున్నాడు' యాత్ర

**నరసాపురం టౌన్ :** పట్టణంలోని పొన్నపల్లి వార్డులో శుక్రవారం 'అన్న వస్తున్నాడు' యాత్రను మాజీ ఎమ్మెల్యే ప్రసాదరాజు ప్రారంభించారు. వార్డులోని ప్రజలను కలసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ సీఎంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్రాన్ని అవినీతిబాటలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పీడీ రాజు, బర్రె ప్రసాద్, పాలంకి ప్రసాద్, దొండపాటి స్వాములు, సాయినాథ్‌ప్రసాద్, కావలి నాని, కామన బుజ్జి, సఖినేటిపల్లి సురేష్ పాల్గొన్నారు.

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

| | |
|---|---|
| నరసాపురం | : 99854 08990 |
| ,, రూరల్ | : 80087 07494 |
| నరసాపురం అర్బన్ | : 9491018919 |
| మొగల్తూరు | : 92474 93435 |

### సినిమా గైడ్ :

**నరసాపురం :**

| | |
|---|---|
| అన్నపూర్ణ | గౌతమ్‌నంద |
| రాజరాజేశ్వరి | మాయామాల్ |
| కనకదుర్గ | ఫిదా |

**మొగల్తూరు :**

| | |
|---|---|
| శ్రీదేవి జానకి | ఫిదా |
| శ్రీదేవి జానకి మినీ | గౌతమ్‌నంద |

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

### కిటకిటలాడిన అమ్మవార్ల ఆలయాలు

**నరసాపురం టౌన్ :** శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం తీర ప్రాంతంలో మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇంట్లో అమ్మవారి ప్రతిమకు పూజలు చేసి పేరంటాళ్లకు శెనగలు, అరటిపళ్లు, కుంకుమ, పసుపు, రవికల గుడ్డలను పంపిణీ చేశారు. ఉదయాన్నే చాలామంది మహిళలు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అమ్మవారి ఆలయాలను దర్శించుకుని పూజలు చేశారు. పాలవెల్లిని అలంకరించి అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించారు. పిండి వంటలు, పండ్లు నైవేద్యాలుగా పెట్టి పూజలు చేశారు. సాయంత్రం వరకు ఉపవాసాలు ఆచరించారు. ఇంట్లో పూజల అనంతరం అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు.

**కిటకిటలాడిన ఆలయాలు...**

పట్టణ, మండలంలోని అమ్మవార్ల ఆలయాలు కిటకిటలాడాయి. పట్టణంలోని కనకదుర్గ, కొండాలమ్మ, వనువులమ్మ, గోగులమ్మ, పుంతలో ముసలమ్మ, భవానీమాత ఆలయాలు రద్దీగా కనిపించాయి. సాయంత్రం కూడా రద్దీ తగ్గలేదు. ఇటు రాయపేట ఆలయంల్లో ప్రత్యేక పూజలు చేశారు. హోమంతో పాటు రాహు కేతు పూజలు కూడా చేశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. పట్టణ, మండలంలోని అన్ని స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ఇటు ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు మధ్యాహ్నం నుంచి విధులకు హాజరయ్యారు.





రాయపేట అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు (ఇన్‌సెట్‌లో) దుర్గమ్మకు పూజలు



రవికాంత్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు, రామరాజు

## తీర గ్రామాల అభివృద్ధికి నిధులివ్వండి

### హడ్కో చైర్మన్‌కు ఎమ్మెల్యే బండారు వినతి

**నరసాపురం :** తీర ప్రాంతంలో గ్రామాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలని కేంద్ర హడ్కో చైర్మన్ రవికాంత్‌ను ఎమ్మెల్యే మాధవనాయుడు కోరారు. ఢిల్లీ వెళ్లిన ఎమ్మెల్యే శుక్రవారం హడ్కో చైర్మన్‌ను కలిశారు. నరసాపురం మండలం మల్లవరంలంక గ్రామానికి చెందిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల మల్లవరంలంక అభివృద్ధికి రూ. 68 లక్షలు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. తీర ప్రాంతంలోని చినలంక, పీఎంలంక, కేపీపాలెం, పేరుపాలెం గ్రామాలకు కూడా నిధులివ్వాలని విన్నవించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

## వీడని వర్షాలు

### నిలిచిన డబ్లింగ్, జాతీయ రహదారి విస్తరణ పనులు

**నరసాపురం :** ఎడతెరిపి లేకుండా 20 రోజులుగా డెల్టా ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రతి రోజు ఏదో ఒక సమయంలో వర్షం కురుస్తూనే ఉంది. పనులు చేపడితే వ్యయమే తప్ప ప్రయోజనం ఉండదని భావించిన కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులను నిలిపివేశారు. గత కొంతకాలంగా శరవేగంగా సాగుతున్న నరసాపురం-విజయవాడ డబ్లింగ్ లేన్ పనులు నిలిచిపోయాయి. ఇటు జాతీయ రహదారి పనులు కూడా ఆగిపోయాయి. ఈసీజన్‌లో పనులు ముందుకు సాగవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది నవంబర్ నుంచి నరసాపురం-భీమవరంల మధ్య డబ్లింగ్ లేన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. పాలకొల్లు, లంకలకోడేరు, వీరవాసరం, భీమవరంల మధ్య చాలాచోట్ల రైల్వే ట్రాక్ ఏర్పాటుకు నేలను చదును చేసి ఇసుకతో పట్టాల ఏర్పాటుకు లైన్ క్లియర్ చేస్తూ వచ్చారు. పనులు చురుగ్గా సాగుతుండడంతో ఈ ఏడాది చివరి నాటికి వంతెన నిర్మాణ పనుల మినహా చాలా చోట్ల రెండో ట్రాక్, విద్యుత్ లేన్ ఏర్పాటుకు మట్టి పనులు పూర్తవుతాయని భావించారు.

**వీడని వర్షాలతో నిలిచిన పనులు**

జూన్ మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తునే ఉన్నాయి. గత నెలలో విడవకుండా ప్రతిరోజు వర్షం కురిసింది. ఈ నెలలో కూడా ఇదే పరిస్థితి. దీంతో చేపడుతున్న మట్టి పనులను రైల్వే కాంట్రాక్టులు నిలిపివేశారు. నరసాపురం నుంచి వెళ్లుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు కూడా ఇదే తంతులో కొనసాగుతున్నాయి. ఇప్పటికే రోడ్డు వెడల్పుకు మట్టిని తవ్వి పక్కనేశారు. అడుగుభాగంలో ఇసుక వేసి పైన మట్టితో పూడ్చుకుంటూ వస్తున్నారు. ప్రతి రోజు వర్షం కురుస్తుండటంతో కాంట్రాక్టర్లు పనులను తాత్కాలింగా నిలిపివేశారు.





పాలకొల్లు - లంకలకోడేరు మధ్య నిలిచిన రైల్వేట్రాక్ అభివృద్ధి పనులు (ఇన్‌సెట్‌లో) నిలిచిన లారీలు



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

## మూడేళ్లలో టీడీపీ చేసింది శూన్యం

### నంద్యాల సీటు వైసీపీదే : మాజీ ఎమ్మెల్యే ముదునూరి

**నరసాపురం :** ఎన్నికల్లో అనేక హామీలిచ్చి అధికారం చేపట్టిన టీడీపీ ప్రభుత్వం గడిచినా మూడేళ్ల కాలంలో ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు చేసింది శూన్యమని మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఎద్దేవా చేశారు. శుక్రవారం పట్టణంలోని పొన్నపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నంద్యాల ఉపఎన్నిక దుర్మార్గం, సన్మార్గానికి జరుగుతున్న పోరన్నారు. ప్రజలు ఓటు ద్వారానే చంద్రబాబుకు బుద్ధి చెబుతారన్నారు. అధికారాన్ని అండం పెట్టుకుని ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు పన్నినా నంద్యాల సీటు వైసీపేదేనన్నారు. నంద్యాల బహిరంగ సభలో జగన్ మాట్లాడిన తీరును టీడీపీ నేతలు రాద్దాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నల్లిమిల్లి జోసఫ్, సాయినాథ్ ప్రసాద్, పీడీ రాజు, కామన బుజ్జి, వైకేఎస్, దొంగ మురళీకృష్ణ, పాలంకి ప్రసాద్, దొండపాటి స్వాములు, కావలి నాని, గుబ్బల రాధాకృష్ణ, జానకీరామయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం..

### నేడు చిరు, పవన్ యూత్ కమిటీ ఎన్నిక

**నరసాపురం టౌన్ :** పట్టణంలోని తెలగా కల్యాణ మండలంలో శనివారం చిరు, పవన్ యూత్ నూతన కమిటీని ఎన్నుకుంటున్నట్టు అభిమాన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులపర్తి ప్రతాప్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారిచేత ప్రమాణ స్వీకారం చేయిస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిరు, పవన్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ విచ్చేస్తారన్నారు. అభిమానులు హాజరుకావాలన్నారు.

## గ్రామీణ ప్రజలకు ఆర్‌బీఐ నూతన విధానాలు

### ఆర్‌బీఐ రీజనల్ బ్యాంకు డైరెక్టర్ సుబ్రమణ్యమ్

**నరసాపురం :** గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆర్‌బీఐ నూతన బ్యాంకింగ్ విధానాలను అమల్లోకి తీసుకొస్తున్నట్టు ఆర్‌బీఐ రీజనల్ బ్యాంకు డైరెక్టర్ ఆర్. సుబ్రమణ్యమ్ చెప్పారు. శుక్రవారం స్థానిక వైఎన్ కళాశాలలో హెచ్‌ఆర్‌డీ సెంటర్‌లో 'ఆర్థిక అక్షరాస్యత' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రానున్న రోజుల్లో నగదు రహిత లావాదేవీలను తీసుకురావాలన్నదే ఆర్‌బీఐ లక్ష్యమన్నారు. దీనివల్ల మనీ వినియోగం తగ్గుతుందన్నారు. దీనివల్ల పన్ను ఎగవేతకు ఆస్కారం ఉండదన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు నూతన ఆర్థిక విధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పొదుపును కూడా అలవర్చుకోవాలన్నారు. మరో అతిథి సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఆన్‌లైన్, నెట్ బ్యాంకింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, బీఈడీ కళాశాల కరస్పాండెంట్ పోలిశెట్టి రఘురాం, హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్, డాక్టర్ వెంకటేశ్వరావు, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ మల్లేశ్వరరావు, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌బీఐ రీజనల్ బ్యాంకు డైరెక్టర్ సుబ్రమణ్యమ్



ప్రజా సేవ



## రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం

**పాట్నూరి భవానీ, 28వ వార్డు కౌన్సిలర్, పాలకొల్లు**

"28వ వార్డు కౌన్సిలర్‌గా ఇప్పటి వరకు రూ.2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం. వార్డులో ఇల్లు లేని 20మందికి ఇళ్లు మంజూరు చేశాం.. ఎస్సీ ఏరియా అభివృద్ధికి రహదారులు, డ్రెయినేజీల నిమిత్తం కోటి రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం. గుత్తుల వానిపేట ఏరియాలో బాక్స్ కెనాల్‌కు ఇరువైపులా రూ.30లక్షలతో డ్రెయినేజీ నిర్మించాం.. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు,మునిసిపల్ చైర్మన్ వల్లభు నారాయణ మూర్తి, వైస్ చైర్మన్ కర్నేన రోజా రమణి సహకారంతో ఈపనులు చేపట్టాం."

● పాలకొల్లు అర్బన్

## అందరికీ ఇళ్లు డీడీలు అందజేసే గడువు పెంపు

**పాలకొల్లు టౌన్ :** ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో లబ్ధిదారుల వాటా నగదు డీడీలు తీసి ఇచ్చే గడువు ఈ నెల 15 వరకు ఉందని కమిషనర్ ఎ.రామ్మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రటకనలో తెలిపారు. టిడ్కో సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మిస్తున్న ఇండ్లకు లబ్ధిదారుల వాటాగా డీడీలు తీసి ఇచ్చే గడువు గతంలో 5వ తేదీ వరకు ఉందని ఇప్పుడు పొడిగించినట్టు శుక్రవారం ఒక ప్రటకనలో తెలిపారు. లబ్ధిదారులు ఎవరైనా డీడీలు అందజేస్తే త్వరితగతిన గడువులోపు చెల్లించాలని సూచించారు.

### హలో.. ఆంధ్రజ్యోతి

**మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.**

| | |
|---|---|
| పాలకొల్లు | : 99854 11548 |
| పాలకొల్లు అర్బన్ | : 97053 46813 |
| పాలకొల్లు టౌన్ | : 9966374187 |
| పాలకొల్లు రూరల్ | : 92485 25459 |
| యలమంచిలి | : 94915 55894 |

### సినిమా గైడ్ :

**పాలకొల్లు :**

| | |
|---|---|
| శ్రీ అన్నపూర్ణ | ఫిదా |
| శ్రీనివాస | ఏజెంట్ భైరవ |
| శ్రీనివాస మినీ | పటేల్ సార్ |
| శ్రీనివాసా డిజిటల్ | శమంతకమణి |
| రంజని | దర్శకుడు |
| దాసరి మినీ | వాసుకి |
| మారుతి | నిన్ను కోరి |

# జగన్ రాజకీయాలకు పనికిరాడు..

**సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అంగర**

**పాలకొల్లు అర్బన్ :** రాజకీయాల్లో విలువలు పాటించని వ్యక్తి వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన రెడ్డి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. గురువారం కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈమేరకు ఆయన 'ఆంధ్రజ్యోతి'తో శుక్రవారం మాట్లాడారు. రాజకీయాల్లో ఉన్నవారు నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని,ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి వేయాలని అనడం దారుణమని, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిని ప్రజలు గమనిస్తున్నారని అంగర పేర్కొన్నారు. మూడున్నరేళ్ల కాలంలో ఏ ఒక్క అభివృద్ధిని ప్రభుత్వం సాధించలేదనడం వారికే చెల్లిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిత్యం అడ్డుపడటమే జగన్ ఏకైక అజెండా అని అన్నారు. సీఎం పీఠంపైనే జగన్ దృష్టి తప్ప రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఆయన అజెండాలో లేదని అన్నారు. రాష్ట్ర ప్రగతిపై కనీస అవగాహన కూడా జగన్‌కు లేదని, ఇతర రాష్ట్రంలో నివాసం ఉండే వ్యక్తి, రాజకీయాన్ని కూడా వ్యాపారంగా చూసే వ్యక్తి జగన్ అని అంగర విమర్శించారు. సీఎం చంద్రబాబు అనునిత్యం రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని, రాష్ట్రం అభివృద్ధి చెం దడం జగన్‌కు నచ్చదని, రాష్ట్రం అభివృద్ధి చెందితే రానున్న కాలంలో జగన్‌కు ఇప్పుడున్న స్థానాలు కూడా దక్కవని, అం దువల్లే జగన్ అసహనంతో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నార ని ప్రభుత్వ విప్ అంగర పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. 2019లో వచ్చే ఎన్నికల్లో ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకే తిరిగి అధికారాన్ని రాష్ట్ర ప్రజలు కట్టబెట్టనున్నారని, ఈసంగతి తెలిసి నిరాశతో జగన్ ఇలా ప్రవర్తిస్తున్నారని, త నంతట ఆలోచన చేయలేకే ప్రైవేటు వ్యక్తులకు పార్టీని అప్పగించి తానుమత్రం వారానికో.... నెలకో రాష్ట్రానికి వచ్చి, చౌకబారు విమర్శలకు తిగుతున్న జగన్ వంటి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని అంగర పేర్కొన్నారు.



# నేను బతికే ఉన్నా..

**తహసీల్దార్‌కు విన్నవించుకున్న ఒక మహిళ**

**పాలకొల్లు :** 'నేను బతికే ఉన్నా.. మూడు నెలల క్రితం చనిపోయినట్టు మా వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు యడ్ల తాతాజీ ఈనెల 3న జరిగిన కౌన్సిల్ సమావేశంలో పేర్కొన్నారు.. ఈ ప్రకటనతో నా బంధువులు.. మిత్రులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు..' అని 12వ వార్డుకు చెందిన కంకిపాటి సూర్యావతి తహసీల్దార్ దాసిరాజుకు శుక్రవారం వినతి పత్రం అందజేసింది. తన భర్త సత్యనారాయణ రెండేళ్ల క్రితం చనిపోగా, ఎన్టీఆర్ భరోసా పథకంలో వితంతు పింఛన్ ఇటీవల మంజూరు కాగా ఈ నెల 2న ఏఎంసీ ఆవరణలో అందుకున్నానని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ యడ్ల తాతాజీ కూడా ఉన్నారని అయితే చనిపోయిన వారికి పింఛన్ ఎలా ఇస్తారని కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించడం, ఈ విషయం ఒక దినపత్రికలో (ఆంధ్రజ్యోతి కాదు) ప్రచురణ కావడంతో తన బంధుమిత్రులు ఆవేదన చెందుతూ తన కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వస్తున్నారని తెలిపారు. దయచేసి నేను చనిపోయానని అనుకుని తన పింఛన్ రద్దు చేయవద్దని సూర్యావతి వినతి పత్రంలో కోరారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సూర్యావతి



స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో భద్రాజీ

## క్షీరారామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సుబ్రమణియన్

**పాలకొల్లు అర్బన్ :** శ్రీక్షీరారామలింగేశ్వరస్వామిని ఆర్‌బీఐ డైరెక్టర్ ఆర్.సుబ్రమణియన్, జనరల్ మేనేజర్ జె. మేఘనాథ్, ఎస్.సుబ్బయ్య మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కల్యాణ మండపంలో బ్యాంక్ అధికారులను శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను, ఆలయ చరిత్ర పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్ డీజీఎం సి.నాగేశ్వరరావు, సీజీఎం జి.ఎల్.వి. కృష్ణారావు, డీజీఎం కె.భాస్కరరావు, స్థానిక మేనేజర్ ఎ. మురళీకృష్ణ, ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ, ట్రస్టీలు నాళం బాబి, కె.సత్యనారాయణరాజు, కె.సుబ్బారావు, టి. వెంకటేశ్వరరావు రాజామణి, సూర్యశ్రీ పాల్గొన్నారు.

## కౌన్సిలర్ శ్రీనివాసరావుకు పితృవియోగం

**పాలకొల్లు అర్బన్ :** 4వ వార్డు కౌన్సిలర్ బొబ్బిలి శ్రీనివాసరావు తండ్రి యాదవ సంఘం గౌరవాధ్యక్షుడు బొబ్బిలి వెంకటేశ్వరరావు(70) శుక్రవారం మృతి చెందారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల శ్రీకృష్ణ యాదవ సంఘ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు సంఘానికి చేసిన సేవలు మరువలేనివని సంఘ అధ్యక్షుడు కాకర్లమూడి తాతారావు, ప్రధానకార్యదర్శి ఇయ్యపు భాస్కరరావు, కోశాధికారి కర్రి శ్రీనివాస్, ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు సి.హెచ్.ఎన్.సత్యనారాయణ, ముగడ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, పలువురు సంఘ సభ్యులు తీవ్ర సంతాపం తెలిపారు. ఈసందర్భంగా కౌన్సిలర్ బొబ్బిలి శ్రీనివాస్‌ను పరామర్శించారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

**పాలకొల్లు టౌన్ :** వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అత్యవసర సమయంలో శుక్రవారం క్లబ్ సభ్యులు ఒక వ్యక్తికి రక్తదానం చేసి ఆర్థిక సహకారం అందజేసినట్టు క్లబ్ ప్రధాన కార్యదర్శి పేర్ల రాము తెలిపారు. స్థానిక బంగారువారి చెరువు గట్టుకు చెందిన మడిపల్లి శ్రీనివాసరావు అనే వ్యక్తికి ప్రాణాపాయ పరిస్థితులను తప్పించేందుకుగాను వాసవీ క్లబ్ సభ్యుడు మాటూరి వెంకటరవికుమార్, యండూరి రామ్ కుమార్ రక్తదానం చేశారు. క్లబ్ సభ్యులు కె.వి.ఆర్.కె. మోహన్ మందు ఖర్చుల నిమిత్తం రూ.1000 నగదును అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాటూరి కేశవగుప్త, పేర్ల రాము, శ్రీఖాకొల్లు కామేశ్వరరావు, కె.వి.ఆర్.కె.మోహన్ పాల్గొన్నారు.



డప్పువాయిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న కాపు సంఘ నాయకులు

## 'పాదయాత్రకు అనుమతి ఇవ్వాలి'

**పాలకొల్లు టౌన్ :** ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇచ్చే వరకు నిరసన కొనసాగుతుందని కాపు ఉద్యమ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల శ్రీరామ్ అన్నారు. శుక్రవారం గాంధీబొమ్మల సెంటర్‌లో డప్పులు వాయిస్తూ కాపు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కాపు నాయకులు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాపు ఉద్యమ నాయకుడు వంగా నర్శింహరావు, జక్కంపూడి కుమార్, బొలిశెట్టి గణపతి, పత్తి మల్లేశ్వరరావు, ముత్యాల ఉదయ్, పోతిరెడ్డి భాను, అనిశెట్టి బాబ్జి, సిద్దిరెడ్డి వెంకటరత్నం, బండారు సాయి, పెట్టా త్రిమూర్తులు, మారెళ్ళ అనిల్, అడపా స్వామి, పిల్లా వెంకట్, తోలేటి నరేష్ పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

## ఆలయాల్లో శ్రావణమాసం పూజలు

**పాలకొల్లు అర్బన్ :** శ్రావణమాసం పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున శ్రావణ గౌరీ దేవిని ఆహ్వానించి గృహాల్లో ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈసందర్భంగా శుక్రవారం పలు గృహాల్లో అమ్మవారిని కల శాలు, ప్రతిమల రూపంలో ప్రత్యేక పూజలు చేస్తారు. మంగళగౌరీ దేవిని శ్రావణ లక్ష్మిగా పూజిస్తే సర్వసంపదలకు, ఐదవ తనానికి లోటుండదని మహిళల నమ్మకం. ఈసందర్భంగా స్థానిక యడ్లబజారులోని కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొత్తలంక యర్రయ్య శర్మ, వెంకట రమణ, ఈవో మంత్రివాది రమణమ్మ, సిబ్బంది అన్నవరం, సి.హెచ్.రాంబాబు, ట్రస్టీలు బోణం ము నసబు, వేరుకొండ దుర్గాప్రసాద్, సత్తిబాబు, మంగాకుమారి, ఎల్.సత్యనారాయణ పాల్గొన్నారు. శుక్రవారం ఆలయంలో సుమారు 2వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు.



మౌన ప్రదర్శన నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

## పారిశుధ్య కార్మికుల మౌన ప్రదర్శన

**పాలకొల్లు అర్బన్ :** సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) పిలుపు మేరకు పారిశుధ్య కార్మికులు శుక్రవారం పట్టణంలో మౌన ప్రదర్శన చేపట్టారు.జీవో 279ని రద్దు చేయాలంటూ నల్లబ్యాడ్జీలు ధరించి, మౌన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కార్మిక సంఘ అధ్యక్షుడు ధనాల శ్రీనివాస్, ఆకుల అప్పారావు, అల్లం సాయి బాబా, ఆకుల వెంకట రమణ, అల్లం దుర్గారావు, ధనాల చినమావుళ్లు, పొట్నూరి హరిబాబు, మాడుగుల శ్రీనివాసరావు, ధనాల ఏడుకొండలు, బంగారు లక్ష్మీ, నీలాపు అప్పలమ్మ, నీలాపు నాగదేవి పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

## సీఎంపై చౌకబారు విమర్శలు మానుకోవాలి

**మొగల్తూరు :** రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ చౌకబారు విమర్శలు మానుకోవాలని ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బళ్ళ శ్రీను హితవు పలికారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీడీపీ మండల నేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల్లో గెలిచేందుకు సీఎంపై లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదంటూ జగన్ ప్రజలను రెచ్చగొడుతూ రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాల ఆటంకం కలిగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికుట్రలు చేసినా.. నంద్యాల ప్రజలు టీడీపీకే పట్టం కడతారన్నారు. సమావేశంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి యాతం పాండురంగారావు, పాలా రాంబాబు, పులపర్తి నానాజీ, డొల్లా రత్నం రాజు, కవురు నాగేశ్వరరావు, వర్ధనపు సుధాకర్, వేండ్ర నాగరాజు, కొల్లాటి బోగరాజు, యాళ్ళ శ్రీను, చెల్లుబోయిన పెద్దిరాజు, గుబ్బల చిన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సహకరించనందుకే అవిశ్వాస తీర్మానం

**పేరుపాలెం సహకార సంఘ ఉపాధ్యక్షుడు, పాలకవర్గం**

**మొగల్తూరు :** పేరుపాలెం సహకార సంఘ అధ్యక్షుడిగా రైతులకు సేవలందించడంలో సంఘ అధ్యక్షుడు మేళం వెంకట నారాయణ (గాంధీ) విఫలం కావడం వల్లే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు నోటీసులు అందించామని పేరుపాలెం సహకార సంఘ ఉపాధ్యక్షుడు చల్లా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సహకార ఎన్నికల్లో ఒప్పందం ప్రకారం చివరి రెండేళ్ల మేళం గాంధీకి సంఘ అధ్యక్ష పదవి ఇచ్చామన్నారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలో ఒక్క చెక్కుపై కూడా సంతకం చేయలేదని దీంతో సిబ్బంది వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ సంఘ రైతులకు రూ.17లక్షలు వచ్చినా అవి రైతులకు అందలేదన్నారు. ఈ కారణాలతోనే ఈనెల 18వ తేదీన తాము అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నామన్నారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు సత్తినేని సిద్దిసాయిబాబు, ఉంగరాల పాణి, బోగేశ్వరరావు, కవురు వెంకటేశ్వరరావు, వైదాని సత్యనారాయణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

**యలమంచిలి :** హిందూ ధర్మ రక్షణ మన కర్తవ్యం, వృత్తి ఏదైనా హిందువులంతా సోదరభావంతో పనిచేయాలనే ఉద్దేశంతో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని సమరసత సేవా ఫౌండేషన్ నేతృత్వంలో భక్తులకు రక్షా బంధన్ నిర్వహించారు. చేబ్రోలు వెంకట సుబ్బరాయ శర్మ, మణికంఠ నేతృత్వంలో భక్తులు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ధర్మప్రచారక్ మండలి సభ్యులు మన్నే కుమార స్వామి, చర్మన్ శ్రీనివాస్, సిబ్బంది డి.విజయకుమార్ పాల్గొన్నారు.

## రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలి

**పెనుగొండ :** తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు మండలంలోని చిన్నారులందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతా సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సిద్ధాంతం పీహెచ్‌సీలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పీహెచ్‌సీ అభివృద్ధి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎస్.రాకేష్, ఆర్.సౌమ్య, కమిటీ సభ్యులు కట్టా శ్రీనివాసరావు, గొడవర్తి శ్రీను, ఎంపీడీవో డీవీఎస్ పద్మిని పాల్గొన్నారు.

# నాణ్యత డొల్ల


నరసాపురంలో మధ్యలోకి పగుళ్లు ఏర్పడిన సిమెంట్ రోడ్

**కొత్త సీసీ రోడ్లకు పగుళ్లు**

**నాణ్యత లేమి కారణమంటున్న ప్రజలు**

**నరసాపురం అర్బన్ :** ప్రభుత్వ సొమ్ముతో గత రెండేళ్లుగా ప్రతిష్ఠాత్మకంగా అన్ని గ్రామాల్లోనూ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఉపాధి హామీ, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో వేసిన ఈ రోడ్లు కొన్ని గ్రామాల్లో అప్పుడే పగుళ్ల తీస్తున్నాయి. మండలంలోని గొంది, నవరసపురం, చిట్టవరం, మల్లవరం లంక, మల్లవరం గ్రామాల్లో వేసిన రోడ్లు రెండేళ్ళ కూడా కాకుండానే పగుళ్ల తీయడానికి కారణం నాణ్యత లేమితో పాటు దమ్ముచక్రాల ట్రాక్టర్లు తిరగడం వల్లేనని స్థానికులు చెబుతున్నారు. ఇది నాణ్యతా లోపాన్ని కూడా చాటి చెబుతోంది. మరో పక్క సీసీ రోడ్లు నిర్మించే సమయంలో సరైన సాంకేతిక అంశాలు పరిగణనలోకి తీసుకోకపోవడం కూడా రోడ్లకు పగుళ్ల ఏర్పడడానికి కారణం ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక నుంచి నిర్మించే రోడ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.



### అధికారుల పర్యవేక్షణ ఉండాలి..

రోడ్ల నిర్మాణ దశలో ఇంజనీరింగ్ విభాగం తీసుకోవాల్సిన జాగ్రత్తలు సరిగా తీసుకోవాల్సి ఉంది. అంతే కాకుండా రోడ్డు నిర్మించాక మితిమీరిన బరువుతో కూడిన మట్టి ట్రాక్టర్లు తిరగకుండా చూడాలి. ఈ జాగ్రత్తలు తీసుకోకపోతే లక్షలు కుమ్మరించి పోసిన రోడ్లు ఇలా పగుళ్ల ఏర్పడక తప్పదు. అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి.

**- ఎం రామాంజనేయులు, వేములదీవి**

### ప్రజలు, అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి...

గతంలో ఎన్నడూ లేని విధంగా దళిత వాడల్లో కూడా సీసీ రోడ్లు నిర్మించడం సంతోషం అయితే మనం వేసుకొన్న రోడ్లను మనమే కాపాడుకోవాలి. అటు అధికారులు, ఇటు ప్రజలు కూడా రోడ్ల పరిరక్షణలో బాధ్యతగా మెలగాలి. మరిన్ని సంవత్సరాల పాటు భద్రంగా ఉండేటట్టు జాగ్రత్తలు తీసుకోవాలి.

**- సిర్రా ఆశీర్వాదం, చిట్టవరం**



# రైతులు అడంగల్‌ను సరిచూసుకోవాలి

**గ్రామ దర్శిలో తహసీల్దార్ స్వామి నాయుడు**

**యలమంచిలి :** రైతులు వెబ్ ల్యాండ్ అడంగల్‌లో ఉన్న సమాచారం, తమ పాస్‌బుక్‌లో ఉన్న సమాచారంతో సరిచూసుకుని తప్పులుంటే సరిచేయించుకోవాలని తహసీల్దార్ వి.స్వామినాయుడు అన్నారు. శుక్రవారం గ్రామ దర్శిలో భాగంగా అబ్బిరాజుపాలెంలో పర్యటించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రైతులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులు డ్రెయిన్ సదుపాయం లేకపోవడంతో సాగునీరు కాల్వలో మురుగు నీరు కలుస్తోందని చెప్పడంతో ఉపాధి హామీ పథకం కింద తాత్కాలిక కచ్చా డ్రెయిన్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. చెత్త తరలింపు కోసం పెరుగులంకలో స్థలం కేటాయిస్తామని తెలిపారు. గ్రామంలోని 202 నెంబరు అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉన్న పెంకుటింట్లో నిర్వహిస్తున్నారని స్థానికులు చెప్పడంతో ఆ కేంద్రాన్ని పరిశీలించి, తాత్కాలికంగా కమ్యూనిటీ హాల్ భవనంలోకి మార్చేందుకు సర్పంచ్ సాహెబ్ సుముఖత చూపారని తెలిపారు. తాడివారిపేటలో రోడ్డు వేయడానికి త్వరలో అనుమతిస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని 202,203 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి చిన్నారుల హాజరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు కేంద్రాలకు సంబంధించిన హాజరు పట్టీలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శిరిగినీడి రామకృష్ణ, మాజీ సర్పంచ్ వలవల ఆంజనేయులు, వలవల శివరామకృష్ణ, కార్యదర్శి వి.పూర్ణబాబ్జి, వీఆర్వో కె.నాగేశ్వరరావు, కొంబత్తుల వెంకటేశ్వరరావు, నక్కా సూర్యనారాయణ, నెంబరు బొర్రా రాంబాబు, నిమ్మల ఆదినారాయణ, వై.కృష్ణ భగవాన్, శిరిగినీడి నారాయణస్వామి పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడుగుతున్న తహసీల్దార్ స్వామినాయుడు

## అమ్మవారి ఆలయ ప్రాంగణంలో స్థలం కేటాయించాలి

**మొగల్తూరు :** ముత్యాలపల్లి గ్రామంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గ్రామానికి తాగునీరు అందించే ఓహెచ్ఆర్ ట్యాంకును తొలగిస్తున్నందున బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచ్ కొపనాతి పల్లయ్య కోరారు. శుక్రవారం ఆలయ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సర్పంచ్ హాజరై గ్రామంలో తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమ్మవారి స్థలం కేటాయించాలని ఈవో ఎం.మురళీ వీరభద్రరావును కోరారు. దీంతో ఆయన పాలకవర్గ సభ్యులతో సమావేశమై ఆలయం వద్ద 24 గంటలు మంచినీరు అందిచే విధంగా ట్యాంకు నిర్మిస్తామని హామీ ఇస్తే తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థలం కేటాయిస్తామన్నారు. సమావేశంలో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ దాసరి అమ్మాజీ బాబి, పాలకవర్గ సభ్యులు బొక్కా రాంబాబు, నాగిడి భగవాన్, కొల్లాటి బోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ముద్రగడ'పై విమర్శలు దారుణం

**పెనుగొండ :** కాపులకు చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చమంటే నిరంకుశంగా వ్యవహరిస్తూ కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభంపై విమర్శలు చేయించడం దారుణమని వైసీపీ జిల్లా కార్యదర్శి కాకిలేటి బాపిరాజు అన్నారు. శుక్రవారం పెనుగొండ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎందరో కాపు యువకులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. సమావేశంలో పేరిచర్ల నాగశ్రీను, తిరుపతి వెంకటేశ్వరరావు, తోలేటి శ్రీను, ముద్దూరి శ్రీనివాస్, ఆగిశెట్టి వంటి పాల్గొన్నారు..

## ఎరువుల యాజమాన్యం పాటించాలి

**పెనుగొండ :** సిఫారసుకు మించి ఎరువుల యాజమాన్యం పాటించడం, విచక్షణ రహితంగా పురుగు మందులు వాడకం వల్ల అనర్థాలే ఎక్కువగా జరుగుతాయని పెనుగొండ మండల వ్యవసాయాధికారి వై. రాఘవేంద్రరావు అన్నారు. శుక్రవారం పెనుగొండ మండలం నడిపూడి చెరుకువాడ శివారు చిన్నంవారిపాలెంలో చంద్రన్న క్షేత్రాలను సందర్శించి ఇన్‌పుట్స్‌ను పంపిణీ చేశారు. ఏఈవో వి.భానుప్రకాష్, కె.పావని, ఎంపీఈవోలు ఎ. మనోజ్‌కుమార్, ఎం.అనంత సతీష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా కార్యదర్శిగా సురేష్‌రాజు



**యలమంచిలి :** టీడీపీ జిల్లా కార్యదర్శిగా గంగడపాలెం గ్రామానికి చెందిన ముదునూరి సురేష్ రాజును ఎంపిక చేసినట్టు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నుంచి ఉత్తర్వులు అందాయని సురేష్‌రాజు శుక్రవారం తెలిపారు. సురేష్‌రాజు 15 ఏళ్లగా టీడీపీకి సేవలందిస్తున్నారన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారిలో సురేష్ రాజు ఒకరని మండలంలో పలువురు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ బోణం నాని, ఏఎంసీ వైస్ చైర్మన్ చిట్టూరి ఆంజనేయులు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు, ఎంపీటీసీల ఛాంబర్ అధ్యక్షుడు కడలి గోపాలరావు, కొప్పినీడి సర్వేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు ఆరుమిల్లి రామశ్రీనివాస్, మాతా రత్నంరాజు ఉన్నారు.

## 507 మంది విద్యార్థినులకు రుబెల్లా వ్యాక్సిన్

**బుట్టాయగూడెం :** బూసరాజుపల్లి గిరిజన గిరుకుల బాలికల పాఠశాలలోని 507 మంది విద్యార్థినులకు రుబెల్లా, తట్టు వ్యాక్సిన్లను వేశామని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజేశ్వరశర్మ తెలిపారు. శుక్రవారం నందాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పర్యవేక్షణలో ఐదో నుంచి పదో తరగతి విద్యార్థినుల వరకు వ్యాక్సిన్ వేశారని తెలిపారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వి.పెద్దిరాజు, ఎంపీహెచ్ఈవో వై.నరేష్, రవికుమార్, ఏఎన్ఎం సావిత్రి, హెల్త్ అసిస్టెంట్‌లు ఎస్.బొజ్జి, శేఖర్, పాఠశాల ఏఎన్ఎం మంగ, ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ యు.షీలా, ఎ.వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా వరి నాట్లు..!

### వరుణుడి కరుణతో ఏజెన్సీలో 900 హెక్టార్లలో పూర్తయిన నాట్లు


బూసరాజుపల్లి సమీపంలోని చెరువు క్రింద పొలాల్లో వరి నాట్లు వేస్తున్న మహిళలు

**బుట్టాయగూడెం :** సార్వా సీజన్ ప్రారంభంతో పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో వరి నాట్లు ఊపందుకున్నాయి. మండల వ్యాప్తంగా జలాశయాలు, పంట కాల్వలు, చెరువులు, కొండవాగుల కింద సాగునీటి సదుపాయాలు ఉన్న ప్రతి చోట వరి నాట్లు జోరందుకున్నాయి. గడచిన ఐదు రోజులుగా ప్రతి రోజు ఉదయం పూట వర్షాలు ఏజెన్సీని పలకరిస్తూ ఉండడంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. వారం క్రితం వరకు వర్షాలు అంతంతమాత్రంగానే ఉండడంతో వరి నాట్లు కూడా మందగించాయి. దీంతో నేల తడవడమే గగనంగా ఉంది. తర్వాత రోజుల్లో నిత్యం వర్షాలు కురుస్తుండడంతో ఏజెన్సీ రైతులు వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. వరుణుడు పుణ్యమా అంటూ ఇప్పటి వరకు 50శాతం వరి నాట్లను పూర్తి చేశారు. నెలాఖరులోగా వరి నాట్లు పూర్తవుతాయని వ్యవసాయాధికారులు స్పష్టం చేశారు. వర్షాలు ఆలస్యంగా కురవడమే నాట్లు ఆలస్యానికి కారణమని, గడచిన నాలుగు రోజులుగా పుష్కలంగా వర్షాలు పడుతున్నాయని, మండల వ్యాప్తంగా 1810 హెక్టార్లలో వరినాట్లు వేయవలసి ఉండగా ఇప్పటివరకు సుమారు 900 హెక్టార్లలో నాట్లు వేశారని మండల వ్యవసాయాధికారిణి బి.సుమలత తెలిపారు. ఇక వాణిజ్య పంటల సాగు విషయానికి వస్తే గతంకన్నా ప్రత్తి పంట సాగు పెరిగిందని ఏవో తెలిపారు. మొక్కజొన్న పంట విస్తీర్ణం కూడా పెరగవచ్చన్నారు. వీటితోపాటు అపరాల సాగు జరుగుతుందని, పెసర పంటను 15 హెక్టార్ల వరకు సాగు చేశారన్నారు. ముందు ముందు కంది పంటను సాగు చేస్తారని తెలిపారు. పంటలను సాగు చేస్తున్న రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులను సాధించాలన్నారు. జంక్ మూడు టన్నులు ఉన్నదని కావలసిన రైతులు కార్యాలయంలో సంప్రదించాలని, జిప్సం కూడా సిద్ధంగా ఉందని తెలిపారు.

 
జీలుగుమిల్లి.. పట్టిసంలో అమ్మవార్లను అలంకరించిన దృశ్యం

## అమ్మవార్లకు 'శ్రావణ' పూజలు

**జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి శ్రీజగదాంబ అమ్మవారికి శ్రావణశుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకుడు పురిగళ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి మహిళా భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. గ్రామంలో పలు ఆలయాల్లో మహిళలు ఇళ్ల వద్ద అమ్మ వారి ప్రతిమను ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**పోలవరం మండలంలో..** వరలక్ష్మి వ్రతాలను మహిళలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పోలవరం, పట్టిసం, గుటాలతో పాటు గోదావరి పరివాహక గ్రామాల్లోని మహిళలంతా తెల్లవారుజామునే గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవాలయాల్లో అమ్మవారి విగ్రహాల వద్ద ముందుగా బారులు దీరారు. అమ్మవారికి ప్రీతికరమైన పలు రకాలు వంటకాలు చేసి ఆలయాల్లో నైవేద్యం సమర్పించారు.

**టి.నర్సాపురం మండలంలో..**మహిళలు తెల్లవారు జామున తల స్నానం ఆచరించి భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకున్నారు. మహిళలు, బాలికలు ముందుగా గణపతి పూజ నిర్వహించి తమ స్వగృహాల్లో వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకున్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**జీలుగుమిల్లి :** మండలంలో పలు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్టు జంగారెడ్డిగూడెం డివిజినల్ ఇంజనీర్ ఎ.రమేష్ తెలిపారు. మైసన్నగూడెం, రాచన్నగూడెం, పి.నారాయణపురం, ములగలంపల్లి, కుక్కునూరు, వేలేరుపాడు విద్యుత్తు ఉపకేంద్రాలకు ఉదయం 8గంటల నుంచి 1గంట వరకు సరఫరా నిలపుదల చేస్తున్నట్టు చెప్పారు.

**టి.నర్సాపురం మండలంలో..** తిరుమలదేవిపేట, మక్కినవారిగూడెం, టి.నర్సాపురం, బండివారిగూడెం గ్రామాలకు శనివారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో డీఈ రవికుమార్ తెలిపారు.

## 9న ఐటీడీఏలో ఆదివాసీ దినోత్సవం

**బుట్టాయగూడెం :** కోటరామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఆవరణలో ఈనెల 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తామని ఐటీడీఏ ఏపీవో సిహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అధ్యక్షతన గిరిజన సంస్కృతి, సంప్రదాయ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆదివాసీలంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## బెల్టు షాపులపై పోలీసుల దాడి

**జీలుగుమిల్లి :** అంకన్నగూడెం, పూచికపాడు గ్రామాల్లో అక్రమంగా బెల్టు షాపులపై ఎస్ఐ పి.చెన్నారావు ఆధ్వర్యంలో సిబ్బందితో శనివారం దాడి చేశారు. 90 బాటిళ్లను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారైనట్టు ఎస్ఐ తెలిపారు. మద్యం అమ్ముతున్న సత్యనారాయణ, రామారావుపై కేసు నమోదు చేశామన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

**టి.నర్సాపురం :** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎస్.చిట్టెమ్మ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మెట్టగూడెం, అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కె.విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.



 
కొయ్యలగూడెంలో జగన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు.. బైనగూడెంలో చంద్రబాబు దిష్టి బొమ్మను దహనం చేస్తున్న వైసీపీ నాయకులు

# జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేతల ఆగ్రహం

**కొయ్యలగూడెం :** ప్రతిపక్ష నేత జగన్ సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రజలే బుద్ధి చెప్పుతారని ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు అన్నారు. జగన్ వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం కొయ్యలగూడెం ప్రధాన సెంటర్‌లో జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలు ఆయనలో ఉన్న ఫ్యాక్షన్ రూపానికి నిదర్శనమన్నారు. అనంతరం జగన్ దిష్టి బొమ్మను టీడీపీ నాయకులు దహనం చేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, రాచూరి మదన్, అడపా సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

**బైనగూడెంలో సీఎం దిష్టిబొమ్మ దహనం..**

దెయ్యాలు వేదాలు వల్లించినట్టు టీడీపీ నాయకులు ప్రవర్తిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విమర్శించారు. మండలంలోని బైనగూడెంలో సీఎం చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మను వైసీపీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఒక బహిరంగ సభలో జగన్ మాట్లాడిన వ్యాఖ్యలకు రాద్ధాంతం చేస్తున్నారని, నేరుగా అసెంబ్లీ సాక్షిగా జగన్‌ను ఉరి తీయాలని సీఎం అనడంలో తప్పు లేదా అని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్నారని ఏమైనా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి గంగరాజు, గొడ్డాటి నాగేశ్వరరావు, గంజిమాల రామారావు, మట్టా శ్రీనివాస్, దాసరి విష్ణు, కంభంపాటి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


తోటగొంది పునరావాస గ్రామంలో ప్రతిష్ఠించిన గంగానమ్మ అమ్మవారి విగ్రహం

## పునరావాస గ్రామంలో గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**పోలవరం :** పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురైన నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస గ్రామంలో శుక్రవారం గ్రామదేవత గంగానమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వింజరం గ్రామ సమీపంలో తొటగొంది నిర్వాసితులకు పునరావాసం ఏర్పాటు చేసి గ్రామ దేవత ఆలయం మాత్రం నిర్మించలేదు. దాంతో గ్రామస్థులు శుక్రవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు. దాంతో అక్కడ నిర్వాసితులు మాట్లాడుతూ పోలవరం ఏజెన్సీలో గతంలో గ్రామ దేవతలకు, పోతురాజు అయ్యవార్లకు పూజలు నిర్వహించేవారమని, పునరావాస గ్రామాల్లో పూర్తిస్థాయిలో విగ్రహాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. గృహాలతో పాటు గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించాలని కోరారు.

## ప్రజా సేవ



### సేవలోనే సంతృప్తి ఉంది

**డాక్టర్ హుస్సేన్ అహ్మద్, తణుకు**

"ప్రజా సేవలోనే సంతృప్తి పొందుతా. దీనిలో భాగంగానే చాలా కాలంగా పేద విద్యార్థులకు విద్యనందిస్తున్నా. మా పాఠశాల ద్వారా ప్రభుత్వా సుపత్రిలో ఉన్న పేషెంట్లకు అల్పాహారం అందిస్తున్నాం. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా మొబైల్ వ్యాన్‌తో ఇంటింటికి వెళ్లి వైద్యసేవలందిస్తున్నాం. కదల్లేని పేదలకు మా సొంత ఖర్చులతో వారి ఇంటికి వెళ్లి మందులు కూడా అందిస్తున్నాం. అక్కడికి వెళ్లిన తరువాత వారు చూపించే ప్రేమమరువలేనిది."

● తణుకు

## గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 1,2 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 5న డెలివరీ ఇస్తారు.. ఫోన్: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 1,2 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 5న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 1,2 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 5న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776.

- తణుకు రూరల్

## హలో.. ఆంధ్రజ్యోతి

**మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.**

| | | |
|---|---|---|
| తణుకు | : | 9985411556 |
| తణుకు టౌన్ | : | 9652889592 |
| తణుకు అర్బన్ | : | 9966228918 |
| తణుకు రూరల్ | : | 9666662909 |
| అత్తిలి | : | 9848964821 |
| ఇరగవరం | : | 9652889592 |

## సినిమా గైడ్

**తణుకు :**

| | |
|---|---|
| లక్ష్మి | నిన్ను కోరి |
| మినీ లక్ష్మి | రాధ |
| నరేంద్ర | జాప్ హర్రీ మెట్ స్వెజాల్ |
| మినీ నరేంద్ర | వశం |
| శ్రీచిత్ర | డీజే..దువ్వాడ జగన్నాథమ్ |
| వెంకటేశ్వర | గౌతమ్‌నంద |
| ప్రత్యూష | దర్శకుడు |
| ప్రత్యూష మినీ | ఫిదా |

**అత్తిలి :**

| | |
|---|---|
| వెంకట్రామ | శమంతకమణి |
| కనకదుర్గ | నిన్ను కోరి |

# హౌస్ ఫుల్

- నిండుగా హాస్టళ్లు
- లక్ష్యం మేరకు విద్యార్థుల చేరిక
- ఫలించిన ప్రచార వ్యూహం



**తణుకు :** మళ్లీ హాస్టళ్లు విద్యార్థులతో కళకళలాడుతున్నాయి. ప్రభుత్వం చేపట్టిన ప్రచారంతో విద్యార్థులను హాస్టళ్లలో చేర్చేందుకు తల్లిదండ్రులు కదిలారు. ఈ నేపథ్యంలో అన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు (బీసీ హాస్టల్) నూరుశాతం విద్యార్థులతో ఉన్నాయి. హాస్టళ్ల స్థాయికి తగిన విధంగా విద్యార్థులు ఉన్నట్టు సమాచారం. గతంలో విద్యార్థులు హాస్టళ్లలో చేరడానికి ఆసక్తి చూపకపోవడంతో భారీగా ఖాళీలు ఉండిపోయేవి. దీంతో ప్రభుత్వం చాలా హాస్టళ్ల మూసివేతకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కొన్ని హాస్టళ్లు మూత పడ్డాయి కూడా.. అయితే ప్రభుత్వ ప్రచారంతో ఈ ఏడాది మళ్లీ హాస్టళ్లలో విద్యార్థుల చేరిక పెరిగింది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులను హాస్టల్స్‌లో చేర్చుకుంటారు.తణుకు డివిజన్ పరిధిలో సుమారు 3 హాస్టళ్ల వరకూ ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఒక్కొక్క హాస్టల్‌లో 50 నుంచి 75 మంది విద్యార్థులు ఉండాలి. అంతకు మించి ఉన్నా పరవాలేదు. అంతకు తక్కువగా మాత్రం ఉండకూడదు. అయితే గత రెండేళ్లగా హాస్టళ్లలో నూరుశాతం విద్యార్థుల చేరిక గగనంగా ఉండేది. ఈ సారి మాత్రం నూరుశాతం విద్యార్థులు జాయినయ్యారు. హాస్టళ్లు తెరవకముందు విద్యార్థులు తక్కువ ఉన్న హాస్టళ్ల పరిధిలో వార్డెన్‌తో సహా సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ పిల్లలను చేర్పించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అది సత్ఫలితాలను ఇవ్వడంతో నూరుశాతం విద్యార్థుల చేరికకు మార్గం సుగమమైంది. ప్రతీ ఏటా విద్యార్థులకు నాలుగు జతలు బట్టలు, పెట్టే, దుప్పట్లు, నెలకు 62 రూపాయలు చొప్పున కాస్మోటిక్ చార్జీలు అందజేస్తున్నారు. ఇలాంటి సౌకర్యాలు కల్పించడం వల్ల బీసీ హాస్టళ్లలో విద్యార్థులు చేరుతున్నారు.

### లక్ష్యాల మేరకు విద్యార్థులు చేరారు : జి.లక్ష్మీప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి

హాస్టళ్లలో ప్రభుత్వ నిబంధనలు మేరకు ఉండాల్సిన విద్యార్థులు ఉన్నారు. ప్రతీ ఏటా తల్లిదండ్రుల్లో మార్పువస్తుంది. ఏడాదికేడాదికి విద్యార్థులు పెరుగుతున్నారు. ఈ ఏడాది హాస్టళ్లలో పూర్తి స్థాయిలో విద్యార్థులు చేరడమే దీనికి నిదర్శనం..



జగన్ వ్యాఖ్యలకు నిరసనగా నరేంద్ర సెంటర్‌లో ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులు

# జగన్‌ను అరెస్టు చేయాలి

### టీడీపీ నాయకుల డిమాండ్ - నరేంద్ర సెంటర్‌లో నిరసన ప్రదర్శన

**తణుకు :** జగన్‌ను అరెస్టు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు అన్నారు.స్థానిక నరేంద్ర సెంటర్‌లో శుక్రవారం జగన్ వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆందోళన చేశారు.గవర్నర్ వెంటనే జగన్ బైలు రద్దు చేసి అరెస్టు చేయాలని పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబును నడి రోడ్డులో కాల్చి చంపాలనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలన్న జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ముళ్లపూడి వెంకట కృష్ణారావు అన్నారు. జగన్ చెప్పేవి నవ రత్నాలు కాదని నకిలీ రాళ్లు మాత్రమేనని జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కోశాధికారి మెరిపో వినోద్‌బాబు అన్నారు.ప్రజలను రెచ్చగొట్టేవ్యాఖ్యలు చేయడం మంచి పరిణామం కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బసవా రామకృష్ణ, మాజీ మునిసిపల్ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, జెడ్‌పీటీసీ ఆత్మకూరి బుల్లిదొర రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ, పితాని రామ్మోహనరావు,టీడీపీ జిల్లా నాయకులు తోట సూర్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు మోహనరావు, తమరాపు పల్లపరావు, తాతపూడి మారుతీరావు, ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి,మండల టీడీపీ అధ్యక్షుడు పితాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్‌కు అంతరాయం

**తణుకు:** తణుకు పట్టణంలోని డీ2 పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డీఈ ఎస్.జనార్దనరావు చెప్పారు. కొండాలమ్మ పుంతరోడ్డు, ఇరగవరం కాలనీ, మునిసిపల్ కార్యాలయ ప్రాంతం,హైవేరోడ్డు, ఉండ్రాజవరం జంక్షన్లలో విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### కార్యకర్తలకే పథకాలు : బీజేపీ

**తణుకు అర్బన్:** జన్మభూమి కమిటీల వల్ల నిజమైన అర్హులకు పథకాలు అందకుండా పోతున్నాయని బీజేపీ కౌన్సిలర్ మల్లిన వెంకట రాధా కృష్ణారావు అన్నారు. బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. జన్మభూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు అన్ని పథకాలు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. పించన్లు కూడా సక్రమంగా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### రూరల్ ఎస్ఐగా వెంకట రమేష్



**తణుకు రూరల్ :** తణుకు రూరల్ ఎస్ఐగా సిహెచ్.వెంకట రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడి మండలం రామకృష్ణాపురానికి చెందిన వెంకట రమేష్ గతంలో పాలకోడేరు, భీమవరం వన్‌టౌన్ స్టేషన్లలో ఎస్ఐగా పనిచేశారు. ప్రస్తుతం భీమవరం వన్‌టౌన్ నుంచి ఇక్కడకి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు కృషి చేస్తానన్నారు. జాతీయ రహదారిపై దువ్వ, తేతలి కూడళ్ల వద్ద ప్రమాదాల నివారణ చర్యలు చేపడతానన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్యాస్ బండలు నెత్తిపై పెట్టుకుని నిరసన

# సీపీఎం వినూత్న నిరసన

**తణుకు:** కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేత ఉపసంహరించుకోవాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి పీవీ ప్రతాప్ అన్నారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ బండలు నెత్తిన పెట్టుకుని పుల్లపొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. దీనిలో భాగంగా ప్రతాప్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుంటే గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయడం దారుణమన్నారు. బీజేపీ ప్రజల ప్రభుత్వం కాదని పెట్టుబడిదారులు,కార్పొరేట్‌కు అనుకూల ప్రభుత్వమన్నారు. పెట్రోల్, డీజిల్, జీఎస్‌టీ పేరుతో ప్రజలకు చార్జీలు వేస్తున్నారన్నారు.ఇపుడు గ్యాస్ సబ్సిడి ఎత్తి వేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. సీపీఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలను ఆకాశానికి ఎత్తి వేసి అధికారంలోకి వచ్చాక బారాలు బండ పడేస్తున్నారన్నారు. గ్యాస్ సబ్సిడి ఎత్తి వేయడం వల్ల ప్రజలు మళ్లీ పుల్లల పొయ్యిలు వాడుకునే పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ. అజయకుమారి, పి.దక్షిణామూర్తి, జి. పద్మ, ఎన్. అచ్చాయమ్మ, ఆర్. కృష్ణవేణి, బళ్ల చిన వీరభద్రం,టి. సుమ పాల్గొన్నారు.


విజయచాముండేశ్వరి అమ్మవారి సన్నిధిలో పూజలు

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం పూజలు

**అత్తిలి:** అత్తిలిలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిరిసంపదలు కలుగజేసే పండుగగా హిందువులు వరలక్ష్మి వత్రాన్ని చేస్తుంటారు. అత్తిలిలో స్వయంభూగా వెలిసిన విజయ చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కందుల సత్యనారాయణ, ఎం. వీరరాఘవులు, కనకదుర్గమ్మ ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.






### ఆర్‌టీసీ సమాచారం

- ❖ విశాఖపట్టణం వెళ్లే సూపర్ లగ్జరీ - 9.15, 9.30 గంటలకు.
- ❖ తణుకు -బీహెచ్ఈఎల్ వెళ్లే సూపర్‌లగ్జరీ -రాత్రి 8.30, అదే విధంగా 9.00
- ❖ బీహెచ్ఈఎల్ వెళ్లే ఇంద్ర ఏసీ రాత్రి. 11.15
- ❖ తణుకు -విశాఖపట్టణం (సూపర్‌లగ్జరీ ) ఉ.9.30
- ❖ తణుకు -బీహెచ్ఈఎల్ గరుడ ఏసీ రా. 9.50
- ❖ తణుకు -సింధనూరు వెళ్లే సూపర్ లగ్జరీ మధ్యాహ్నం 12.15
- ❖ తణుకు -తిరుపతి సూపర్ లగ్జరీ రాత్రి 6.45 గంటలకు

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

| | | |
|---|---|---|
| తణుకు | : | 9985411556 |
| తణుకు టౌన్ | : | 9573299422 |
| తణుకు అర్బన్ | : | 9966228918 |
| తణుకు రూరల్ | : | 9666662909 |
| అత్తిలి | : | 9848964821 |
| ఇరగవరం | : | 9652889592 |


అత్తిలి బస్టాండ్ సెంటర్‌లో జగన్ దిష్టి బొమ్మ దహనం


రేలంగిలో టీడీపీ నాయకుల ర్యాలీ

# టీడీపీ నాయకుల రాస్తారోకో

**ఇరగవరం:** ప్రతిపక్ష నేత జగన్ నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా సీఎంపై చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని జడ్పీటీసీ చుక్కా సాయిబాబు అన్నారు. శుక్రవారం రేలంగి గ్రామంలో జగన్ వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మాటలు అతని మనస్తత్వానికే అద్దం పడుతున్నాయన్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉండి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. జగన్ సీఎం అయితే ప్రజలకు ఇచ్చేది నవరత్నాలు కాదని నకిలీ రత్నాలు మాత్రమేనని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వేండ్ర నాగ రాజేశ్వరరావు, సెక్రటరీ చిట్టాల సత్యనారాయణ, ఎంపీటీసీ కామన ఏడుకొండలు, కాపు నాయకులు గంధం బాబ్జి, బీసీ జిల్లా నాయకులు కునుకు జనార్దన్, వంక సోమచంద్రరావు, మల్లిపూడి శివ, పాతూరి వెంకట్రావు, గుడాల శ్రీనివాసరావు, చేబ్రోలు వేణు, వీరబాబు, బాలాజీ, సత్యనారాయణ, సాయి, నాగేంద్ర పాల్గొన్నారు.

### జగన్ దిష్టిబొమ్మ దహనం

**అత్తిలి మండలంలో...**

**అత్తిలి:** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబునాయుడిని నడి రోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదన్న ప్రతిపక్ష నాయకుడు జగన్ మాట్లాడటం చూస్తుంటే అతనిలో ఫ్యాక్షనిజం బయట పడుతుందని ఎంపీపీ కేతా సత్యనారాయణ ధ్వజమెత్తారు. అత్తిలి బస్టాండ్ సెంటర్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో అధిక సంఖ్యలో జనం తరలి వచ్చి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనాల ఆదినారాయణ, ఆళ్ల సత్యనారాయణ, కందుల సత్యనారాయణ, కందుల రామకృష్ణంరాజు, శరకడం అప్పారావు, సీహెచ్ చినవీరభద్రరావు, చేకూరి సోమయ్య, వెలగల ప్రసాదరెడ్డి, పూతినీడి శ్రీనివాసరావు, మన్నెం దానయ్య పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**ఇరగవరం :** ఆసుపత్రి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని అభివృద్ధి కమిటీ చైర్మన్ కోటిపల్లి సత్యనారాయణ, సర్పంచ్ తానేటి దాసు అన్నారు. శుక్రవారం ఇరగవరం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఆసుపత్రి వద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆసుపత్రికి మరమ్మతులు, పారిశుధ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. వైద్యుడు ఎస్. రాకేష్ మాట్లాడుతూ ఇప్పటికే ఎంఆర్ వ్యాక్సిన్ పీహెచ్‌సీ పరిధిలోని పిల్లలందరికీ వేశామన్నారు. వి. వెంకటేశ్వరరావు, ఎం. రాధాకుమారి, వెంకటలక్ష్మి, చవ్వాకుల సత్యనారాయణ పాల్గొన్నారు.


పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న సభ్యులు


వేలంపాటలో పాల్గొన్న తహసీల్దార్ కనకరాజు, తదితరులు

## వక్ఫ్ భూముల వేలం పాట వాయిదా

**అత్తిలి:** ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ భూముల వేలం పాట గందరగోళ పరిస్థితుల మధ్య శుక్రవారం వాయిదా పడింది. అత్తిలి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 25.65 ఎకరాలు, తాళ్లూరు గ్రామంలోని 4 ఎకరాలు వక్ఫ్ భూములకు సంబంధిత పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించడానికి తహసీల్దార్ బి. కనకరాజు వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ షేక్ మీరాసాహెబ్‌లు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులు వేలం పాట వద్దకు తామ భూములను కొనుగోలు చేసుకున్నామని అధికారులకు తెలిపారు. తమ పూర్వీకుల నుంచి భూములు సాగు చేస్తున్నామని ఎప్పుడూ వేలంపాట పెట్టని భూములను ఇప్పుడు పెట్టడం ఏమిటని నిలదీశారు. భూముల డ్యాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని కోర్టు పరిధిలో ఉందని చెప్పడంతో వేలం పాట నిలుపుదల చేశారు.


ఉనికిలిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కేతా సత్యనారాయణ

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### ఎంపీపీ కేతా సత్యనారాయణ

**అత్తిలి :** ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉనికిలి గ్రామంలో జిల్లా గ్రామీణ సంస్థ మహాత్మా గాంధీ జాతీయ పథకం సంయుక్తంగా ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా మూడు కిలో మీటర్ల దూరంలో 1100 మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దాసం బాబ్జి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు తాళ్లూరి సరస్వతి, సర్పంచ్ చేకూరి వెంకట సత్యవతి, వెలుగు ఏపీఎంవో మురళి, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కాంతారావు, చేకూరి సోమయ్య పాల్గొన్నారు.


కంచాల మోతలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కాపు నాయకులు

## ముద్రగడ పాదయాత్రను ఆపడం రాజ్యాంగ ఉల్లంఘనే

### కాపు నాయకులు రమేష్, విష్ణు

**తణుకు :** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను ఆపడం రాజ్యాంగ ఉల్లంఘనే అని కాపు నాయకులు అనుకుల రమేష్, కొమ్మన విష్ణు అన్నారు. శుక్రవారం తణుకు-పైడిపర్రు సర్కిల్ వద్ద 'ఆకలి కేకలు-కంచాల మోతలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిర్లంపూడి, ఉభయ గోదావరి జిల్లాల్లో 9 వేల మంది పోలీసులను చంద్రబాబు ఇబ్బంది పెడుతున్నారన్నారు. పాద యాత్రకు అనుమతి ఇస్తే కేవలం 500 నుంచి 1000 మంది పోలీసులు ఉంటే పాదయాత్ర సాఫీగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ములగాల శ్రీను, యర్రంశెట్టి మణికంఠ, గంధం శ్రీను, సుబ్బారావు, పంగం నాని, ములగాల శ్రీను, తలుకాయల సురేష్, రమేష్, గంధం సురేష్ పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం..

### నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**ఇరగవరం :** మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు డీఈ ఎస్. జనార్దన్ తెలిపారు. అర్జునుడుపాలెం, కొత్తపాడు, కంతేరు, పొదలాడ, కత్తవపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఆయన తెలిపారు.

**అత్తిలి మండలంలో..**

**అత్తిలి:** అత్తిలి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోగల గ్రామాల్లో కూడా శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ జనార్దన్ తెలిపారు.

### నేడు సంచార వైద్యసేవలు

**తణుకు రూరల్ :** రేలంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు, కావలిపురం గ్రామాల్లో శనివారం సంచార వైద్య సేవలు అందిస్తామని కొవ్వూరు ఉపవైద్యాధికారి శైలజ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అత్తిలి కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అప్పలస్వామి

**అత్తిలి :** అత్తిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి. అప్పలస్వామి అన్నారు. అత్తిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం టౌన్ కార్యదర్శి శీలబోయిన దుర్గారావు అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ కళాశాల శిథిలావస్థకు చేరిందని నూతన భవన నిర్మాణానికి కోటి ముప్పై లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ నూతన భవన నిర్మాణం చేపట్టలేదన్నారు. సమస్య వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అనంతరం కళాశాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడిగా కాశీ కిషోర్, కార్యదర్శిగా ఎస్.అచ్యుత్ ఎన్నికయ్యారు. సభ్యులుగా ఎన్.విజయ్, బి. జాను, పి. పూర్ణ, జయప్రకాష్, టి. బాబ్జి, డి. రాజులు, విప్పర్తి ఉపేంద్ర, కె. దండ్రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవ



### ఎస్సీ, ఎస్టీ నిధులు మంజూరుకు కృషి

**సింగం సుబ్బారావు, 1వ వార్డు కౌన్సిలర్**

వార్డు అభివృద్ధిలో కౌన్సిల్ సహకారం ఎంతో ఉంది. ప్రధానంగా సీసీ డ్రెయినేజీలు, సీసీరోడ్లు నిర్మాణం జరిగాయి. బాపూజీ పుంత రోడ్డుకు ఎంతో కాలంగా ఇబ్బందులు పడుతున్నారు.దీనిలో చాలాభాగం నిర్మాణం పూర్తి చేశాం. వార్డులో ఉన్న పార్కును దాతల సహకారంతో పాటు సొంత నిధులతో అభివృద్ధి చేశాం. వార్డులో ఎక్కువ శతం ఎస్టీవార్డు కావడం వల్ల ఎస్సీ ఎస్టీ నిధులు ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉంది. వీరికి నిధులు మంజూరు అయ్యేలా నా పదవి కాలంలో కృషి చేస్తాను.

● తాడేపల్లిగూడెం అర్బన్



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్

## రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు సహకరించండి

**మునిసిపల్‌చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్**

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

పట్టణానికి సుదీర్ఘ కాలంగా కలగా ఉన్న రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి సహకరించాలని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం పట్టణాన్ని సందర్శించడానికి వచ్చిన స్మార్ట్ ఏపీ ఫౌండేషన్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి డాక్టర్ కృష్ణయ్యతో పట్టణాభివృద్ధిపై సమీక్షించారు. పట్టణంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధిని వివరించారు. రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు రూ.17కోట్లు నిధులు అవసరం కానున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సహకరించేలా చూడాలని ఈసందర్భంగా చైర్మన్ కృష్ణయ్యను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రూ.84 కోట్లతో డీపీఆర్‌ను పంపినట్టు చైర్మన్ వివరించారు. పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులను డీపీఆర్‌లో సమగ్రంగా వివరించామని ప్రభుత్వ నిధులు ఇప్పించేందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో వైస్‌చైర్మన్ కిల్లాడి ప్రసాద్, కౌన్సిలర్లు కొల్లిరమావతి, పట్నాల రాంపండు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి టీడీపీ శ్రేణులు కృషి చేయాలి

**త్వరలో నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ఆమోదయోగ్యంగా సీఎం చంద్రబాబు నిర్ణయం**

**హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పాలి ప్రసాద్**



సమావేశంలో మాట్లాడుతున్న హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పాలి ప్రసాద్

**తాడేపల్లిగూడెం టౌన్ :** తాడేపల్లిగూడెంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో నిర్ణయం తీసుకోనున్నారని రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పాలి ప్రసాద్ పేర్కొన్నారు. తాడేపల్లి గూడెం నియోజకవర్గానికి సంబంధించి బూత్ కమిటీల ఏర్పాటు విషయమై గణేష్ నగర్‌లోని మారిశెట్టి కాంప్లెక్స్‌లో టీడీపీ శ్రేణులు, కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త యాలి నాని అధ్యక్షతన నిర్వ హించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా టీడీపీ శ్రేణులు బాధ్యతగా పనిచేస్తేనే పార్టీ వారికి సానుకూలంగా సహకరి స్తుందనే విషయాన్ని శ్రేణులు గ్రహించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు గాని పనితీరు మార్చుకుని, పార్టీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలన్నారు. తాడేపల్లిగూడెం నియోజక వర్గంలో జరుగుతున్న పరిమాణాలన్నింటినీ పార్టీ నిశితదృష్టితో పరిశీలిస్తోందన్నారు. నియోజకవర్గంలోని సమస్యల సత్వర పరిష్కారానికి చంద్రబాబుతో సహా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి కృషి చేస్తున్నట్టు వివరించారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. మరో అతిథి గా పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల జగదీష్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని జాతీయస్థాయి పార్టీగా నిలబెట్టడంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త యాలి నాని మాట్లాడుతూ కార్యకర్తల బలమే పార్టీ బలమని భావించాల్సి ఉందన్నారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ నాయకులతో ఎంతో సంయమనం పాటిస్తున్నప్పటికీ ఆ పార్టీ నేతలు అలుసుగా తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పరిస్థితులను అధిష్టానం చెందకు తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో పార్టీశ్రేణులంతా తీవ్ర నిరాశతో ఉన్నారని, ఈ పరిస్థితిలో మార్పురాకపోతే తాము పార్టీలో కొనసాగడం కష్టసాధ్యమని పేర్కొన్నారు. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లకుండా ముఖ్యమంత్రి, జిల్లా అధ్యక్షురాలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి తదితరులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసేలా కృషి చేయాలని పాలి ప్రసాద్‌ను బొలిశెట్టి కోరారు. ఇదే అభిప్రాయాన్ని పార్టీ సీనియర్ నేత పాలూరి వెంకటేశ్వరరావు, మరికొందరు నాయకులు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తాటికాయల వీరన్ననాయుడు, కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలుసులమ్మకు భక్తుల తాకిడి

**తాడేపల్లిగూడెం టౌన్ :** బలుసులమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా బలుసులమ్మ అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వెలవలపల్లి ప్రదీప్ శర్మ, గోపీనాథశర్మ, మల్లిఖార్జునశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లవెంకటేశ్వరరావు, రంగమ్మల ఆర్థిక సహాయంతో అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ నిర్వహకుడు శ్రీరంగం అంజి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. 10వ వార్డు కౌన్సిలర్ పద్మప్రియ సోదరి చెన్నై వాస్తవ్యులు వివేక్, శరణ్య దంపతుల కుమారుడి తులాభారం సందర్భంగా 8 కేజీలు బెల్లం అందించారు. కార్యక్రమంలో కళ్యాణం రామచంద్రరరావు, కౌన్సిలర్ బడుగు వెంకటేశ్వరరావు, నలగంచు రాంబాబు, గుండుమోగుల సురేష్,నీలం సురేష్, పాతూరు యూత్ నాయుడు బాలాజీ, అడ్డాల సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలో వేచిఉన్న భక్తులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

## మంత్రిపై విమర్శలు తగవు

**తాడేపల్లిగూడెం టౌన్ :** దేవాదాయశాఖ మంత్రి, బీజేపీ నాయకులపై టీడీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తూ ప్రజల్లో నైతికంగా దిగజారిపోతున్నారని యెగ్గిన నాగబాబు ధ్వజమెత్తారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బీజేపీ నేత యెగ్గిన నాగబాబు తదితరులు మాట్లాడారు. మంత్రి మాణిక్యాలరావు, ఆయన బంధువర్గంపై ఆరోపణలు చేయడం సరికాదని ఖండించారు. మంత్రిపై అసంబద్ధ ఆరోపణలు, విమర్శలు చేయడం మునిసిపల్ వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్ పనిగా పెట్టుకున్నారన్నారు. నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ మంత్రిని విమర్శించే నైతికఅర్హత వైస్ చైర్మన్‌కు లేదని పేర్కొన్నారు. రాజకీయాలతో సంబంధం లేని గట్టింమాణిక్యాలరావు తన కైండ్‌నెస్ ఫౌండేషన్ ద్వారా దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నారని అటువంటి వ్యక్తిపై కూడా కిల్లాడి ప్రసాద్ ఆరోపణలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ కోట రాంబాబు, దళిత మోర్చా నేత యాళ్ళ నాగేశ్వరరావు, ముప్పిడి సురేష్‌రెడ్డి, రాయగాని భాస్కర్, సత్యనారాయణ పాల్గొన్నారు.



జగన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీడీపీ శ్రేణులు

## జగన్ దిష్టిబొమ్మ దహనం

**తాడేపల్లిగూడెం టౌన్ :** రాష్ట్రంలో అసమర్థుడు ప్రతిపక్ష నేతగా ఉండడం తెలుగు ప్రజల దౌర్భాగ్యమని రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పాలి ప్రసాద్ దుయ్యబట్టారు. తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడు జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భఃగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఏ రాష్ట్రంలోని ఏ ప్రతిపక్ష నేతా వినియోగించిన అసభ్య పదజాలాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుపై మాట్లాడడం ఘోరతప్పిదమని పాలి ప్రసాద్ పేర్కొన్నారు. . నియోజకవర్గ సమన్వయకర్త యాలి నాని, మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మునిసిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు

## ● జీవో 279ను రద్దు చేయాలి

**తాడేపల్లిగూడెం అర్బన్:** మునిసిపల్ కార్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉన్న జీవో 279ను రద్దు చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. జాయింట్ యాక్షన్ పిలుపులో భాగంగా జీవో 279 రద్దు కోరుతూ మునిసిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం కార్మికులు నల్ల రిబ్బనులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయకుడు జగ్గు రాము, ఏఐటీయూసీ నాయకుడు తాడికొండ వాసు మాట్లాడుతూ ప్రభుత్వం దీనిపై స్పందించకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘం నాయకులు ధనాల శ్రావణ్‌కుమార్, ఉప్పాటి నాగరాజు, ధనాల రాజు, అల్లం పూర్ణిమా, అల్లం నరేంద్రకుమార్, కొల్లి శ్రీను, ధనాల రవి, మండెల్లి అంజిబాబు పాల్గొన్నారు.



రక్తపరీక్షా శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న లయన్స్ క్లబ్ జిల్లా కోర్డినేటర్ పదమ్‌కుమార్ గుప్త

## 'లయన్స్' సేవలను విస్తరించాలి

**● జిల్లా కోర్డినేటర్ పదమ్‌కుమార్ గుప్త**

**తాడేపల్లిగూడెం అర్బన్ :** లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని లయన్స్ క్లబ్ జిల్లా కోర్డినేటర్ పదమ్‌కుమార్ గుప్త సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత రక్తపరీక్షలు, గుండె జబ్బుల పరీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ రీజినల్ కోర్డినేటర్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పత్సా వెంకటేశ్వరరావు, సుంకర శ్రీనివాస్, కోశాధికారి మదన్ మోహన్ అగర్వాల్, కొండూరి సుబ్రహ్మణ్యం, సీహెచ్ ఎస్ఎన్‌మూర్తి, వై.ఆంజనేయస్వామి పాల్గొన్నారు.

**కొండ్రుప్రోలులో కొత్త పింఛన్లు పంపిణీ**

**తాడేపల్లిగూడెం రూరల్** : కొండ్రుప్రోలులో నూతనంగా మంజూరు చేసిన పింఛన్‌లను ఎంపీటీసీ పసల గణేశ్వరరావు శుక్రవారం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన అందరికీ పింఛన్లను ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్‌బాబు, గ్రామ పెద్దలు ప్రసాద్ పాల్గొన్నారు.

**13న బహుజన రచయితల వేదిక**

**తాడేపల్లిగూడెం అర్బన్** : ఈనెల 13న స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో బహుజన రచయితల వేదిక నిర్వహిస్తున్నట్టు మాల సంఘాల జేఏసీ జిల్లా నాయకుడు గుంపుల సత్యకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ సమ్మేళనానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత బహుజన కళాకారులు, రచయితలు, కవులు, హాజరవుతారన్నారు.



# చెరువు వేలం పాట నిలుపుదల చేయండి

## మంత్రికి మాధవరం మహిళల వినతి



మంత్రి మాణిక్యాలరావుకు వినతిపత్రం అందిస్తున్న వట్టి శైలజ, తమ్మిశెట్టి లక్ష్మీకృష్ణ

**తాడేపల్లిగూడెం రూరల్** : మాధవరం ఊర చెరువు వేలం పాట నిలుపుదల చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన వట్టి శైలజ, తమ్మిశెట్టి లక్ష్మీకృష్ణ మంత్రి మాణిక్యాలరావుకు శుక్రవారం వినతిపత్రం అందించారు. తమ తాతల నాటి నుంచి ఆ చెరువు మంచినీటి చెరువుగా ఉంటోందని ప్రస్తుతం భారీగా వేలం పలకడంతో చెరువులో రసాయనాలు, కోడి వ్యర్థాలు పడవేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ చెరువులో భవానీ భక్తులు పూజలు నిర్వహించే మహిళలు స్నానాలు కూడా చేస్తుంటామని ఈ చెరువును పరిరక్షించాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చేపల వేలం పాట పూర్తిగా నిలుపుదల చేయడం సరికాదని, అయితే చెరువులో ఏవిధమైన రసాయనాలు, వ్యర్థాలు కలపకుండా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అప్పుడు కూడా పాటదారుడు రసాయనాలు కలిపితే వారి పాట రద్దు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్తిరాఘవరావు, తమ్మిశెట్టి సోమేశ్వరరావు, తమ్మిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛత పక్వాడా చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

## ● ఉద్యాన కళాశాలలో 'స్వచ్ఛత పక్వాడా'

**తాడేపల్లిగూడెం రూరల్** : వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో పలు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. చెత్త, కలుపు మొక్కలను తీసి అనంతరం కళాశాల తరగతి గదులు ప్రయోగశాలలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.సుధావాణి, డాక్టర్ ఎన్. ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

## ● 13న రేలంగి జయంతి వేడుక

**తాడేపల్లిగూడెం రూరల్** : హాస్యనట చక్రవర్తి పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య 107వ జయంతిని వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో రేలంగి జయంతి ఉత్సవ నిర్వహణపై అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. ధవళ సత్యం కళామిత్రమండలి, రాష్ట్ర భాషా సాంస్కృతిక వ్యవహారాల శాఖ సహకారంతో ఆగస్టు 13న బీవీఆర్ కళాకేంద్రంలో రేలంగి జయంతి నవ్వుల పండుగను నిర్వహిస్తున్నట్టు మంత్రి వివరించారు. 6,7 తేదీల్లో మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల్లో, 8న నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. 13న సాయంత్రం 6గంటలకు బీవీఆర్ కళాకేంద్రంలో రేలంగి జయంతి కార్యక్రమం ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా కామెడీ స్కిట్స్, పేరడీ సాంగ్స్, హాస్యపు పాటల పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## ● నేడు తాడేపల్లిగూడెం మండల పరిషత్ సమావేశం

**తాడేపల్లిగూడెం రూరల్** : తాడేపల్లిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రామాంజ నేయశర్మ శుక్రవారం తెలిపారు. ఎంపీపీ గన్నమని దొరబాబు అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మంత్రి మాణిక్యాలరావు, జడ్పీ చైర్మన్ బాపిరాజు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు.

## ● విద్యుత్ అధికారుల నెంబర్లు

**విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు, విద్యుత్ వినియోగ సమస్యలు, సేవలకు ఈ విద్యుత్ అధికారులను సంప్రదించవచ్చు.**

| | |
|---|---|
| లోడ్‌మానిటరింగ్ సెల్ | - 94931 77806 |
| ఏఈ నార్త్ (గూడెం) | - 9440 812750 |
| ఏఈ సౌత్ (గూడెం) | - 94408 12749 |
| ఏఈ రూరల్ (గూడెం) | - 94408 12751 |
| ఏఈ ఎస్ఎన్(గూడెం) | - 94408 12752 |
| ఏడీఈ (గూడెంటౌన్) | - 94408 12716 |
| ఏడీఈ (గూడెం రూరల్) | - 94408 12717 |
| డీఈ, తాడేపల్లిగూడెం | -94408 12705 |
| ఏఈ, తణుకు | - 94408 12719 |
| తణుకు (టౌన్ ఏఈ -1) | - 94408 12758 |
| ఏఈ (తణుకు-2) | - 94408 17663 |
| ఏఈ (తణుకు రూరల్) | - 94408 12759 |
| ఏఈ (ఇరగవరం) | - 94408 12760 |
| ఏఈ (అత్తిలి) | - 944081 2757 |
| ఏఈ (గణపవరం) | - 944081 2756 |
| ఏఈ, (నిడమర్రు) | - 944081 2754 |
| ఏడీఈ (గణపవరం) | - 94408 12718 |
| ఏఈ, చేబ్రోలు | - 94408 12755 |
| ఏఈ, గొల్లగూడెం (ఉంగుటూరు) | -73822 99891 |

## మౌంజిపాడులో ఉచిత వైద్యశిబిరం

**పెంటపాడు** : మౌంజిపాడులో శుక్రవారం బొమ్మిడి సొసైటీ అధ్యక్షుడు మైలవరపు గోపాలకృష్ణ సహకారంతో ఏలూరు ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్టు పర్యవేక్షకుడు నాగబుజ్జి తెలిపారు. సర్పంచ్ గజ్జల రామకృష్ణ, ఉపసర్పంచ్ కె.శ్రీనివాసరావు, కార్యదర్శి బుజ్జమ్మ, వైద్యులు సాగర్, ప్రియాంక, భవ్య, నిత్య, హర్షిణి, పీఆర్వో ఆనంద్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పెంటపాడు** : జువ్వలపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని అలంపురం, మాధవరం 11 కేవీ ఫీడర్లలో శనివారం మరమ్మతులు నిర్వహిస్తున్నట్టు విద్యుత్ శాఖ డీఈ జనార్దనరావు తెలిపారు. ఈ నేపథ్యంలో పెంటపాడు మండలంలో అలంపురం, ప్రత్తిపాడు, రాచర్ల, వల్లూరుపల్లి, దర్శిపర్రు, బీ కొండేపాడు, మీనవల్లూరు, రామచంద్రపురం, కోరుమిల్లి, చింతపల్లి, రావిపాడు, బోడపాడు తాడేపల్లిగూడెం రూరల్ మండలంలో మారంపల్లి, నవాబ్‌పాలెం, కృష్ణయ్యపాలెం, నందమూరు గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## రుణాలను సద్వినియోగించుకోవాలి

**పెంటపాడు** : ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగించుకుని ఆర్థికంగా రాణించాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. పెంటపాడుకు చెందిన చంద్రకళ ఎస్సీ కార్పొరేషన్ రుణంతో ఏర్పాటు చేసిన వస్త్రాల దుకాణాన్ని శుక్రవారం ప్రారంభించారు. జడ్పీటీసీ వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ అప్పన్న, రాష్ట్రరైతు కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు వీరరాఘవరెడ్డి, టీడీపీ జిల్లా మహిళా కార్యదర్శి కృష్ణవేణి, మండల టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపసర్పంచ్ చినగోపిరెడ్డి పాల్గొన్నారు.



పెంటపాడులో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న మండల టీడీపీ నాయకులు

# అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు

## పెంటపాడులో జగన్ దిష్టిబొమ్మ దహనం

**పెంటపాడు** : ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి కనీస విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడ్ని కాల్చి చంపినా తప్పులేదని విమర్శలు చేయడం పట్ల టీడీపీ నాయకులు మండిపడ్డారు. పెంటపాడు ఎస్సీ కాలనీలో శుక్రవారం వైసీపీ అధినేత జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ ఇటువంటి విమర్శలకు దిగుతున్నారన్నారు. ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, టీడీపీ జిల్లా మహిళా కార్యదర్శి దాసరి కృష్ణవేణి మాట్లాడుతూ రానున్న రోజులలో జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ మాట్లాడుతూ కేసులున్న జగన్‌కు చంద్రబాబునాయుడ్ని విమర్శించే స్థాయి లేదన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, తెలుగు యువత జిల్లా నాయకుడు రాజాని సాంబశివ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అలమండ నర్సింహారావు, ఏఎంసీ డైరెక్టర్లు సత్యనారాయణ, కొండపల్లి చినశ్రీను, టీడీపీ నాయకుడు సుభాకర్ పాల్గొన్నారు.

## ● విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

**పెంటపాడు** : వల్లూరుపల్లిలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. జాయ్ గుడ్ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచ్ మల్లిపూడి జాయ్‌బాబు జన్మదినం సందర్భంగా గర్భిణులకు, అంగన్‌వాడీ పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు, స్వీట్లు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. వర్షాలకు ఇళ్లు కోల్పోయిన బెల్లంకొండ కేదారేశ్వరరావు, జానకమ్మలకు జాయ్‌బాబు రూ.2,500, దంగేటి వీరన్న రూ.వెయ్యి, దయ్యం ఆంజనేయులు రూ.వెయ్యి, ఎంపీటీసీ మడిపల్లి పుష్పవతి రూ.500 మొత్తం రూ.5,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రార్థనా కేంద్రం వ్యవస్థాపకురాలు మల్లిపూడి జమాయమ్మ, పాస్టర్ జైబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు మేకల పద్మ, బాదంపూడి వెంకాయమ్మ, ఏఎన్ఎం రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## ● ఎయిర్‌మెన్ ఉద్యోగాల ఉచిత శిక్షణ కోసం నేడు అభ్యర్థుల ఎంపిక

**పెంటపాడు** : యువజన సేవల విభాగం, సెట్‌వెల్ ఆధ్వర్యంలో భారత వైమానిక దళంలో ఎయిర్‌మెన్ ఉద్యోగాల నియామకం కోసం నిర్వహించే పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చే నిమిత్తం పెంటపాడు డీఆర్ గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎ.శ్యాంబాబు తెలిపారు. ఎంపికకు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, 13-1-1998 నుండి 27-6-2001 మధ్య జన్మించివారై ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఎంపికకు హాజరు కావాలని ఆయన కోరారు.

## ● తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ

**తాడేపల్లిగూడెం రూరల్** : తల్లిపాలే బిడ్డకు సంజీవిని అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సిహెచ్ దుర్గాభవాని పేర్కొన్నారు. మాధవరంలో సెక్టార్‌లోని అంగన్‌వాడీ కార్యకర్తలతో తల్లిపాల వారోత్సవాలపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ప్రతీ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ఆవశ్యకతను తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలారి పరిమళ, ఎంపీటీసీలు మాదాసు వరలక్ష్మి, పసల వెంకలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సోలార్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న డీఈ జనార్దనరావు, టెక్నికల్ ఏఈడీ జంగమేశ్వరరావు

# డీఈ కార్యాలయంలో సోలార్ వెలుగులు

**తాడేపల్లిగూడెం అర్బన్** : తాడేపల్లిగూడెం ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో సోలార్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఈ కార్యాలయం పైన సుమారు రూ.30 లక్షలతో 22 కిలోవాట్స్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్న సోలార్ ప్లాంట్‌ను 2017 మార్చిలో ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉత్పత్తి చేసే సోలార్ విద్యుత్‌తో కార్యాలయం మొత్తం నడవడమే కాకుండా మిగులు విద్యుత్ 7,411 యూనిట్లను గ్రిడ్‌కు ఇస్తున్నారు. డీఈ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఈ జనార్దనరావు మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌ను వ్యవసాయ అవసరాలకు వినియోగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. 5 హార్స్ పవర్ గలిగిన పంపుసెట్లను ఏర్పాటు చేసేందుకు సబ్సిడీ ఇస్తోందన్నారు. బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసుకుని మీసేవ ద్వారా రూ.55 వేలు చెల్లిస్తే నెట్‌క్యాప్ ద్వారా మిగిలిన సొమ్మును ప్రభుత్వం అందిస్తుందని డీఈ చెప్పారు. 5హార్స్‌పవర్ బోరుకోసం ప్రభుత్వం రూ.4.25లక్షలు మంజూరు చేస్తుందన్నారు. గృహ వినియోగదారులు ఒకటి, రెండు, మూడు కిలో వాట్స్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్న సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. గృహ వినియోగానంతరం మిగిలిన విద్యుత్‌ను వినియోగదారుల నుంచి గ్రిడ్ కొనుగోలు చేస్తుందన్నారు.

## సినిమాలు

**తాడేపల్లిగూడెం :**

| | |
|---|---|
| రంగమహల్ | ఫిదా |
| లక్ష్మీనారాయణ-1 | వాసుకీ |
| లక్ష్మీనారాయణ-2 | దువ్వాడ జగన్నాథం |
| శేషమహల్ | నిన్నుకోరి |
| చలపతి | మాయామాల్ |
| వెంకట్రామా | గౌతమ్‌నంద |
| శ్రీపద్మజ | దండుపాళ్యం-2 |





## ప్రజా సేవ



### గ్రామాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

**బి.రాంబాబు, సర్పంచ్, కొండేపూడి**

కొండేపూడి గ్రామాభివృద్ధికి పార్టీలతో సంబంధం లేకుండా అందరినీ కలుపుకుంటూ అభివృద్ధి చేస్తున్నా. ఇప్పటికే అధ్వానంగా ఉన్న పాలకోడేరు-కొండేపూడి రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే శివరామరాజు సహకారంతో రూ.10కోట్లతో రహదారిని ఏర్పాటు చేయించుకున్నాం. రూ.10 లక్షలతో ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా పైపులైన్‌ను ఏర్పాటు చేశా. అంతే కాకుండా గ్రామంలో కొన్ని రహదారులను లక్షల రూపాయలతో నిర్మించాం. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న వంతెన నిర్మాణ ఏర్పాటులో మాత్రం పనులు ముందుకు వెళ్ళడం లేదు. ఆ వంతెన నిర్మాణానికి కూడా సహకరించాలంటూ ఎమ్మెల్యే శివరామరాజు దృష్టికి తీసుకువెళ్ళాం. ఎమ్మెల్యే సహాయసహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా.

● పాలకోడేరు



## సినిమాలు

**ఆకివీడు :**


| | |
|---|---|
| విజయ ఏసీ | ఫిదా |
| విజయ మినీ ఏసీ | గౌతమ్ నందా |
| వెంకటలక్ష్మి | నక్షత్రం |
| సంగీత | దిగ్బంధన |
| శ్రీవెంకట గంగారత్నం | ----- |



అధ్వానంగా సిద్ధాపురం- కాళింగపాలెం రహదారి



ఐభీమవరంలో దళితవాడకు వెళ్లే రహదారి పరిస్థితి



నీటితో నిండిన కుప్పనపూడి రహదారి

# చినుకు పడితే గ్రామాలు చిత్తడే..

**ఆకివీడు రూరల్ :** డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడం, గ్రామాలలో కచ్చా డ్రెయిన్లు తవ్వకపోవడం, రహదారులు గోతులు మయంగా మారడంతో గ్రామాలకు వెళ్ళే రహదారులు, గ్రామాలలోని వీధులన్నీ వర్షం కురిస్తే చాలు చెరువుల్లా మారుతున్నాయి. జలమయమాయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని రహదారులన్నీ జలమయమై నీళ్ళు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నీరు రోడ్ల పెనే నిలిచిపోతున్నది. ఎమ్మెల్యేశివ ముందు చూపుతో రూ. 50లక్షలుతో బాబ్‌కార్ట్ యంత్రాన్ని ప్రత్యేకంగా రప్పించి నియోజకవర్గంలో అందుబాటులో ఉంచి ప్రతీ సమావేశంలో కచ్చా డ్రైన్‌లు తవ్వకానికి ఉపయోగించుకోమని సూచిస్తున్నా స్థానిక నేతలు స్పందించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. నీరు నిలిచిపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా మారుతోంది. ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య నివారించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన నీరందించాలంటే విజ్జేశ్వరం ప్రాజెక్టే శరణ్యం

**కాళ్ళ :** జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందాలంటే విజ్జేశ్వరం ప్రాజెక్టుకు రూ.1000కోట్లు కేటాయించాలని స్వాతంత్ర్యసమరయోధుడు, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఎంవి సూర్యనారాయణరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరుపాడులోని ఆయన స్వగ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ గ్రామానికి సాగునీటి కాలువల ద్వారా నీరు అందుతుందని, ఆ నీరు కలుషితంగా రావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురై వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రతీ గ్రామంలో బ్రాంచి ఛానల్స్ ద్వారా శివారు ప్రాంతాలకు నీరు వెళుతుందని, డెల్టాలో గ్రామప్రజలు త్రాగడానికి స్వచ్ఛమైన నీరు లభ్యం కావడం లేదన్నారు. ప్రభుత్వం ఆర్వోప్లాంట్‌లను దాతల ద్వారా ఏర్పాటు చేసినా ఆ నీటిని తాగడానికి ప్రజలు ముందుకు రావడం లేదని, మోకాలినొప్పులు వస్తాయన్న అపోహ ప్రజల్లో ఉందన్నారు. తాగునీటిని అందించాలంటే రాష్ట్ర ప్రభుత్వం విజ్జేశ్వరం ప్రాజెక్టును ఏర్పాటు చేయాలన్నారు. డెల్టాలో ఉన్న సాగునీటి కాలువల్లో 11మేజర్ కెనాల్స్ ఉన్నాయని, సాగునీటి వ్యవస్థ మురుగుకాలువల వ్యవస్థ కలిసి ఉన్నాయన్నారు. ఎగువలో మురుగుకాలువ, దిగువలో పంటకాలువగా ఉండటం వల్ల కలుషిత నీరు వస్తుందన్నారు. మేజర్ కాలువల్లో ప్రస్తుతం కలుషిత నీరే లభిస్తుందన్నారు. ఈ విషయాన్ని గతంలో అనేక మంది నిపుణులు సర్వే లు నిర్వహించారన్నా రు. ఆ సర్వేల్లో కలుషిత నీరు వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని, స్వచ్ఛమైన నీరు ఏర్పాటు చేయాలంటే గోదావరి నుంచి నేరుగా పైపులైన్ ద్వారా నీటిని గ్రామాలకు అందించాలని 2006లో ప్రతిపాదనలు చేశారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. శాశ్వత పరిష్కారం కోసం గోదావరి నీటిని విజ్జేశ్వరం నుంచి శివారు ప్రాంతాలకు పైపులైన్ ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు.



ఎం.వి. సూర్యనారాయణరాజు

## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**పాలకోడేరు :** ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ పాలకోడేరు మండల కార్యదర్శి దిడ్ల రవికుమార్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాల ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం గొరగనమూడి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగాలు రాక ఎంతోమంది నిరుద్యోగ యువతీ, యువకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఉద్యోగాల భర్తీని కోరుతూ ఈనెల 7వ తేదీన జరిగే ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



గొరగనమూడిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం, ప్రత్యేక పూజలు

**కాళ్ళ :** శుక్రవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. శ్రావణశుక్రవారం, వరలక్ష్మివ్రతం కావడంతో పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో వారి నివాసాల్లోనే శ్రావణశుక్రవారం పూజలను చేశారు. ఉదయం నుంచి గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ప్రధాన దేవాలయాలైన కాళ్ళకూరు వెంకటేశ్వరస్వామి ఆలయం, కనకదుర్గమ్మ ఆలయం, ఏలూరుపాడులో పుంతలోముసలమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. స్వామి వార్లను, అమ్మ వార్లను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను కూడా అందించారు. సాయంత్రం సమయంలో ఆలయ ప్రాంగణంలో భజనా కార్యక్రమాలను ఘనంగా సాగించారు.

### అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు

**పాలకోడేరు :** వరలక్ష్మి వ్రతం పూజలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మిమాతకు నూతన వధువులు, మహిళలు ప్రత్యేకంగా ఉపవాసాలతో పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి శుభం కలగాలని పూజలు చేశారు. వరలక్ష్మివ్రతంతో అన్ని గృహాలు మామిడితోరణాలతో దర్శనమిచ్చాయి.



ఏలూరుపాడులో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న భక్తులు

## ఏలూరుపాడులో సీసీ రోడ్డు నిర్మాణం

**కాళ్ళ :** ఏలూరుపాడు గ్రామంలో రెండు ఎస్సీ ప్రాంతాల్లో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.40లక్షలతో సిమ్మెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని గ్రామసర్పంచ్ మంతెన ఆంజనేయరాజు శుక్రవారం తెలిపారు. గ్రావెల్, మెటల్ రోడ్డు ఉన్న ప్రాంతంలో శాశ్వత సిమ్మెంట్ రోడ్డు వేస్తున్నామన్నారు. 350మీటర్లు ఒకచోట, మరోచోట 350మీటర్లు సిమ్మెంట్ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. శుక్రవారం నాడు ఈ పనులు ప్రారంభించామన్నారు. నాలుగైదు రోజుల్లో సిమ్మెంట్ రోడ్డు పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ రోడ్లు వేయడం వల్ల ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఏలూరుపాడులో సబ్‌ప్లాన్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు

## కొత్త పింఛన్ల పంపిణీ

**కాళ్ళ :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులకు అందిస్తున్నామని కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ అన్నారు. దొడ్డనపూడిలో కొత్త పింఛన్లు శుక్రవారం అందించారు. వీటి మంజూరుకు ఎమ్మెల్యే శివరామరాజు కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. మండలంలో 200 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసి పింఛన్లు అందిస్తున్నామన్నారు.

### శృంగవృక్షంలో 33 పింఛన్లు

**పాలకోడేరు :** ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు ఎప్పుడూ ముందుంటుందని టీడీపీ నాయకుడు కలిదిండి కృష్ణంరాజు అన్నారు. శృంగవృక్షం గ్రామంలో కొత్తగా మంజూరైన 33 పింఛన్లను గ్రామస్థులకు శుక్రవారం అందించారు. కలిదిండి కృష్ణంరాజు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన ప్రతీఒక్కరికి పింఛన్లను అందిస్తున్నామన్నారు.

## సర్వ జగత్తుకు మూలం వేదం

**ఆకివీడు:** శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం రాత్రి ఆకివీడులోని ఆర్యవైశ్య కల్యాణమందిరంలో వేద సభ నిర్వహించారు. నిర్వాహకుడు కొల్లిపర లక్ష్మణరావు మాట్లాడుతూ వేదం సర్వ జగత్తుకు మూలమన్నారు. శ్రావణమాసంలో వేద పఠనం చేయడం దేవతలకు ప్రీతి కలిగిస్తుందన్నారు. ఇది చాలా శ్రేష్ఠమన్నారు. సుమారు 50 మంది వేద పండితులు నాలుగు వేదాలు పఠించారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త వానపల్లి బాబూరావు, ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్, గొంట్లా కృష్ణమూర్తి, నంద్యాల సీతారామయ్య, వాడపల్లి మోహన్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో మిగులు సీట్ల భర్తీకి ఆఖరు తేదీ ఈ నెల 15

**ఉండి:** ఉండి ప్రభుత్వ ఐటిఐలో మిగిలిన సీట్లు భర్తీచేసేందుకు ఈనెల 15 ఆఖరు తేదీ అని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సీతారామరాజు తెలిపారు. ఉండి ఐటీఐలో మిగిలిన సీట్లు భర్తీచేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి అప్లికేషన్స్ ఈనెల 15వతేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. 17వతేదీన కౌన్సిలింగ్‌కు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో భీమవరం-ఉండి ఐటిఐ నందు హాజరుకావాలని సూచించారు.

## రైల్వే సమాచారం

### ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు

**నెంబర్ రైలు పేరు సమయం**

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

### ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

## ఆక్వా ధరలు




| | | | |
|---|---|---|---|
| కట్లా-బొచ్చె | రూ.104=00 | **వనామి రొయ్య ధర కేజీలో** | |
| శీలావతి | రూ.102=00 | 30 కౌంట్ | రూ.440=00 |
| పండుగప్ప | రూ.350=00 | 40 కౌంట్ | రూ.360=00 |
| గడ్డిచేప | రూ. 90=00 | 50 కౌంట్ | రూ.320=00 |
| రూప్‌చంద్ | రూ. 85=00 | 60 కౌంట్ | రూ.270=00 |
| బంగారుతీగ | రూ. 90=00 | 70 కౌంట్ | రూ.250=00 |
| వాలుగ | రూ.140=00 | 80 కౌంట్ | రూ.240=00 |
| కొరమీను | రూ.330=00 | 90 కౌంట్ | రూ.230=00 |
| ఫంగస్ | రూ. 59-00 | 100 కౌంట్ | రూ.220=00 |

## అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

# పెండింగ్ లోనే రివిట్‌మెంట్ పనులు

### త్వరితగతిన పూర్తిచేయాలంటున్న ప్రజానీకం



ఉప్పులూరులో నిలిచిపోయిన రివిట్‌మెంట్ పనులు

ఉప్పులూరులో చేపట్టిన రివిట్‌మెంట్‌పనులు నిలిచిపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మేనెలలో కోలమూరు గ్రామం నుంచి ఉప్పులూరు శివారు వరకు ఈ పనులను సుమారు రు. 2 కోట్లుతో చేపట్టారు. అయితే వేసవిలో పనులను స్పీడ్‌గా చేయించిన సంబంధిత శాఖ వారు తదుపరి ఎటువంటి పనులను చేపట్టకుండా అలాగానే వదిలేశారని ప్రజలు అంటున్నారు. దానికి తోడు చిన్నపాటి వర్షానికే ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా తయారవుతోంది. దాంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు లోనైన ఘటనలున్నాయి. ఉప్పులూరు పంటకాల్వను ఆర్‌అండ్‌బీ రహదారిని ఆనుకుని పలుచోట్ల రివిట్‌మెంట్ పనులు చేశారు. అంతవరకు బాగానే ఉన్నా రహదారికి రివిట్‌మెంట్ గోడకు మధ్య ఎటువంటి పూడికలు చేపట్టకపోవడంతో అవి ప్రమాదకరంగా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులను చేపట్టి మూడు నెలలైనా వాటిని పూర్తిచేయకుండా విడిచిపెట్టడంతో రాత్రి సమయాలలో పలువురు ప్రమాదాలకు గురిఅవుతున్నారని ఇప్పటికైనా ఈపనులను త్వరితగతిన పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.-**ఉండి**



ప్రమాదకరంగా మారిన పనులు

## టీడీపీ బలోపేతమే లక్ష్యం



టీడీపీ విస్తృతస్థాయి పట్టణ సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్

**ఆకివీడు:** గ్రామస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేయడమే తమ కర్తవ్యమని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్ అన్నారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి నివాసంలో పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు అధ్యక్షతన పట్టణ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ప్రసాద్, వెంకట్రావు, గణపతి మాట్లాడుతూ మండలంలో 58 బూత్ కమిటీలున్నాయని వీటిలో 28 బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ బూత్‌కి కన్వీనర్, మెంబర్ ఉంటారన్నారు. ఎమ్మెల్యే సహకారంతో రహదారులు మరమ్మతుల నిమిత్తం సిద్ధాపురం రోడ్డుకు రూ.19లక్షలు, కోళ్ళపర్రు రోడ్డుకు రూ.15లక్షలు మంజూరయ్యాయని శీతాకాలం మొదలైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. రెండున్నర ఎకరాలున్న రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు త్వరలో అందజేస్తామని ఆసక్తి గల రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పింఛన్లు అర్హులందరికీ అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లలితాదేవి, టీడీపీ కుటుంబ సభ్యులు ఉన్నారు.



అర్జున అవార్డు గ్రహీత సురేఖతో ఎంపీలు

## జ్యోతి సురేఖ ఏపీకి గర్వకారణం

**ఆకివీడు:** తెలుగు తేజం వెన్నం జ్యోతి సురేఖ ఆర్చరీలో అర్జున అవార్డుకు నామినేటెడ్ కావడంపై ఆకివీడు బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు జ్యోతి సురేఖను స్పాన్సర్ చేసినందుకు ఆకివీడు మండల ప్రతినిధి నేరెళ్ళ పెదబాబు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ గంగరాజు ప్రధాని మోదీ దగ్గరకు సురేఖను తీసుకెళ్ళి ఆర్చరీలో అర్జున అవార్డుకు ఎంపికైందని తెలిపారని, ఎంపీ గంగరాజుతో పాటు రాజమండ్రి ఎంపీ మురళీమోహన్, బీజేపీ నాయకుడు కృష్ణంరాజు తదితరులు ఉన్నారని పెదబాబు తెలిపారు.

## రుణ మాఫీ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

● యండగండి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పీవీఎస్ గోపాలకృష్ణంరాజు

**ఉండి:** రుణమాఫీ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని యండగండి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పీవీఎస్ గోపాలకృష్ణంరాజు కోరారు. శుక్రవారం ఉండిలో విలేకరుల తో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికలలో రైతులకు రుణమాఫీ చేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ఇం తవరకు రెండు విడతలు మాత్రమే నిధులు విడుదల చేశారని, మిగిలిన వాయిదాల సొమ్ము విడుదల చేయకుండా తీవ్ర జాప్యం చేయడం తగదన్నారు.



హెచ్‌ఎం డేవిడ్‌రాజును సన్మానిస్తున్న నేతలు

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**ఉండి:** మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి, హెచ్‌ఎం పచ్చిపాల డేవిడ్‌రాజు మాస్టారు సేవలు అభినందనీయమని పలువురు వక్తలన్నారు. ఉండి గోరింతోటలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి చిలుకూరు స్పెషల్ పాఠశాలకు డేవిడ్‌రాజు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు

### ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

**ఆకివీడు:** రాజకీయాలు-కులాలు-మతాలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు అందజేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్ అన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్లు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర అందించారు. ప్రసాద్, గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి, పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, జడ్పీటీసీ మన్నే లలితాదేవి మాట్లాడుతూ నియోజకవర్గంలో వెయ్యి పింఛన్లు మంజూరయ్యాయన్నారు. గ్రామంలో దరఖాస్తులు పెట్టుకున్న వారందరిలో దివ్యాంగులకు అధిక ప్రాధాన్యం కల్పించామన్నారు. రాజధాని కూడా లేని రోజుల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం మేరకు రూ.200 నుంచి రూ.వెయ్యికి పింఛన్లు పెంచారన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందినవారు పార్టీని మరువరాదన్నారు. చొప్పెర్ల నాగరత్నంకు పింఛను ఇప్పించరూ అంటూ ఆంధ్రజ్యోతిలో కథనం రావడంతో శుక్రవారం ఆమెకు పింఛను అందజేశారు. ఆంధ్రజ్యోతికి, టీడీపీ నేతలకు నాగరత్నం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ హుస్సేన్, టీడీపీ నాయకులు ఉన్నారు.



ఆకివీడులో లయన్స్ సభ్యులతో జేపీ

## లయన్స్ సేవలు అమోఘం

● ఆకివీడులో లోక్‌సత్తా అధినేత జయప్రకాష్‌నారాయణ

**ఆకివీడు:** ఆకివీడులో లయన్స్ సేవలు అభినందనీయమని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆకివీడు వచ్చిన ఆయన లయన్స్ క్లబ్‌ల కోరిక మేర గ్రామంలో నిర్మించిన పర్మినెంట్ ప్రాజెక్టులైన కైలాస నిలయం, లయన్స్ ఆస్పత్రిని ఆయన సందర్శించి మాట్లాడారు. ఆకివీడులో నిర్మించిన కైలాస నిలయం సేవలు అమోఘమన్నారు. మారుతున్న సమాజంలో ప్రజల అవసరాలు గమనించి ఇటువంటి ప్రాజెక్టు నిర్మాణం చేయడం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇటువంటి సేవలు చేస్తున్న లయన్స్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా కేంద్ర కమిటీ సభ్యుడు గొట్టుముక్కల జానకిరామరాజు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంవీఎస్ రాజు, గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి, రైస్‌మిల్లర్స్ జిల్లా అధ్యక్షుడు చుండూరి వెంకట్రావు, పారిశ్రామిక వేత్త నేరెళ్ళ రామ్మోహన్‌రావు, జేఎస్ఆర్, లయన్స్ ప్రముఖులు పల్లి అప్పిరెడ్డి, నేరెళ్ళ రామచెంచయ్య, ఎండీ సిరాజుద్దీన్, పిన్నమరాజు గోపాలరాజు, రాకుర్తి హరనాథ్, దాసరి వెంకట సత్యనారాయణ, ఎండీ అహ్మద్, ప్రతాప్‌కుమార్, షరీఫ్, నందిగామ ఫణి, రామనాథం తదితరులు ఉన్నారు.

## ముద్రగడ పాదయాత్రకు అనుమతించాలి



కాగడాలతో నిరసన తెలుపుతున్న కాపు సంఘం నాయకులు

**ఆకివీడు:** ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇచ్చే వరకూ రోజూ ఏదో విధంగా నిరసనలు తెలియచేస్తూ ఉంటామని ఆకివీడు రాధా-రంగ మిత్రమండలి నాయకుడునిమ్మల నాగు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక రంగా విగ్రహం దగ్గర కాగడాల ప్రదర్శన నిర్వహించారు. నాగు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలన్నారు. కాపునేత ముద్రగడ పాదయాత్ర అనుమతి ఇవ్వాలన్నారు.

## పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు

**భీమడోలు :** భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో తట్టు, రుబెల్లా వ్యాధినిరోధకటీకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మురళీ కృష్ణ పాల్గొన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ ఉపయోగాలను వివరించారు. 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ టీకాలు వేయించాలని కోరారు. టీకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో వైద్యులు నిర్మలగ్లోరీ, మెడికల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.







### ఖరీఫ్‌లో మురుగునీటి పారుదలకు ఆటంకం లేదు

దండు వెంకట్రామరాజు,
జిల్లా నీటి సంఘం డైరెక్టర్

> ఖరీఫ్‌లో మురుగునీటి పారుదలకు ఆటంకం లేకుండా శుభ్రంచేయిస్తున్నాం. అర్ధవరం డీసీ పరిధిలో పంట, మురుగుకాలువలు అభివృద్ధిపరచడం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మురుగుపారుదల ఆటంకం లేకుండా రైతులకు ఉపయోగపడ్డాయి. ఎ.గోపవరం పంటకాలువ తవ్వకాలను రూ.2.15లక్షలతో పూర్తి చేశాం. రూ.1.40లక్షలతో అర్ధవరం, కర్రతూడుల్లో తవ్వకాలను పూర్తి చేశాం.

● గణపవరం

### చేబ్రోలు ఎస్ఐగా నాగరాజు

**ఉంగుటూరు:** చేబ్రోలు ఎస్సైగా తాడి వెంకటనాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రోడ్డుప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, కోడిపందాలు, పేకాటలపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

| | |
|---|---|
| ఉంగుటూరు | : 9848050089 |
| భీమడోలు | : 9440396818 |
| గణపవరం | : 9949396998 |
| నిడమర్రు | : 8341412277 |

### సినిమా గైడ్

గణపవరం :

| | |
|---|---|
| మహాలక్ష్మి | ఫిదా |
| కుమారి | నక్షత్రం |

భీమడోలు :

| | |
|---|---|
| శ్రీనివాస | గౌతమ్ నంద |
| శ్రీ వెంకటేశ్వర | |

# పొదుపుతో సమాజానికి ప్రయోజనం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

### దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు

**ఉంగుటూరు:** రైతు కుటుంబాల్లో పొదుపు ద్వారా వ్యవసాయానికి పెట్టుబడి తద్వారా సమాజానికి ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలం నారాయణపురంలో శ్రీనివాస్ రైతు భవన్‌లో భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో కిసాన్ బ్యాంకు సమ్మేళం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆసంఘం జిల్లాఅధ్యక్షులు పైడికొండల శివాజీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. క్రిమి సంహారక మందులు తగ్గించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధి భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ రైతు కష్టార్జితమే ఈ కిసాన్‌బ్యాంకుల పురోగతి అని ప్రతీనెల అతి తక్కువగా రూ.50, 100 పొదుపుతో వ్యవసాయానికి పెట్టుబడిగా ఉపయోగపడుతుందన్నారు. భారతీయ కిసాన్‌సంఘ్ జాతీయ కార్యవర్గసభ్యులు జలగం కుమారస్వామి మాట్లాడుతూ ఉంగుటూరులో దాణా తయారీ పరిశ్రమను రూ.50లక్షలతో నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని, అలాగే కిసాన్‌బ్యాంకుల ద్వారా పాల డైరీని కూడా ఏర్పాటుచేస్తామన్నారు. జిల్లాలో ఉన్న ఆరు కిసాన్‌బ్యాంకుల్లో 535 మంది సభ్యులు ఉన్నారని పొదుపు పెద్దమొత్తంలో ఉందన్నారు. ఈసమ్మేళనంలో బీజేపీ మహిళామోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శరణాలమాలతీరాణి, భారతీయ కిసాన్‌సంఘ్ రాష్ట్రకార్యదర్శి పరిమి రాఘవులు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల సంఘం అధ్యక్షులు భూపతిరాజు రామకృష్ణంరాజు, కిరణ్, ఉంగుటూరు మార్కెట్‌కమిటీ చైర్మన్ పాతూరి విజయ్‌కుమార్, నారాయణపురం మాజీ సర్పంచ్ అక్కిన నాగమణి, గౌతమి సేవా సమితి రాష్ట్రకార్యదర్శి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.


గణపవరంలో దండు మారెమ్మను దర్శించుకుంటున్న మహిళలు


కైకరంలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న దృశ్యం

# మహిళల వరలక్ష్మీ పూజలు

**గణపవరం:** గణపవరం, నిడమర్రు మండలాల్లో శుక్రవారం శ్రావణశోభ సంతరించుకున్నది. ప్రధాన ఆలయాలన్నీ మహిళలతో ప్రత్యేకపూజలు, అభిషేకాలతో కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతం శ్రావణమాసంలో శుక్రవారం రావడంతో మహిళలు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాలను ఆచరించారు. ముత్తైదువులతో పాటు వివాహితులు కూడా ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించుకున్నారు. ప్రతీ ఇంట మామిడితోరణాలు, కలవపూలతో అలంకరించి శోభాయమానంగా ఆచరించి నిర్వహించారు. గణపవరంలోని దండు మారెమ్మ ఆలయాన్ని మాజీ సర్పంచ్ కలిదిండి సోమరాజు (బుజ్జి)సౌజన్యంతో అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. దండుమారెమ్మ ఆలయం మహిళలతో కిటకిటలాడింది. ఇందిరమ్మకాలనీ వద్ద లక్ష్మీదేవి, కనకదుర్గమ్మ ఆలయాల్లో అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భువనపల్లి, అడవికొలను, నిడమర్రు, చానమిల్లి, క్రొవ్విడి, బావాయిపాలెం, తోకలపల్లి, మందలపర్రు, పత్తేపురం గ్రామాల్లోని ఆలయాలన్ని మహిళలతో కిటకిటలాడాయి.

**భీమడోలు :** శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలకు అత్యంత శుభప్రదమైన శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవి వ్రతాలకు ప్రతీతి. ఈ మేరకు భీమడోలు మండలంలో గ్రామగ్రామాన మహిళలు శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని వరలక్ష్మీదేవి వ్రతాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. భీమడోలు గ్రామంలోని శివాలయం సెంటర్‌లో ఉన్న వరలక్ష్మీదేవి దేవాలయంలో ప్రత్యేకపూజలు జరిగాయి. అలాగే పోలసానిపల్లి, గుండుగొలను, పూళ్ళ, తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాల్లోని ముత్తైదువులంతా తాంబులాలను పంచుకుని పండుగను వేడుకగా జరుపుకున్నారు.

**ఉంగుటూరు:** శ్రావణమాసం రెండో శుక్రవారం కావడంతో మండలంలోని అన్నిగ్రామాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్నారు. వారి ఇళ్ళవద్ద పాలివెల్లి, వివిధ పిండి పదార్ధాలు ప్రత్యేక అలంకరణ చేసిన మందిరాల మధ్య వరలక్ష్మీ వ్రతం కథను చదువుకుని పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం పలు గృహాల్లో తాంబూలాలు తీసుకున్నారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

**గణపవరం:** గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అరుణకుమారి అన్నారు. గణపవరంలోని చింతలపాటి బాపిరాజు జూనియర్ కాలేజీలో స్వచ్ఛపక్వాడ అనే కార్యక్రమంలో భాగంగా 4వ రోజు శుక్రవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేశారు. కాలేజీ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. పూలు, పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నల్లి రవి మాట్లాడుతూ కాలుష్య మహమ్మారి ప్రపంచాన్ని పట్టిపీడిస్తోందని, గ్రామస్థాయి నుంచి కాలుష్య నియంత్రణ మొక్కల పెంపకంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, బాబ్జి, కిరణ్‌బాబు, విద్యార్థులు ఏసుబాబు, వేదకుమార్, ఆనంద్‌బాబు, సురేష్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.


జూనియర్‌కాలేజీలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు


సామాజిక తనిఖీలో ప్రశ్నిస్తున్న గ్రామస్థుడు

# సామాజిక తనిఖీలతో ఉపాధిలో పారదర్శకత

### జడ్పీటీసీ పెద్దిరాజు

**భీమడోలు :** గ్రామస్థాయి నుంచి ఉపాధి పనులు పారదర్శకంగా జరిగేందుకు సామాజిక తనిఖీలు దోహదపడతాయని జడ్పీటీసీ కరణం పెద్దిరాజు అన్నారు. మండలవ్యాప్తంగా శుక్రవారం ఉపాధిహామీ గ్రామసభలు నిర్వహించారు. భీమడోలులో జరిగిన గ్రామసభలో జడ్పీటీసీ కరణం పెద్దిరాజు మాట్లాడుతూ ఉపాధిహామీతోనే రాష్ట్ర పురోగాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. భీమడోలు గ్రామంలో 2016-17కు కోటి 73 లక్షల 9 వేల 750 రూపాయలు కూలీపనులకు వెచ్చించినట్లు జిల్లా రిసోర్సుపర్సన్ రాజ్‌కుమార్ వెల్లడించారు. అలాగే గ్రామంలో ఉపాధిహామీలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లకు నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయలేదని, కొన్ని నిర్మాణాలకు తలుపులు, రూఫ్‌లు ఏర్పాటు చేయకపోవడాన్ని గమనించినట్లు డిఆర్‌పి వెల్లడించారు. వెలుగు ఆధ్వర్యంలో పపంపిణీ చేసే స్కాలర్‌షిప్‌లు 9 మంది విద్యార్థులకు చేరకపోవడంతో సమావేశంలో నలుగురికి స్కాలర్‌షిప్ చెక్కులు అందజేశామన్నారు. ఈ సమావేశంలో భాగంగా కొత్త జాబ్‌కార్డులు పంపిణీ చేశారు. సర్పంచ్ పైడిమాల శిరీషయుగంధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రత్యేకాధికారి సలీమ్‌పాషా, గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, నీటిసంఘం అధ్యక్షుడు కోడూరి కృష్ణ, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


నాచుగుంటలో గడపగడపకు వైసీపీ నిర్వహిస్తున్న దృశ్యం

# ఎవరికీ పట్టని గ్రామీణ రహదారులు

### వైసీపీ కన్వీనర్ వాసుబాబు

**ఉంగుటూరు:** ప్రభుత్వం ఏ పనిచేసినా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని కేవలం కొద్దిమందికి మాత్రమే లబ్ధిచేకూరేలా ప్రయత్నిస్తోందని ఉంగుటూరు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం నాచుగుంటలో గడపగడపకు వైసీపీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వారికి సరైన ఇళ్ళు, మారుమూల గ్రామాల్లో రహదారులు లేవన్నారు. అధికారులుగాని ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారణమన్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు, నిడమర్రు, భీమడోలు మండలాల పార్టీ కన్వీనర్లు మరడా మంగారావు, సంకు సత్యకుమార్, రావిపాటి సత్య శ్రీను, యెలిశెట్టిపాపారావుబాబ్జి, పాల్గొన్నారు.

### పార్టీ మారిన వారిచేత రాజీనామా చేయించాలి

**ఉంగుటూరు:** నంద్యాల ఉప ఎన్నికల పోరులో భాగంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను అధికారపార్టీనాయకులు తప్పుపట్టడాన్ని ఉంగుటూరు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ పుప్పాలవాసుబాబు దుయ్యబట్టారు. శుక్రవారం నాచుగుంటలో నియోజకవర్గ స్థాయి వైసీపీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ తమ పార్టీ నుంచి టీడీపీలోకి వెళ్ళిన 20 మంది ఎమ్మెల్యేలను ఎందుకు రాజీనామా చేయించలేదని ప్రశ్నించారు.